21-9Pg1FB.qxd:21-9Pg1FB.qxd 01/01/01 10:42 AM Page 1


సాహితీ వారసత్వంపై సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 234 పేజీలు: 12 వెల: 6.50




మిస్ ఇండియా-వరల్డ్ వైడ్-24 సుందరిగా ధ్రువీ పటేల్ 2లో




# 'కొండ' లడ్డూకు కల్తీ జిడ్డు!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలలో ఎంతో పవిత్రంగా తయారుచేసే లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా అయినా పట్టించుకోని పాపం ఎవరిదనే చర్చ మొదలైంది. గత ఐదేళ్లలో నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని పలువురు మిల్క్‌డైరీ కాంట్రాక్టర్లు ఆసక్తి చూపినా దేవ నిఖజానాకు గండికొట్టి దోపిడీచేసిన పాపంలో, తప్పిదాలకు టార్గెట్ ఎవరనేది ఇప్పుడు అటు టిటిడి వర్గాల్లో ఇటు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. లడ్డూల తయారీలో కల్తీ నెయ్యినేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పోద్దుతిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజోన్న, పత్తిగింజలతో నూనె వినియో గించారనేది ఇప్పుడు పెద్ద దుమారంరేపుతోంది. నిజంగా టిటిడి అధికారులకు, ధర్మకర్తలమండలికి ఈ వాస్తవాలు తెలి యదా?! తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేది సంచలనంగా మారింది. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో తొలుత రెండుసంవత్సరాలు స్వయాన జగన్ బాబాయి, మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా నియమితు >>2

## ఆ పాపానికి 'కర్త'లెవరు?

## టిటిడి వర్గాలు, భక్తుల్లో అలజడి

## అరెస్టులు అనివార్యం!


# క్షమించరాని నేరం

## తిరుమల శ్రీవారి ప్రసాదం కల్తీ బాధ్యులు తప్పించుకోలేరు..

## విచారణకు ఆదేశించాం

## తక్షణ నివేదిక ఇవ్వాలని టిటిడి ఇఒకు ఆదేశం

## మంత్రులు, అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వ సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారం పై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న తిరుమలలో ఆందోళనలను భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ పాలనీ సమయంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బ తీసే రీతిలో మాజీ సీఎం జగన్ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్నారు. దీనికి ప్రసాదానికి వినియోగించే నెయ్యిని కల్తీ చేయడమన్నారు. ఇందులో క్షమించరాని విషయం ఉందన్నారు. గత అయిదేళ్ళగా టీటీడీలో జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ వచ్చామన్నారు. ఇక్కడ జరిగిన దారుణాలకు గత ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. శ్రీవారి ప్రసాదం కల్తీకి పా ల్పడిన వారు ఎక్కడకు తప్పించుకోలేరన్నారు. గత పాలకులకు ప్రజలకు గట్టిగానే బుద్ధి చెప్పారన్నారు. వారి అరాచకాలను సహించమన్నారు. వెంటనే ఈ అంశంపై విచారణకు ఆదేశిం చామన్నారు. ప్రసాదం కల్తీకి పాల్పడిన వారు ఎందుకు ఇంత దిగజారారో ఆలోచిస్తే అసహ్యం వేస్తోందన్నారు. గత అయిదేళ్ళల్లో టీటీడీ చైర్మనులు, కార్య నిర్వాహణాధికారులందరిని ప్రసాదం కుట్రలో భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, >>2

## కఠిన చర్యలు తప్పవు



డి.సిఎం పవన్

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని >>2



## జత్వానీ కేసులో కీలక మలుపు 2లో

నిందితుడు కుక్కల విద్యాసాగర్ అరెస్టు

## ఆ కల్తీకి చంద్రబాబే బాధ్యుడు

అబద్ధాలకు రెక్కలు కట్టడంలో ఆయన సిద్ధహస్తుడు: మాజీ సీఎం జగన్







MARUTI SUZUKI AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9676667885. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9121179380. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. VISHNU CARS: (TADA) CALL: 9121295081.

** Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on select models/ variants. For more details, please contact your nearest ARENA dealership. **Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offers valid for limited models and in select states only. Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. *Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. Images used are for illustration purposes only. Car colour shown may vary from actual body colour due to printing on paper. Black Glass shade on the car is due to lighting effect. #As certified by the Test Agency under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ^1.2L Zxi Petrol Variant. Above offers are valid till 30th September 2024 or till stocks last, whichever is earlier.



శుక్రవారం జార్ఖండ్‌లోని రాంచీలో ఎన్ఐఎస్ఎం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# క్షమించరాని నేరం

>> కుప్పం రామానాయుడు అనగాని సత్యప్రసాద్ కొల్లురవీంద్ర, కొలుసు పార్థ సారథితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై ముఖ్య మంత్రి సమీక్ష చేశారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఈ రోజు సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ, వైదిక, ధార్మిక పరిషత్‌లతో చర్చించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. భక్తుల విశ్వాసాలను ఆలయ సాంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.



శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న శంకరాచార్య అవిముక్తేశ్వరానంద్‌జీ

## అమరావతిలో అక్టోబర్ 10న గో ధ్వజస్థాపన

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** సనాతన హిందువులందరూ తమ తల్లిగా భావించే గోమాత సంరక్షణ కోసం గోప్రతిష్టా ఆందోళన్ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు పూజ్య శంకరా చార్య అవిముక్తేశ్వరానంద్‌జీ తెలిపారు. శుక్రవారం విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి గోమాత రక్షణకోసం జరుగుతున్న ఆందోళనలో భాగంగా తాము ఈ సంవత్సరం మార్చి 14 నుండి మార్చి 28 వరకు గోవర్ధన్ నుండి ఢిల్లీకి పాదయాత్ర చేశామన్నారు. భారతదేశంలోని 37 రాష్ట్రాల రాజధానుల్లో గో ధ్వజాన్ని ప్రతిష్టిస్తామన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 26 వరకు తమ నేతృత్వంలో గోప్రతిష్టాయాత్ర జరుపుతామన్నారు. కార్యక్రమంలో ఏపి రాష్ట్ర శంకరా చార్య స్వాగత కమిటీ చైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య, సమన్వయ కర్తలు గార్లపాటి విజయకుమార్, వారణాశి దుర్గా సారథి నదిరాజ్ ప్రకాష్, తడకపల్లి రావిం ద్రనాథ్, తాడేపల్లి సూర్యనారాయణ, కుందేటి సుబ్రహ్మణ్యం, బొగ్గారపు వేంకట కోటేశ్వరరావు, కుప్పా సత్యనారాయణ, కృష్ణకుమారి, పాముల పాటి అశోక్ తదితరులు ద్వారా నిర్వహించ బడుతోందన్నారు. ఏపి రాజధాని అమరావతిలో అక్టోబర్10న గో ధ్వజాన్ని ప్రతిష్టించి గోమహా సభను నిర్వహిస్తామన్నారు.

# 'కొండ' లడ్డూకు కల్తీ జిడ్డు!

>> లయ్యారు. టిటిడిలో ఏకంగా జెఇఒ పోస్టును అప్‌గ్రేడ్ చేసి అదనపు ఇఒ పోస్టును సృష్టించి కేంద్రంలోని రక్షణవిభాగంలో ఉన్న ఏవి ధర్మారెడ్డిని తిరుమలకు తీసుకువచ్చారు. ఆ స్థానంలో ఏకంగా అదనపు ఇఒగా నియమించి పా లన సాగించారు. అప్పట్లో టిటిడి ఇఒగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నియమితులై రెండేళ్ళు పాలన సాగించారు. ఇదంతా యధావిధిగా జరుగుతూ సామాన్యభక్తులకు సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని ధోరణితో పనిచేశామని బాకా ఊదుకున్నారు. అదేగాక అప్పట్లోనే ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే "డయల్ యువర్ ఇఒ."లోనూ అవిరితంగా భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు.అయినా టిటిడి అధికారుల్లో ,ధర్మకర్తల మండలిలో చలనం రాలేదు. ఈ ఫిర్యాదులు కొనసాగాయి. ఈ దశలో సుబ్బారెడ్డి హయాంలోనే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన కర్నాటక కెఎంఎఫ్ నందిని డైరీ కూడా ఉంది. అప్పట్లో కొంతవరకు లడ్డూల నాణ్యతపై దుమారం రేగుతూనే ఉన్నా చివరకు 2023లో ధర్మకర్తల మండలి మార్పుజరిగింది. ఈ మార్పుతో టిటిడిలో పూర్తిగా నెయ్యిసరఫరాలో నాణ్యతలేదని, దీనివెనుక టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది. ఆ ఏడేళ్లు ఓ ఉన్నతాధికారి, టిటిడి ధర్మకర్తలమండలి చెప్పిందే వేదం.. చేసిందే శాసనంగా టిటిడిలో మారింది. ఇందుకు తగ్గట్లు ఆలయ అధికారులు, పోటు అధికారులు ,ఇంజనీరింగ్, మార్కెటింగ్ విభాగంలో డిప్యూటీ ఇఒ స్థాయి కీలక అధికారులు, ఆరోగ్యవిభాగం వైద్యులు కూడా నోరుమెదిపిన పాపానపోలేదు. దీంతో కల్తీచలామణి జరిగిందనేది ఏకంగా పోటు కార్మికులు ప్రస్తుత ఇఒ.,అదనపు ఇఒలకు ఫిర్యాదు చేయడం కల్తీని బహిర్గతం చేసింది. ఇప్పుడు లడ్డూలకు వినియోగించిన కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వు, కొన్ని నూనెలు వాడారనేది భక్తులను కలచి వేస్తోంది. దీనిపై ఇప్పటికే వైసిపి తప్పును సరిదిద్దుకునే పనిలోదారులు వెతుకుతుండగా ,కేంద్రం కూడా తీవ్రంగానే స్పందించింది. మరో రోజుకు తిరుమలలో 3.50 లక్షల లడ్డూలు తయారు చేస్తారు. ఈ లడ్డూలను అనాదికాలం నుండి భక్తులు ఎంతో పవిత్రంగా, నాణ్యతతో రుచిగా ఉండాలని కోరుకుంటారు. ఏటా 700 కోట్ల రూపాయలవరకు లడ్డూల అమ్మకాల ద్వారా ఆదాయం వస్తున్నా ఇంతటి పాపానికి కల్తీ నెయ్యి సరఫరా జరగడం,దానిని అలాగే తనిఖీలు చేయకుండా వినియోగించడంలో పాపం ఎవరిదనేది మాత్రం ఇప్పుడు దేవుడు లెక్కల్లో చేరింది. బయటి మార్కెట్లో గత ఏడేళ్లలోనూ నాణ్యమైన నెయ్యి కిలో వెయ్యిరూపాయల వరకు ధర పలికినా టిటిడికి కొన్ని డైరీలు కాంట్రాక్టర్లు కిలో 320రూపాయల నుండి 411 రూపాయలకే ఎలా సరఫరా చేయ గలిగారనేది ఇప్పుడు అధికారుల్లో సంచలనం రేపుతోంది. గత పాలకమండళ్ళు దేవుని సేవలో అనే పేరుతో నాసిరకం ఆహారపదార్థాల సరఫరా చేసిన కమీషన్లు దండుకున్నారనే ఆరోపణలు ఇప్పుడు దేశవ్యాప్తంగా గుప్పు మంటోంది. దేవుని లెక్కల్లో అరెస్టులు ఎప్పుడనేది అధికార వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. మరి సార్వత్రి వడ్డీకాసుల వెంకన్న శిక్షలో ఎవరనేది మాత్రం కాలం నిర్ణయించనుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే వైసిపి నేతలు ప్రభుత్వ ఆరోపణలకు కౌంటర్ సిద్ధం చేయగా, ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు. పలువురు ప్రముఖ భక్తులు కూడా లడ్డూ కల్తీ నెయ్యి బాగోతంపై తమదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేయడం కొసమెరుపు.

## కఠిన చర్యలు తప్పవు: డి.సిఎం పవన్

>> చెప్పారు. ఎక్స్ లో ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇచ్చారు. ఈ అంశంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. వైకాపా హయాంలో ఉన్న టీటీడీ బోర్డ్ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం అందరి మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షణకు జాతీయ స్థాయిలో సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని వర్గాల వారితో జాతీయస్థాయిలో చర్చ జరగాలన్నారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో తిరుమల మహాప్రసాదమైన లడ్డూ తయారీలో వినియోగించిన నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటివి కలగలిసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు తెదేపా తెలిపింది. ఈ నెయ్యిలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు కలగలసి ఉన్నట్లు ఆ పరీక్షలో వెల్లడైందని వివరించింది. దీనిపై పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# జత్వానీ కేసులో కీలక మలుపు

## కుక్కల విద్యాసాగర్ అరెస్టు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** ముంబాయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసులో కీలక నిందితుడైన వైసిపి నేత కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలియవచ్చింది. ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి తనను,తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసారని జత్వానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కుక్కల విద్యాసాగర్ తదితరులపై కేసు నమోదు చేశారు. ఆయనపై అత్యాచారం,ఫోర్జరీ,ఛీటింగ్,కుట్ర, అసభ్య ప్రవర్తన, తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా కుక్కల విద్యాసాగర్ ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో భాగంగా విద్యాసాగర్ తన స్నేహితుడి సెల్‌ను వాడుతున్నట్లు సాంకేతిక ఆధారంగా కనుగొన్నారు. సదరు సాంకేతిక ఆధారంగా విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్టు చేసినట్లు సమాచారం.ఆతనిని దర్యాప్తు నిమిత్తం విజయవాడకు తీసుకు వస్తున్నట్లు తెలియవచ్చింది. విద్యాసాగర్‌ను విచారిస్తే ఎవరెవరు జత్వానీపై దాడి చేశారో, ఈ వ్యవహారం వెనుక ఎవరో,తెర వెనుక నున్న కర్త,కర్మ,క్రియ ఎవరో,తెర వెనుక నున్న రాజకీయ నాయకుల పేర్లు, జత్వానీపై ఇంటరాగేషన్ పేరుతో దాడి చేసిన పోలీసుల పేర్లు బయటకు వస్తాయని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.కుక్కల విద్యాసాగర్ తదితరులపై 192,211,218, 220, 354(డి), 467,420, 469,471 రెడ్ విత్ 120(బి) ఐపిసితో పాటు 66ఎ ఐటీ చట్టం క్రింద కూడ కేసు నమోదు చేశారు.

## జత్వానీ కేసు: హైకోర్టులో క్రాంతి రాణా ముందస్తు బెయిలు పిటిషన్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** సినీ నటి కాదంబరి జత్వానీపై అక్రమ కేసు వ్యవహారంలో సస్పెండైన ఐపీఎస్ అధికారి క్రాంతిరాణా తాతా ముందస్తు బెయిలు కోరుతూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై సోమవారం విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది.జత్వానీపై అక్రమ కేసు బనాయింపు,అరెస్ట్,వేధింపుల వ్యవహారంలో సీనియర్ ఐపీఎస్‌లు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా,విశాల్ గున్నీలు నిందితులుగా చేర్చే అవకాశముంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు న్యాయ సలహాలను సంప్రదిస్తున్నారు. న్యాయ సలహాలు అందిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకొనున్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేత కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు,కాంతిరాణా,విశాల్ గున్నీలు చట్ట విరుద్ధంగా వ్యవహరించి ఫోర్జరీ పత్రాల ఆధారంగా తనపై అక్రమ కేసు పెట్టి,అరెస్టు చేశారంటూ ఈ నెల 13న జత్వానీ ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఆ కల్తీకి చంద్రబాబే బాధ్యుడు

## అబద్ధాలకు రెక్కలు కట్టడంలో ఆయన సిద్ధహస్తుడు: మాజీ సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వాస్తవాలను పక్కత్రోవ పట్టించడంలో సీఎం చంద్రబాబు సిద్ధహస్తుడని వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. తిరుమల శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీకి ఆయనే బాధ్యుడన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తప్పుచేసిన వాడు చంద్రబాబే అనే అంశాన్ని తెలియకుండా చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారన్నారు. తిరుమలలో కల్తీ నెయ్యి అంటూ రాజకీయాల కోసం దేవుడిని కుడా వాడుకునే నైజం బాబుదన్నారు. తన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు కటు కథలు చెబుతున్నారన్నారు. నెయ్యికి బదులు జంతు కొవ్వు వాడారని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారన్నారు. సీఎంగా ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం కరెక్టేనా? కోట్లాడి మంది మనో భావాలరు దెబ్బతీయం సబుబేనా? అంటూ జగన్ ప్రశ్నించారు. దశాబ్దాల తరబడి ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతుంది. ప్రతి ట్యాంకర్ ఎన్ఏ బీఎల్ సర్టిఫికేట్ తీసుకుని రావాలన్నారు. ఈ తరువా టీటీడీ మూడు నమునాలను తీసుకుని పరీక్షిస్తుందన్నారు. ఈ పరీక్షల్లో ఒకే అయితేనే ఆ సామాగ్రికి టీటీడీ అనుమతినిస్తోందన్నారు. ఈ విధానమంతా దశాబ్దాల నుంచి జరుగుతుం దన్నారు. 2014-19 మధ్య 14 నుంచి 15 సార్లు రిజెక్ట్ చేసారు. మా హయంలో 18 సార్లు రిజెక్ట్ చేసామన్నారు. టీటీడీకి అద్భుతమైన వ్యవస్థ ఉందని చెప్పడం మానేసి అబద్ధాలకు రెక్కలు కడుతున్నారన్నారు. జూలై12న శాంపిల్స్ తీసుకున్నారు. ఆ సమయంలో సీఎంగా చంద్రబాబు ఉన్నారన్నారు. జూలై17న ఎన్‌డీడీ బీకి పంపారన్నారు. 2 నెలల కితం రిజెక్ట్ అయితే ఇప్పటి వరకు బాబు ఏం చేస్తున్నారన్నారు. ఈ అంశంపై న్యాయబద్ధమైన విచారణ కోసం ప్రధాన మంత్రికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి లేఖలు రాస్తామన్నారు.

# మిస్‌ఇండియా -వరల్డ్ వైడ్-24 సుందరిగా ధృవీపటేల్

**న్యూయార్క్, సెప్టెంబరు 20:** మిస్‌ఇండియా ప్రపంచసుందరి 2024 పోటీల్లో విజేతగా గుజరాత్‌కుచెందిన ధృవీ పటేల్ నిలిచింది. అమెరికాలో కంప్యూటర్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ విద్యార్థిని అయిన ఆమె అవకాశం వస్తే బాలివుడ్ చిత్రాల్లో నటించాలని ఉందని చెప్పింది. యునిసెఫ్‌కు అంబాసిడర్‌గా కూడా కొనసాగుతోంది. ఈపోటీల్లో మొదటి రన్నరప్‌గా లీసా అబ్డోల్‌హక్, రెండో రన్నరప్‌గా మాళ్వికా శర్మలు నిలిచారు. న్యూయార్క్‌లోని ఇండియా ఫెస్టివల్ కమిటీ ఈపోటీలు నిర్వహించింది. టీన్ కేటగిరీలో సియర్రా స్యూరెట్ విజేతగా నిలిస్తే మిసెస్ కేటగిరీలో సువాన్ మౌట్టెట్ విజేతగా ఎంపికయ్యారు. ఈపోటీల్లో విజేతగా నిలవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తు న్నానని అన్నారు. ఈ గౌరవం నాకు ఇచ్చిన కిరీటంకంటే గొప్పదని నా వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నదని, నావిలువలు నాకు వచ్చిన అవకాశాలు ప్రపంచంలోని ఇతరులందరికీ స్ఫూర్తిని స్తాయని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. అమెరికాలోని క్వినిపియాక్ యూనివర్సిటీలో కంప్యూటర్ ఇన్‌ఫర్మేషన్‌కోర్సు చదువుతోంది. ధృవీ కుటుంబం ఎన్నో ఏళ్లక్రితమే అమెరి కాకువెళ్లినా పటేల్‌మాత్రం ఆమె గుజరాతీని అనర్గళంగా మాట్లాడుతుంది. గతంలో మిస్ ఇంగ్లండ్ కిరీటం సొంతంచేసుకున్న ధృవీ బాలివుడ్ నటన తన కోరిక అని చెపుతోంది. 3డి చారిటీ అనే సంస్థను నడిపిస్తున్న ఈ మిస్ వరల్డ్ సుందరి సామాజిక సేవ తనకు ఆత్మసంతృప్తిని కలిగిస్తుందని వెల్లడించింది. అనాధలకు ఆహారాన్ని పంచడం వలంటీర్‌గా సాయంచేయడం ఫుడ్‌డ్రైవ్స్‌లో పాల్గొనడం తనకు చాలా ఇష్టమని చెపుతోంది. ప్రకృతితో మమేకం అవుతుంది. బీచ్‌లో గడపడం, మంచు తో ఆడుకోవడం వంటివి మనసుకు ప్రశాంత తనిస్తాయని ఈ విశ్వసుందరి చెపు తోంది. టీన్స్ కేటగిరీలో రన్నరప్‌లుగా నెద ర్లాండ్‌కు చెందిన శ్రేయసింగ్, సూరినామ్‌నుంచి వచ్చిన శ్రద్ధా తేద్జోయ్‌లు నిలిచారు. ప్రవాస భారీయులు నీలమ్, ధర్మాత్మ శరణ్‌లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఎఐఐబి సాయంతో పల్లెల్లో పక్కారోడ్లు

## గ్రామీణ రోడ్ల కోసం కొత్త ప్రాజెక్టు: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యత,సాంకేతికత కలగలిపి పటిష్టంగా గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.ఓ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మొదట ఆ ప్రాంతంలో రవాణా మార్గాలు మెరుగవ్వాలనేది ఆర్థిక శాస్త్ర ప్రాథమిక సూత్రమన్నారు.శుక్రవారం ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏఐబీ ప్రతినిధులు పవన్ కర్కి,తౌషిక్ రెహ్మాన్,పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పవన్ కళ్యాణ్ ప్రాజెక్ట్ స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 250కి మించి జనాభా వున్న ప్రతి గ్రామానికి పక్కా రోడ్ల సదుపాయం కల్పించేలా,గ్రామాల మధ్య అనుసంధాన దారులను నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రాజెక్ట్ స్వరూపాన్ని బ్యాంకు ప్రతినిధులు,పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేసే రోడ్లు వరదలకు కొట్టుకుపోకుండా,వర్షాలకు ఛిద్రం కాకుండా ఉండాలని, ఆధునాతన పరిజ్ఞానం ఉపయోగించి వీటిని పక్కాగా వేయండి.రోడ్ల నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీపడొద్దు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రగతిలో భాగమై గ్రామీణ రహదారుల నిర్మాణానికి ముందుకు వచ్చి సాయం చేసిన బ్యాంకు ప్రతినిధులకు ఆయన హృదయపూర్వక అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు ప్రతినిధులను సన్మానించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు బాబూ నాయక్,సివి సుబ్బారెడ్డి,పివి రమణమూర్తి,కె.చక్రవర్తి,బి.డి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# 30-31 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్

## ఎస్ అండ్ పి గ్లోబల్‌రేటింగ్ ఏజెన్సీ వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ప్రపంచ ఆర్థికవ్యవస్థల్లో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భారత్ వృద్ధిని సాధిస్తుందని గ్లోబల్‌రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి సంస్థ అంచనావేసింది. 2030-31 సంవత్సరం నాటికిభారత్ మూడోఅతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని అంచనావేసింది. సాలీనా 6.7శాతం వృద్ధిరేటు నమోదవుతుందని తెలిపింది. 2024 ఆర్థికసంవత్సరంలో భారత్ జిడిపి వృద్ధిరేటు 8.2శాతంగా ఉంటుందని, ప్రభుత్వం అంతకుముందు వేసిన 7.3శాతం అంచనాలకంటే ఎక్కువ నమోదవుతుందనివెల్లడించింది. ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నాయకత్వ మండలి అధిపతి అభిషేక్ తోమర్ మాట్లాడుతూ మధ్యకాలికంగాచూస్తే భారత్ ప్రగతి ఆరోగ్యకరంగా ఉందని, విభిన్న రంగాల్లో వృద్ధినమోదువుతున్నదని వెల్లడించారు. వాణిజ్యం, వ్యవసాయం, కృత్రిమమేధ, నిర్మాణాత్మక సంస్కరణలు వంటివి కొనసాగుతున్నాయని, ఇంధన డిమాండ్‌కూడా పెరుగుతున్నదని తెలిపారు. ఈ రంగాల్లో వృద్ధితోనే భారత్ ఆర్థికవృద్ధిపెరుగుతుందని అంచనావేసారు. భారత్‌కు మంచి యువ వర్క్‌ఫోర్స్ ఉందని వెల్లడించిన అధిపతి భారత్ ప్రపంచ దేశాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మకంగా మౌలికవసరులను పెంచుకుంటున్నదని, భారత్‌కు విస్తృత కోస్తాతీరం ఉందని, ఈసాయంతో వాణిజ్య ప్రయోజనాలను పెంచుకుంటున్నదన్నారు. భారత్‌లో 90శాతం వాణిజ్యం అంతా కూడా సముద్రర వాణాతోనే జరుగుతున్నదని, అందువల్ల ఓడరేవుల మౌలికవసరులు మరింతగాపెరుగుతున్నదన్నారు. దీనివల్ల ఎగుమతులు పెరుగుతాయని, భారీస్థాయిలో దిగుమతులకు కూడా ఆస్కారం ఉంటుందని తెలిపింది.

### వారం - వర్జ్యం

తేది : 21-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చవితి సా.6.14
భరణి రా.12.35
వర్జ్యం : ఉ.11.27-12.55
దు.ఉ.6.04-7.41
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** మిత్రులసాయంతో ముఖ్యమైన పనులు కొంతవరకు పూర్తిచేస్తారు.

**వృషభం :** పట్టుదల పెరుగుతుంది. పారిశ్రామిక, కళారంగాలవారికి కొంత అనుకూలంగా వుండును.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా వుండదు. వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో అకారణంగా విభేదాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై వేధిస్తాయి.

**తుల :** వివాహ, ఉద్యోగయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టినా ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** ఎదుటివారిని ఆకట్టుకొని ముందుకుసాగుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై వేధిస్తాయి.

**ధనుస్సు:** వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురవుతాయి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైన చికాకులు పెడతాయి. ఇంటాబయటా మీ మాటే చెల్లుబాటుకాగలదు.

**మీనం:** శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND

Results of 20/09/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 629673
2nd Prize Rs.7000/- 64209
3rd Prize Rs.3500/-
07628 22439 24577 28627 36693
49959 64559 78167 88315 88327
4th Prize Rs.200/-
1257 1314 1837 2008 2529
2738 4326 5936 6579 7381
5th Prize Rs.100/-
0561 0907 1140 1934 2635
2875 4524 4659 6777 6985
6th Prize Rs.50/-
0061 1785 3497 4909 6800 8643
0395 1847 3657 5003 6897 8745
0427 1869 3759 5300 6987 8800
0596 1933 3797 5552 7270 9056
0656 1956 4006 5718 7405 9103
0715 2167 4205 5840 7427 9276
0795 2317 4223 5883 7577 9337
0917 2469 4254 5924 7829 9379
0974 2775 4418 6007 7871 9391
1101 2810 4488 6300 8012 9524
1236 2925 4633 6351 8117 9578
1318 3024 4693 6373 8131 9619
1395 3148 4711 6488 8178 9669
1453 3242 4795 6562 8192 9687
1470 3249 4821 6583 8308 9949
1692 3366 4843 6698 8440
1738 3433 4871 6799 8540

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 863294
2nd Prize Rs.7000/- 55256
3rd Prize Rs.3500/-
04208 21470 31956 39420 41678
48095 73112 81107 85233 95787
4th Prize Rs.200/-
0437 1197 1716 2060 2181
2253 2976 4257 7448 7948
5th Prize Rs.100/-
0196 0403 2216 3985 5135
6808 6994 7295 9429 9864
6th Prize Rs.50/-
0004 1741 3402 4798 6578 8209
0015 1762 3456 4810 6647 8314
0279 1819 3466 4855 6686 8369
0346 1971 3474 4973 6866 8432
0470 2638 3490 5194 6887 8497
0512 2681 3509 5208 7010 8529
0764 2731 3725 5330 7125 8554
0802 2867 3770 5422 7629 8734
0920 2924 3952 5570 7643 8974
1088 3007 3975 5627 7653 9001
1256 3024 4023 5666 7660 9316
1258 3036 4217 5752 7720 9393
1435 3047 4294 5876 7750 9396
1437 3309 4319 5893 7861 9477
1528 3311 4345 6319 8041 9740
1650 3335 4635 6407 8184
1715 3392 4706 6525 8191

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 154625
2nd Prize Rs.7000/- 35442
3rd Prize Rs.3500/-
22560 32423 41538 43512 51106
60301 72806 76865 78637 82697
4th Prize Rs.200/-
0001 0829 1946 2809 3765
5608 6784 8144 8333 8722
5th Prize Rs.100/-
2100 2568 3201 3515 4570
4746 5875 6002 8061 8861
6th Prize Rs.50/-
0128 1844 3281 5297 7080 8219
0156 1878 3354 5353 7103 8315
0215 1897 3356 5355 7244 8510
0260 2009 3434 5388 7275 8535
0390 2148 3545 5494 7326 8708
0401 2149 3633 5554 7364 8928
0418 2181 3719 5649 7375 8930
0735 2357 3727 5791 7380 8978
0791 2380 3753 6115 7454 9028
0910 2460 3781 6195 7496 9060
1052 2636 3949 6228 7796 9354
1056 2842 4103 6498 8064 9371
1332 2860 4223 6505 8099 9759
1359 2902 4528 6654 8106 9948
1470 2912 4723 6690 8153 9968
1549 3038 4756 6768 8187
1733 3231 4848 7043 8201

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 667164
2nd Prize Rs.7000/- 85819
3rd Prize Rs.3500/-
09607 16324 19617 26610 39714
49929 54517 56346 69706 85333
4th Prize Rs.200/-
0725 1463 2358 2765 3690
4136 5744 7397 8474 9404
5th Prize Rs.100/-
0375 4888 4961 5737 6100
6910 7103 7752 8746 9414
6th Prize Rs.50/-
0258 1973 3563 5722 7637 8802
0322 2151 3764 6001 7760 8876
0370 2153 3788 6199 7891 9021
0384 2249 4234 6363 7964 9189
0397 2269 4261 6379 8031 9228
0702 2303 4283 6382 8045 9358
0711 2305 4425 6436 8081 9411
0973 2461 4632 6592 8107 9423
1033 2517 4658 6632 8225 9431
1246 2541 4852 6672 8337 9575
1401 2684 4861 6726 8401 9610
1557 2905 4919 6827 8475 9760
1630 3090 5221 6977 8490 9834
1640 3118 5455 7090 8557 9857
1689 3126 5497 7163 8560 9967
1714 3225 5619 7493 8585
1793 3338 5702 7590 8744

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 135323
2nd Prize Rs.7000/- 14826
3rd Prize Rs.3500/-
08537 16663 18661 19243 25776
27976 31396 34691 67615 81103
4th Prize Rs.200/-
1802 2345 3122 4184 4972
5096 5316 6210 8305 9565
5th Prize Rs.100/-
0042 0452 0700 1203 2175
3890 6142 8109 8510 8858
6th Prize Rs.50/-
0150 1724 3070 4608 6511 8125
0151 1755 3146 4702 6572 8163
0310 1838 3250 4766 6697 8314
0313 1848 3557 4884 6778 8454
0366 1947 3575 5015 6860 8553
0735 2116 3646 5034 6998 8639
0747 2165 3655 5501 7023 8674
0764 2301 3765 5568 7054 8936
0842 2369 4014 5656 7222 9181
0936 2467 4016 5732 7516 9310
0961 2690 4108 5741 7535 9351
0992 2789 4142 5801 7610 9438
1045 2829 4186 5847 7619 9761
1099 2866 4196 5890 7659 9971
1136 2925 4200 6121 7830 9997
1531 3008 4202 6204 7868
1629 3046 4371 6448 7884

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 965892
2nd Prize Rs.7000/- 29797
3rd Prize Rs.3500/-
11531 13806 20579 22332 29205
32061 42308 47469 74159 99493
4th Prize Rs.200/-
3637 4205 4238 5559 5633
5704 7072 7861 7862 9385
5th Prize Rs.100/-
2426 3730 4484 5078 7183
7458 8693 9023 9369 9633
6th Prize Rs.50/-
0237 2055 3686 5065 7143 8378
0411 2098 3709 5162 7327 8517
0425 2297 3782 5208 7337 8526
0426 2299 3831 5339 7358 8935
0504 2344 4044 5375 7510 8995
0722 2366 4082 5781 7537 9115
0740 2624 4105 5814 7581 9171
0787 2690 4157 5880 7632 9207
0849 2793 4184 5905 7639 9219
0908 2835 4272 6029 7663 9267
1059 2967 4396 6123 7678 9393
1173 3212 4470 6360 7783 9397
1503 3277 4664 6390 7844 9933
1640 3338 4752 6485 7876 9952
1671 3346 4784 6680 8032 9977
2027 3415 4824 6832 8327
2030 3503 4949 6843 8368

THE GOVERNMENT OF BODOLAND

Results of 20/09/2024

M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 526575
2nd Prize Rs.7000/- 86345
3rd Prize Rs.3500/-
16909 20068 28063 37496 39902
44928 56414 59321 70697 79011
4th Prize Rs.200/-
0208 1297 1694 3612 4855
4967 5559 6129 6967 8473
5th Prize Rs.100/-
0490 0665 1738 3066 3499
4649 4808 6071 7359 9984
6th Prize Rs.50/-
0153 1811 3748 5535 6781 8523
0418 1839 3907 5638 6852 8536
0467 1851 4087 5697 6971 8541
0481 1962 4113 5734 7317 8564
0484 2026 4474 5840 7373 8611
0622 2084 4586 5871 7524 8893
0688 2219 4632 5963 7560 9387
0735 2363 4652 6002 7562 9406
0935 2515 4721 6004 7755 9435
0944 2960 4725 6021 7880 9464
0967 3071 4863 6094 7910 9543
1079 3162 4891 6109 7955 9615
1146 3360 5016 6168 7971 9665
1262 3420 5178 6452 8214 9764
1279 3424 5181 6604 8266 9766
1502 3437 5401 6692 8464
1639 3579 5436 6707 8472

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 864449
2nd Prize Rs.7000/- 44840
3rd Prize Rs.3500/-
00274 23477 23997 39268 52962
81143 84340 89571 95114 98342
4th Prize Rs.200/-
0345 1457 1603 4279 5277
6384 7568 7630 8031 8598
5th Prize Rs.100/-
1554 2685 3192 5657 6506
6960 7998 9054 9419 9654
6th Prize Rs.50/-
0222 2382 3943 5527 6410 8357
0359 2544 3959 5529 6423 8434
0459 2613 4022 5588 6892 8571
0840 2625 4147 5633 6920 8683
0885 2632 4417 5672 7088 8946
0905 2640 4573 5709 7185 8966
0940 2815 4786 5877 7323 9012
1039 3001 4935 5890 7371 9088
1215 3016 5000 5921 7379 9338
1493 3052 5077 5954 7658 9553
1647 3162 5101 6000 7682 9653
1874 3249 5183 6077 7772 9663
2089 3492 5236 6079 7797 9769
2099 3674 5342 6113 7811 9817
2140 3686 5430 6257 7925 9933
2246 3751 5442 6277 7943
2366 3924 5479 6360 8144

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 734936
2nd Prize Rs.7000/- 95863
3rd Prize Rs.3500/-
09688 15720 18273 23041 35581
44313 46157 69006 94168 94288
4th Prize Rs.200/-
4587 6021 6038 6086 6254
6345 7799 8249 8691 9434
5th Prize Rs.100/-
1565 1820 2874 3494 5613
5830 7034 7220 7906 9958
6th Prize Rs.50/-
0236 1953 3433 5276 6795 8252
0315 2048 3499 5308 6910 8530
0438 2169 3509 5420 6995 8531
0478 2244 3672 5442 7009 8560
0516 2300 3789 5739 7062 8684
0521 2354 3852 5767 7125 8732
0621 2638 4165 5772 7293 8882
0711 2723 4271 5897 7489 8921
0750 2825 4356 5918 7493 9108
0889 2910 4485 5940 7548 9348
1067 2932 4759 6007 7584 9387
1088 3012 4770 6017 7699 9421
1369 3043 4872 6154 7789 9512
1458 3054 5024 6447 7850 9686
1601 3134 5031 6648 7890 9956
1727 3322 5057 6659 7948
1752 3365 5105 6663 8139

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 958713
2nd Prize Rs.7000/- 17599
3rd Prize Rs.3500/-
03699 07659 28300 49997 58013
62995 74073 82196 87605 89485
4th Prize Rs.200/-
4810 4917 4928 5456 6238
6348 6578 7706 7877 8642
5th Prize Rs.100/-
1132 1564 2475 2999 6612
6939 7157 7485 8901 9805
6th Prize Rs.50/-
0040 1115 2168 4229 7227 8503
0139 1178 2256 4556 7274 8796
0166 1189 2467 4560 7346 8920
0194 1196 2481 4691 7353 8921
0282 1229 2667 4871 7361 9156
0310 1298 2910 5138 7431 9199
0422 1320 2957 5318 7580 9212
0479 1478 3029 5377 7831 9234
0583 1529 3375 5993 7895 9406
0632 1541 3380 6067 7976 9638
0642 1559 3571 6130 7984 9703
0760 1606 3661 6393 8021 9818
0836 1634 4051 6528 8025 9848
0920 1712 4074 6617 8032 9906
0968 1718 4091 6989 8288 9950
1009 1725 4124 7066 8348
1057 1846 4136 7166 8462

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 262134
2nd Prize Rs.7000/- 73515
3rd Prize Rs.3500/-
16841 27406 27883 38744 49525
51434 62687 62778 84500 95180
4th Prize Rs.200/-
1838 2867 3984 4862 5001
6326 8063 8345 8994 9076
5th Prize Rs.100/-
0038 0102 1003 2700 3851
4372 5215 7420 8189 9846
6th Prize Rs.50/-
0120 2136 3942 5105 6489 8007
0170 2189 3996 5129 6500 8077
0179 2381 3997 5335 6592 8206
0294 2477 4171 5369 6691 8328
0479 2564 4380 5432 6737 8757
0751 2594 4408 5468 6762 8897
0799 2684 4427 5911 6791 9063
0881 3036 4542 5918 6956 9093
0948 3110 4593 6005 6958 9380
1076 3124 4610 6013 7088 9512
1097 3547 4733 6065 7132 9553
1252 3652 4779 6233 7451 9590
1272 3706 4857 6262 7466 9600
1430 3741 4918 6270 7631 9739
1489 3850 5021 6306 7704 9818
1882 3892 5027 6419 7898
1948 3904 5069 6448 7925

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 237226
2nd Prize Rs.7000/- 94398
3rd Prize Rs.3500/-
15197 26309 26771 37561 37897
48178 61155 61550 72601 83614
4th Prize Rs.200/-
0042 0884 1932 2916 3960
4918 7704 7878 9208 9783
5th Prize Rs.100/-
2041 2592 2603 4273 4374
5293 5526 6546 8434 8607
6th Prize Rs.50/-
0234 2519 3644 4985 6868 8392
0257 2763 3773 5211 6906 8472
0435 2784 3871 5287 6956 8644
0943 2880 3898 5309 6987 8819
0987 2902 3993 5459 7140 8974
1052 2919 4017 5551 7194 9020
1105 3139 4207 5782 7280 9353
1136 3141 4221 5797 7313 9490
1529 3155 4290 5853 7486 9644
1536 3186 4294 5895 7488 9677
1759 3270 4421 5953 7691 9792
1868 3272 4554 6152 7702 9853
1965 3291 4586 6347 7978 9913
1970 3456 4628 6598 8194 9938
2049 3498 4635 6630 8277 9990
2253 3560 4673 6756 8279
2312 3570 4760 6843 8306



# వైఎస్సార్సీ అంతమైనట్లే

## సజ్జల, విజయసాయిరెడ్డి ఆ పార్టీలో ఉండరు:షర్మిల

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూలో కల్తీపై కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. గవర్నర్‌ను కలిసి లడ్డూ కల్తీ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తాం. వైకాపా విశ్వసనీయతను కోల్పోయింది. వైఎస్ఆర్ మంచి పేరు సాధిస్తే జగన్ చెడ్డపేరు తెచ్చుకున్నారు. హామీలు అమలు చేయకుండా గతంలో మోసం చేశారు. రుషికొండపై ఆయన కబ్జాలు చేశారు. వైఎస్ఆర్‌కు జగన్‌కు పొంతనే లేదు. వైకాపా అంతం అయినట్లే ఆ పార్టీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు. సజ్జల విజయసాయిరెడ్డి కూడా అందులో ఉండరు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని షర్మిల తెలిపారు.

# సిఐడి అధికారి విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి సీఐడీ అధికారి విజయ్‌పాల్‌పై గుంటైరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్‌కోసం విజయ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై శక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయస్థానం తర్పును రిజర్వు చేసింది. ఈ నెల 24న ఈ కేసులో ఉత్తర్వులు ఇస్తామని దర్మాసనం తెలిపింది. రఘురామకృష్ణరాజు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా, హైకోర్టు న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనల వినిపించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోలీస్ ఉన్నతాధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును ఇటీవల సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో గత ప్రభుత్వంలో పోలీసులు తప్పులు చేశారని స్పష్టమవుతోందన్నారు. తప్పు చేసిన అధికారి, ఇప్పుడు ముందస్లు బెయిల్ కోరడం సమంజసం కాదన్నారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాస్థానం తీర్పు రిజర్వు చేసింది.

# దేవాదాయశాఖలో ఇఓల బదలీలు

## శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఓ ఎవరు?

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దేవాదాయశాఖలో పని చేస్తున్న పలువురు ఇఓలను బదిలి చేసారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఓగా తిరుపతి ఆర్‌జెసి ఎన్‌వియస్ఎన్ మూర్తి మూడు నెలల పాటు పని చేసారు. గురువారం జారి అయిన ప్రభుత్వ ఉత్తర్వులలో ముగ్గురు ఇఓలను బదలి చేసారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి జివోలు పేర్కొన లేదు. దాంతో ఇక్కడ ఎవరు ఇఓ అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే శ్రీకాళహస్తి ఆలయానికి మళ్ళీ తిరుపతి దేవాదాయశాఖ అధికారియే ఫుల్ అడిషనల్ చార్జిగా బాధ్యతలు స్వీకరిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

రెగ్యూలర్ ఇవోను నియమించరా?

శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఓ ఎవరు? అనేది చర్చనీయాంశంగా మారింది. గత నాలుగు నెలలుగా ఫుల్ అడిషనల్ చార్జి ఇఓగా తిరుపతి ఆర్‌జెసి ఎన్‌వియస్ఎన్ మూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెగ్యూలర్ ఇఓ లేక పోవటంతో పరిపాలనలో పురోభివృద్ధి కొరవడింది. ఉత్సవాలు మాత్రం సజావుగా సాగాయి. గురువారం దేవాదాయశాఖ జిఓ ఆర్‌టి నెంబర్ 647 తేది19.09.2024 మేరకు కొన్ని బదిలీలను చేపట్టారు. ఈ ఉత్తర్వుల మేరకు కొందరు ఇఓలను బదిలి చేసారు. ఈ ఉత్తర్వుల మేరకు శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జిగా పని చేస్తున్న ఎన్‌వియస్ఎన్‌మూర్తిని ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఇఓగా బదిలి చేసారు. ఎన్‌వియస్ఎన్ మూర్తి తిరుపతి ఆర్‌జెసిగా పని చేస్తూ శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం ఫుల్ అడిషనల్‌చార్జి ఇఓగా సమర్థవంతంగా పని చేసారు. తిరుపతి ఆర్‌జెసిగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయ ఇఓగా పని చేస్తున్న చంద్రశేఖర్ ఆజాద్.ఎస్ ఎస్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ద్వారకా తిరుమల ఇఓగా పని చేస్తున్న వి.త్రినాధ్‌రావును సింహాచలం ఇఓగా నియమించారు.

### రాష్ట్ర అతిథులకు జ్ఞాపికలుగా

# మన హస్త కళాకృతులు

## రాష్ట్రంలోని సంప్రదాయ కళారూపాలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం

### లేపాక్షి కళాకృతులు, కలంకారీ వస్త్రాలు పరిశీలించిన పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశాలకు వేడుకలు రాష్ట్ర అతిథుల హోదాలో వచ్చే ప్రముఖులు, ప్రతినిధులను గౌరవించి, సత్కరిస్తారు. అదేవిధంగా మన రాష్ట్రం తరపున ఇతర రాష్ట్రాలకుగానీ, దేశ రాజధానీకిగానీ వెళ్ళినప్పుడు మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు ప్రధానం చేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మన రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళా కృతులు కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్క రించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందనేది ఉప ముఖ్యమంత్రివర్యుల సదాలోచన. ఇందుకు అనుగుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను పవన్ కళ్యాణ్ పరిశిలించారు. శ్రీకాళహస్తి పెన్ కలంకరీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసి దశావతారాలు ధర్మవరం తోలుబొమ్మలు బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులూ సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు అరకు కాఫీ, మంగళగిరి శాలువాలు, ఇలా పలు కళాకృతులు పరిశీలించారు. ఎంపిక చేసినవాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్దం చేయించి వాటిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర అంఉదలో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని నిర్ణయించారు. 60 శాతం ఖర్చు పవన్ కల్యాణ్ దే. అతిథులు గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. అయితే పవన్ కల్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్దపరచాలని తన పేషీ అధికారులను ఆదేశించారు. కుమార్తె ముచ్చట తీర్చిన ఉప ముఖ్యమంత్రివర్యులు లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను ఉప ముఖ్యమంత్రివర్యులు, వారి కుమార్తె ఆద్య తిలకించారు. ఆద్య అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. పవన్ కల్యాణ్ వాటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి బిల్లు చెల్లించి బ్యాగ్, బొమ్మలు కొని కుమారైకు అందించారు.



లేపాక్షి కళాకృతులు,కలంకారీ వస్త్రాలు పరిశీలిస్తున్న డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్

# ఎపి నుంచి నేరుగా వియత్నాం విమాన సర్వీసులు

## విజయవాడలో ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్ 2024



ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్ 2024లో ప్రసంగిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోని నోవాటెల్ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్క్లేవ్ 2024కాన్క్లేవ్ సదస్సు జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వియత్నాం తరపున ముఖ్య అతిథిగా హాజరైన హెచ్. ఈ ఎంగ్యూయేన్ థాన్హ్‌యక్కు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ వియత్నాం మధ్య పర్యాటక మరియు కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు ఇండియా ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక అవకాశాలు అభివృద్దిపై దృష్టి సారిస్తామని వారు ఈ సదస్సులో పేర్కొనన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదించారు. ఇందుకు ఉభయదేశాలు ఒక ఒప్పందానికి వచ్చారు. ఇరు దేశాల పర్యాటకులకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలని సూచించారు. పర్యాటక రంగ అభివృద్దికి సాంస్కృతిక జీవన సమన్వయత దోహదం చేస్తుందన్నారు. ఏపీకి వియత్నాం నుంచి నేరుగా విమాన సర్వీసులు నడపాలని కందుల రమేష్ వాచ్. ఈ ఎంగ్యూయేస్ థాన్హ్‌యను అడిగారు. త్వరలో వియత్నాం నుంచి విజయవాడకు విమాన సర్వీసులు నడుపుతామన్నారు. అమరావతిలో పర్యాటకరంగ అభివృద్ధికి సహకరిస్తామన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చటానికి రూ.5లకే భోజనం

## శ్రీకాళహస్తిలో రెండు అన్నా క్యాంటీన్లు ప్రారంభం

### మరో రెండు కూడా ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే



అన్నా క్యాంటిన్ ప్రారంభించి ఆవరణలో చెట్లు నాతుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పేద కార్మికులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే కర్షకుల ఆకలి తీర్చటానికి రూ.5లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం బోజనం సదుపాయాన్ని కల్పించినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని జయరామారావు పార్కు వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన రెండు అన్నా క్యాంటిన్లను శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటును మున్సిపల్ కమిషనర్ లలిత పర్యవేక్షించారు. తెలుగుదేశం, బిజెపి నాయకులు సంయుక్తంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇకనకడ 2017లో అప్పటి మంత్రి, శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏర్పాటు చేసారు. వాటిని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూసివేసారు. పేదల ఆకలి తీర్చేందుకు తక్కువ ధరలకు ఇక్కడ అల్పాహారం, అందించుటకు అనాన క్యాంటిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంగానూ, అలాగే వ్యాపార కేంద్రంగా ఉందని ఇక్కడకు ప్రతి నిత్యం చుట్టుక్కల గ్రామాల నుంచి వేలాది మంది వస్తుందటారని అలాగే నిత్యం కూలి పనులకు వెళ్ళె వారు వేలాది మంది ఇక్కడ ఉదయం ఉంటారని వారి ఆకలి తీర్చాలంటే హోటళ్ళలో రేట్లు అందుబాటులో లేదన్నారు. దాంతో అన్నా క్యాంటిన్లు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.

**మరో రెండు క్యాంటిన్లు ఏర్పాటు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం కాబట్టి మరో రెండు క్యాంటిన్లు ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయమని కోరినట్లు ఎంఎల్‌ఏ వివరించారు. వాటిని యాత్రికుల రద్దీ అధికంగా ఉండే సన్నిధివీధి, రైల్వే స్టేషన్ల వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడకు వచ్చే భకక్తులకు కారు చౌకగా భోజనం వసతి కల్పించుటకు పేదల ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తన తండ్రి ఏర్పాటు చేసిన నిరుపేదల ఆకలి తీర్చే క్యాంటిన్లను పునఃప్రారంభించామన్నారు. దీని వల్ల వేలాది మందికి చౌకగా ఆహారం లభిస్తుందని ఆకలితో పనులు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు చలపతినాయుడు, గాలి మురళినాయుడు, చెంచయ్య నాయుడు, మాజీ కౌన్సిలర్లు దుర్గా ప్రసాద్, బషీర్, రేణుకాదేవి, సుప్రజ, బాలు ఢిల్లిబాబు, వజ్రం కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

**క్యాంటిన్లో భోజనం: ఆవరణలో చెట్లు:** శ్రీకాళహస్తిలో రెండు అన్నా క్యాంటిన్లను ప్రారంభించిన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ వారి సహచరులు భోజనం రుచి చూసారు. కాగా ఆవరణలో చెట్లను నాటారు. ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ లలిత పర్యవేక్షించారు.

# తెలుగు భాషాభివృద్ధికి ఎఎన్నార్ కృషి మరువలేనిది : మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా, అవనిగడ్డలో దివిసీమ లలిత కళాసమితి, గాంధీ క్షేత్రం సంయుక్త అధ్వర్యంలో దిగ్గజ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఎంఎల్ఏ మండలి బుద్ధ ప్రసాద్ అక్కినేని చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలుగు బాషాభివృద్ధికి అక్కినేని చేసినకృషిని కొనియాడారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు, దివిసీమ ఉప్పెన భాధితులకు ఎన్టీఆర్, ఏయన్నార్ విరాళాలు సేకరించి అండగా నిలిచిన తీరు మరువలేనిదన్నారు.

తన పిల్లలు తెలుగు భాషకు దూరం కాకుడదనే ఉద్దేశ్యంతో తెలుగు చిత్ర పరిశ్రమను మద్రాసు నుండి హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు ఏయన్నార్ ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనేక తెలుగు సాంస్కృతిక సంస్థలకు అక్కినేని అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు.

# తిరుమల ప్రక్షాళన చేయాలి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ డిమాండ్

**పుంగనూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** విశ్వమంతటికీ ఆరాధ్యదైవం, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటరమణ స్వామివారి ఆలయ ప్రసాదాలలో జంతువుల కొవ్వకలిపి విక్రయించిన దారుణ వైనంపై వెంటనే దర్యాప్తు చేయాలని, ఈచారిత్రక తప్పి దాన్ని సరి దిద్దేందుకు తిరుమల ప్రక్షాళన అవసరమని బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఈమేరకు విలేక రులతో మాట్లాడారు. ప్రపంచదేశాలలో అత్యున్నత దైవంగా కీర్తించబడు తున్న శ్రీస్వామివారి ఆలయంపై గత ప్రభుత్వం గుత్తాధిపత్యం సాధించి చారిత్రక తప్పిదాలకు పాల్పడిందన్నారు. ప్రపంచంలోనే శ్రీవారి లడ్డూకు విశేష భక్తిపూర్వక ప్రాధాన్యత ఉందన్నారు. తిరుమల ఆలయంలో జరిగే సా ్వమివారి నిత్యనైవేద్యాలకు ఎంతో పవిత్ర ఉందన్నారు. గత ప్రభుత్వం అర్హత లేని ధర్మారెడ్డి అనే అధికారిని ఇఓ స్థానంలో కూర్చోబెట్టి హిందూ మనోభావాలతో ఆడుకుందన్నారు. ఇవో ధర్మారెడ్డి సార థ్యంలో అప్పటి పాలక మండలి ఛైర్మ న్ సహకారంతో ప్రపంచ వ్యాప్తంగా కీర్తింబడే తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు ఉపయోగించడం దారుణమన్నారు. శాస్త్రీ యంగా నిరూపించబడిన ఈదా రుణ వాస్తవాన్ని శ్రీవారి భక్తులు జీర్ణించుకో లేకపోతున్నారని అన్నారు. ఇంతటి చారిత్రక తప్పిదానికి పాల్పడిన గత అధి కారులపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దశాబ్దాల తరబడి తిరుమల ప్రసాదాల తయారీకు విజయా, నందినీ డైరీల నెయ్యివాడు తుండగా, వాటి స్థానంలో జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో, ఛైర్మన్ వైవి సుబ్బరెడ్డి నేతృత్వం లో అత్యంత చవకగా కిలో రూ.320ల తో జంతుసంబంధ కొవ్వును దిగుమతి చేసుకుని ప్రసాదాలు తయారుచేయించి అప్పటి ఇఓ ధర్మారెడ్డి, పాలకమండలి చారిత్రక తప్పిదాలకు పాల్ప డ్డారన్నారు.

# ఔను నిజమే ! లడ్డూల కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు

## - గుజరాత్ ల్యాబ్‌లో నిర్ధారణ

## - టిటిడి ఇఓ శ్యామలరావు సంచలన ప్రకటన

**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూలతయారీకి జంతువుల కొవ్వు వినియోగించారని నివేదికలు వచ్చాయని టిటిడి ఇఓ జె.శ్యామలరావు సంచలన ప్రకటన చేశారు. లడ్డూల తయారీకి కల్తీనెయ్యి వినియోగిస్తున్నారని, 100 పాయింట్లు ఉండాల్సిన నెయ్యి నాణ్యత 20పాయింట్లేఉందని చెప్పారు. దీంతో అనుమానం వచ్చి జులై 6వతేదీ, 12వతేదీ రెండు సార్లు తిరుమలకు వచ్చిన నెయ్యిని పరిశీలించి గుజరాత్‌లోని సిఎఎల్ఎఫ్ ల్యాబ్‌కు పంపామన్నారు. వారంలో ల్యాబ్ నివేదికలు వచ్చాయన్నారు. ల్యాబ్‌రిపోర్టు రెండు భాగాలుగా ఇచ్చారని తెలిపారు. నెయ్యిలో భారీగా జంతువుల



కొవ్వుతో కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశామని ఇఓ వెల్లడించారు. టిటిడికి ఐదుమంది నెయ్యిసరఫరా గుత్తేదారులు ఉన్నారన్నారు. ప్రీమియర్ అగ్రిఫుడ్స్, కృపరామ్‌డైరీ, వైష్ణవి, పరాగ్‌మిల్క్, ఏఆర్ డైరీలు. సాక్షాత్తు కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదేవుడు... ఆవద వెుక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూల తయారీలో గత వైసిపి ప్రభుత్వం జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు కూడా ఇందులో చేపనూనెతో ,ఇతరత్రా కొన్ని రకాల పదార్థాలు సోయాబీన్, పోద్దుతిరుగుడు, ఆలివ్,గోధుమబీన్, మొక్కజొన్న,పత్తిగింజలతోబాటు నూనె వినియోగించారనేది సూచించిందన్నారు. స్వచ్ఛమైన పాలు కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఎస్ విలువ పరిధి 98.05,104,32మధ్య ఉంటుంది. పరీక్షించిన నమూనాల్లో 23.22,116 నుండి గణనీయ వ్యత్యాసాలను ప్రతిబింబించింది. టిటిడిలో 75లక్షల పరికరాలుతో శాశ్వత పరిష్కారానికి ల్యాబ్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యల దుమారంపై వస్తున్న తీవ్ర విమర్శలతో ఎట్టకేలకు శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఓ జె.శ్యామలరావు ,అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు,కల్తీనెయ్యి వినియోగించారని ల్యాబ్ నివేదికలు వెల్లడించారు. దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూ నాణ్యతపై గత ఐదేళ్ళలోనేగాక కొంతకాలంగా ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. నెయ్యిలో తీవ్ర కల్తీజరిగిందని తేలిన వెంటనే చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యత నిర్ధారణకు టిటిడికి తిరుమలలో సొంత ల్యాబ్‌లేదని, దాంతో గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్‌కు నెయ్యి శాంపిల్స్ పంపామన్నారు. నెయ్యిలో కల్తీ పరీక్షకోసం శాంపిల్స్ ఇలా బయటకు పంపడం టిటిడి చరిత్రలో ఇదే తొలిసారి అని ఇఓ వెల్లడించారు. దేశంలో ఎన్‌డిడిబి ల్యాబ్ చాలా ప్రముఖమైందన్నారు. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని వివరించారు. కిలోనెయ్యి 320రూపాయల నుండి 411 రూపాయల ధరతో సరఫరా చేశారన్నారు. స్వచ్ఛమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరని ఇఓ స్పష్టం చేశారు. అంత తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేస్తున్నారంటే కల్తీ చేస్తున్నారన్న అనుమానంతోనే పరీక్షించామన్నారు. దేవుని లడ్డూప్రసాదాలకు వినియోగించే నెయ్యిలో నాణ్యత లోపాన్ని తాను కూడా గుర్తించానని, పోటు కార్మికులు కూడా తనతో వెల్లడించారన్నారు. లడ్డూనాణ్యతగా ఉండాలంటే నెయ్యి స్వచ్ఛమైనది కావాలని వారు చెప్పారన్నారు. దీంతో నెయ్యినాసిరకంగా ఉందని సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు చెప్పామని, హెచ్చరించిన తరువాత నాణ్యత పెంచారన్నారు. అంతేగాక నాణ్యతలేని నెయ్యి నాలుగు ట్యాంకర్లు తిప్పి వెనక్కుపంపామాన్నారు. దీన్ని బట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యల్లో ఆధారాలు ఉన్నాయనే విషయం భక్తులు ధృవీకరణకు వచ్చారనేది తెలుస్తోంది. మరీ ఈ కల్తీ వ్యవహారం ఇప్పుడు ఎంతవరకు దారితీస్తుందనేది ఆ ఏడుకొండల వేంకటేశ్వరునికే ఎరుక.

# ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ నిరసన

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన మెస్, కాస్మోటిక్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

SMFG IndiaCredit

SMFG INDIA CREDIT COMPANY LIMITED

(Formerly Fullerton India Credit Company Limited)

కార్పొరేట్ కార్యాలయం: 10వ అంతస్తు, కార్యాలయం నెం. 101, 102 & 103, 2 నార్త్ ఎవెన్యూ, మేకర్ మ్యాక్సిటీ, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబై-400051.

స్థిరాస్తుల అమ్మకానికి విక్రయ ప్రకటన

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 మరియు ఏర్పాటు అనుసరించి నిబంధన 8 మరియు 9తో చదువబడే మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 క్రింద స్థిరాస్తి(లు) యొక్క అమ్మకం కొరకు 15 రోజుల [illegible]

| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) /ఋణ ఆకౌంట్ | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | రిజర్వ్ ధర, బయానా మొత్తం | ఇ-వేలం తేది మరియు సమయం |
|---|---|---|---|
| 1. శ్రీ శ్రీనివాస ట్రేడింగ్ కార్పొరేషన్ 2. మంగం శ్రీనివాసరావు 3. మంగం హేమలత ఋణ ఖాతా నం : 192401311222980 | 23/06/2023 రూ.1,72,75,591/- [illegible] 13.06.2023 నాటికి | రిజర్వ్ ధర: ఐటమ్ -1 రూ.26,33,040/- [illegible] రూ.2,63,304/- [illegible] ఐటమ్-2 రూ.1,27,54,800/- [illegible] రూ.12,75,480/- [illegible] 08.10.2024 | తేది: 09.10.2024 సమయం: ఉ.11.00గం. నుండి మ.2.00గం [illegible] |

స్థిరాస్తి వివరణ : ఐటమ్ నెం 1 : [illegible] నం. 633/1వ2 కలిగిన 326.03 చ.గ.ల లేదా 274.09 చ.మీ [illegible] సరిహద్దులు: తూర్పు: [illegible] ఐటమ్ నెం 2 : [illegible] ఇం.నం.54-6-87, ఫ్లాట్ నం.10, ASST No.41033, RS No.490 [illegible] SRO-గుణదల, [illegible] పడమర : ఫ్లాట్ నం.63, 25-0 ల అత్తరం-[illegible]

| ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) /ఋణ ఆకౌంట్ | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | రిజర్వ్ ధర, బయానా మొత్తం | ఇ-వేలం తేది మరియు సమయం |
|---|---|---|---|
| 1. శ్రీ దుర్గా కేబిల్ అండ్ నెట్ వర్క్ 2. శీరామ్ దుర్గా భవాని 3. శీరామ్ లక్ష్మణ్ 4. శ్రీ దుర్గా కేబిల్ అండ్ స్టార్ నెట్ వర్క్ ఋణ ఖాతా నం : 212121310997151 | 24.08.2023 రూ.75,06,543/- [illegible] 24.08.2023 నాటికి | రిజర్వ్ ధర: రూ.86,47,200/- [illegible] బయానా: రూ.8,64,720/- [illegible] 08.10.2024 | తేది: 09.10.2024 సమయం: ఉ.11.00గం. నుండి మ.2.00గం [illegible] |

స్థిరాస్తి వివరణ : [illegible] PIN-521456 [illegible] ASST No.7115 KPL, [illegible] ఆర్.ఎస్.నెం. 12-4/1, RS No.389/4 లో 140.0 చ.గ లేదా 121.3 [illegible]

[illegible] 91-9900817064, [illegible] 91-8374702629 [illegible] 91-9886273806 [illegible] 91-9966277779 [illegible]

తేది : 21/09/2024 ప్రదేశం : విజయవాడ

SMFG ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్)

pnb Housing Finance Limited

సమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, [illegible] 22, కె.జి. మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోను: 011-23357171, 23357172, 23705414, వెబ్‌సైట్ : www.pnbhousing.com

బ్రాంచ్ కార్యాలయం : # 39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయుల జ్యువెల్లర్స్ పైన, MG రోడ్, విజయవాడ-520010

తేదీనాటికి సవరించిన విధంగా [illegible] ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ [illegible]

మా యొక్క విజయవాడ బ్రాంచి కార్యాలయం # 39-3-1, 2వ అంతస్తు, ఆంజనేయుల జ్యువెల్లర్స్ పైన, MG రోడ్ [illegible] PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL") [illegible] 2002 [illegible]

| క్ర. సం. | ఋణ ఆకౌంట్ నం. | ఋణగ్రహీత & సహఋణగ్రహీత పేరు/చిరునామా | తనఖా పెట్టిన ఆస్తి | డిమాండ్ నోటీసు తేది | డిమాండ్ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | HOU/ VJWD/ 0320/ 788969 B.O.: విజయవాడ | శ్రీ సౌభాగ్యరావు తిరుపతి S/o. [illegible] HIG 16, 2వ అంతస్తు, [illegible] 520012, [illegible] RR నగర్, భవానీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012 [illegible] | [illegible] | 16-09-2024 | రూ. 14,86,997.68 [illegible] 13.09.2024 నాటికి |

ప్రదేశము: విజయవాడ, తేది: 20.09.2024

సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది, యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

# మద్యాన్ని మట్టుపెట్టలేమా?

లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడంఎంత దుర్భరంగా ఉంటుందో వేరేచెప్పాల్సిన పని లేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడపడం, నడవడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. అందు కోసం ప్రజల మీద భారం వేయక తప్పదు. ఇందులో మరో అభిప్రాయానికి తావు లేదు. నిధుల సమీకరణకు అప్పులో, లేక పన్నులో తప్ప మరో మార్గం లేదనేది అందరికి తెలిసిందే. అధికారంలో ఎవరున్నా, ఏదోఒక రూపంలో ప్రజలవద్ద నుంచి డబ్బు వసూలు చేయక తప్పదు. అవి సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. కానీ అందుకొక పద్ధతి ఉండాలి. ఒక విధానం ఉండాలి. ఒక మార్గం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. ఎన్ని వంకలు తిరిగినా కావడి చివరకు ఇంటికి చేరాల్సిందేనన్న ట్లు ఇటు పన్నులు కానీ, అప్పులు కానీ, ఆ అప్పులపై వడ్డీలు కానీ అన్నీ చివరకు ప్రజలే ఆభారాన్ని మోయాల్సి ఉంటుంది. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి. జిఎస్టీ అన్నా మరే రూపంలో పన్నులు ఏ వస్తువుపై వసూలు చేసినా చివరకు భరించాల్సింది ప్రజలు అనేది వాస్తవం. అంతేకాదు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యయం చేయడం విజ్ఞత అనిపించుకుంటుంది. కానీ పరిస్థితులు మారిపోతున్నాయి. ఆదాయం గురించి పట్టించుకోవడం లేదు. ఇష్టానుసారంగా పథకాలు ప్రవేశపెడుతున్నారు. ఓట్ల కోసం, సీట్లకోసం అధికారం కోసం జనాకర్షణ పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. వాటిని అమలు చేసేందుకు పాలకపక్ష పెద్దలు పడుతున్న ఇబ్బందులు, ఇక్కట్లు అన్నీఇన్నీకావు. ఆదాయం పెంచుకునేందుకు నిత్యాన్వేషణ జరుగుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మద్యపానం ద్వారా ఆదాయాన్ని ఎలా పంచుకోవాలనే దాంట్లోనే తెలుగు రాష్ట్రాల పాలక పెద్దలు దృష్టిసారిస్తున్నారు. యేడాదికియేడాదికి ఎక్సైజ్ ఆదాయం పెరుగు తూనే ఉంది. పెంచేందుకు అన్ని మార్గాలను పాలకులు అవలంభిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఎక్సైజ్ ఆదాయమే రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాకు ప్రధాన ఆదాయ వనరుగా మారిపోయిందనే చెప్పొచ్చు. కానీ ఒక్క విషయాన్ని విస్మరిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావాన్ని చూపుతున్నాయి. అనేక నేరాలకు మద్యమే మూలంగా మారుతున్నది. రహదారి ప్రమాదాలు మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు ఇటీవల కాలంలో అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే ప్రమాదాల విషయం తీసుకుంటే యేడాదికి పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. ఇందులో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారంగా తయారవుతున్నారు. ఇవేకాదు హత్యలు, కిడ్నాప్‌లు లాంటివి నేరాలు కూడా పెరుగుతున్నాయి. ఇటు ప్రమాదాల్లో కానీ, అటు నేరాల్లోకానీ నిందితులైన వారిలో అధికశాతం మద్యంమత్తులో ఉండి చేసినవారే ఉన్నారని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. మొన్న మద్యానికి డబ్బు ఇవ్వలేదని అప్పటికే పూర్తి మత్తులో ఉన్న ఒక ప్రబుద్ధుడు సొంతతల్లినే నరికిచంపాడు. మద్యం మత్తు దిగిన తర్వాత తాను చేసిన ఘాతుకాన్ని గుర్తించి కుమిలిపోతున్నాడు. ఇలా ఎందరి కుటుంబాల్లో ఈ మద్యం చిచ్చుపెడుతున్నది. మరోపక్క ఎన్నో లక్షలకుటుంబాలు ఈమద్యానికి బానిసై అటు ఆరోగ్యపరంగా, ఇటుఆర్థికంగా చితికిపోతున్నాయి. ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితై తాగితాగి కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం, ఆదాయం కోసం ప్రజలతో తాగించడం, ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. బీహార్‌లో తమకు అధికారం వస్తే ఉన్న మద్యనిషేధాన్ని ఎత్తివేస్తానని ఒక కొత్త పార్టీనేత ఎన్నికల విశ్లేషకుడు బహిరంగంగానే ప్రకటించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన మద్యాన్ని తొంభైతొమ్మిది రూపాయలకే అందిస్తామని ఆ ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవంగా చూస్తే మద్యానికి బానిసై అనారోగ్యం పాలై కుటుంబాల కు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు మద్యాన్ని స్వతంత్ర భారతావని నుంచి తరమికొట్టాలని పిలుపునిచ్చారు. గాంధీ కలలకు అనుగుణంగానే స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి ఆనాటి మద్రాసు ప్రభుత్వం మద్యాన్ని నిషేధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని విజయవంతంగా అమలు చేశారు. చట్టాల కంటే ముఖ్యంగా తాగుడువల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించడంలో ఆనాటి పాల కులు త్రికరణశుద్ధిగా పనిచేసి విజయంసాధించారనే చెప్పొచ్చు. తాగడం, తాగించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఏదిఏమైనా పాలకులే పూనుకొనిజనానికి మద్యం మత్తుఎక్కించే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందు కోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా

> తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

> కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.న



కె.స్టాన్‌స్లావిస్కి

## ప్రజావాక్కు



### కేసుల దర్యాప్తులో జాప్యం

రాష్ట్రంలో సిబిఐ దర్యాప్తు చేపట్టిన అనేక కేసులు ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగనిపరిస్థితి నెలకొంది. వీటిలో పలు హత్యాకేసులే కాకుండా వేలకోట్ల రూపాయల ప్రజాధనం లూటీ చేయబడింది. ఇంతటి జాప్యానికి బాధ్యులెవరు? ఇటీవల ఆమ్‌ఆద్మీ పార్టీనేత అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన తీర్పులో సిబిఐ పంజరంలో నుండి బయటకు రావాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అంటే సిబిఐ కేంద్రపాలకుల కనుసన్నలలోనే నడుస్తున్న వైనం చెప్పకనే చెప్పారు. కేసుల జాప్యానికి కేంద్ర పాలకులే బాధ్యత వహించాలి. మన పార్లమెంట్ సభ్యులు కూడా ఇలా అంతులేని జాప్యంపై పార్లమెంట్‌లో నిలదీయాలి. కానీ ఏ కారణంతో మౌనంగా ఉంటున్నారో మిలియన్ డాలర్ల ప్రశ్న.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఒక దేశం ఒకే ఎన్నిక విజయవంతం కావాలి

గత కొన్ని యేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నోట జమిలి పదే పదే వినిపిస్తోంది. ఒక దేశం ఒక ఎన్నికలు అనే నినాదంతో మోడీ ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. దీనివల్ల ఎన్నికల వ్యయం తగ్గుతుంది. విలువైన సమయం కూడా ఆదా అవుతుంది. దేశంలో ప్రతియేడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు వస్తుంటాయి. దీనివల్ల ప్రజలకు ఎంతో ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా అక్కడ విధించే కోడ్ వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. విద్యార్థులకు పోలీసులకు ఎన్నికల సిబ్బందిపై ఎన్నికలనిర్వహణ ఎంతో ఒత్తిడిపడుతుంది. ఇది ఎంతో గొప్పనిర్ణయం. ప్రజలు దీన్నివిజయవంతం చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పెరిగిన ధరలతో పేదల కష్టాలు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత మూడోసారి అధికార పీఠంపై కొలువు తీరిన ఎన్డీయే ప్రభుత్వం ఇటీవలకాలంలో తీసుకుంటున్నవిధాన నిర్ణయాలు సామాన్య ప్రజల జీవనానికి అవరోధాలుగా నిలుస్తున్నాయి. తాజాగా కేంద్రప్రభుత్వం విదేశీవస్తు దిగుమతులపై దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో నిత్యావసర వస్తువులపైపెరిగినధరలు అమల్లోకివచ్చాయి. కనీస అవ సరాలైన ఆహార దినుసులు సామాన్యప్రజానీకానికి అందు బాటు ధరలలో ఉండేలా ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు!

కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరుడికే మచ్చ తెచ్చేలా లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారని సాక్ష్యాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతకు, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయి. లడ్డూ ప్రసాదంలో నెయ్యికిబదులు జంతవుల నూనెలు నిజంగా వాడి ఉంటే తక్షణం ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపించి ఇటువంటి మహాపాపానికి, ఘోరఅపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు మునుముందుజరగకుండా తగినచర్యలు ఈ ప్రభుత్వం తీసుకోవాలి. అలాగే శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం!

పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని సూచిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీఇచ్చిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. దీని ప్రకారం తొలిదశలో పార్లమెంట్, అవి పూర్తయిన వంద రోజుల్లోపు రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. దీనిపై ఏకాభిప్రాయ సాధన కోసం దేశవ్యాప్త చర్చలప్రక్రియను కేంద్రం ప్రారంభించనుంది. ఆ తర్వాత పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం అంత సులువు కాకపోవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్దిపేటజిల్లా

### మద్యంపై నిషేధం అవసరం

రాష్ట్రంలో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న మద్యం, ఇతర మత్తుపదార్థాల వలన ముఖ్యంగా దేశ అభివృద్ధికి వెన్నెముక లాంటి యువత మత్తుకి బానిసలై హత్యలు, అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాలు, బహిరంగ ఘర్షణలు తదితర నేరాలకు కారకులు అవుతున్నారు. మద్యం వలన అనేక కుటుంబాలు మానవ సంబంధాలు నాశనం అవుతున్నాయి. మద్యం లేకపోతే ప్రజలు బతకలేరా? కరోనా సమయంలో ప్రజలు మద్యాన్ని మరిచిపోయారు. ఒకపక్క మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రభుత్వమే ప్రచారం చేస్తుంది. మరోపక్క మద్యం వ్యసనపరులు కోలుకునేందుకు డిఅడిక్షన్ కేంద్రాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది. వాటిఖర్చులు లెక్కలోకి రావా? రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేసి మద్యంపై నిషేధం విధించాలి.

-ఎల్లేటి నూకరాజు, అశోక్‌నగర్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..
Jn??, ? ?`ƒ ˝??, ‹ ¥? /"˝ `?J? ˙ '???
¤??·?C ?*ł" N´ x??? ?"t?? ¢ u? '˝

# విషసంస్కృతి విస్తరిస్తే విలయమే

**పండుగలన్నీ శుభప్రదంగా, మంగళప్రదంగా జరిగేలా చూడాలి. ఈ విష సంస్కృతికి బీజాలు వేసేందుకు, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని విస్తరించుకొనేందుకు ఈ పండుగలు ఉపయోగించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు స్వచ్ఛందసంస్థలు పట్టించుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ విష వలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చివరిగా ఒక్కమాట. వృద్ధాప్యంలో తల్లిదండ్రులపట్ల గౌరవమర్యాదలతో వ్యవహరించేది, పిల్లలకు వారిచ్చిన ఆస్తిపాస్తులు కాదు. వారు నేర్పిన సభ్యతా సంస్కారాలు. ప్రజల భాగస్వామ్యంతోనే సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ ఏకైక మార్గం.**

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణా జ్ఞానం ఈ చదువులతోపాటు పెంపొందాలి. అందుకు విద్యాబోధనే కాదు, పరిసరాలు కూడా ఎంతో దోహదపడతాయి. గతంలో రాజులు తమ కుమారులను విద్యాబోధన కోసం ఆశ్రమాలకు పంపించేవారు. ఇతర విద్యార్థులతోపాటు కలిసిమెలిసి చదువుకుని సాధ్యమైనంత వరకూ తాము రాచబిడ్డలమనే రాజరిక ప్రభావం వారిమీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అత్యంత ప్రతిభావంతులైన యువతీ యువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేసి దేశ విదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. అందులో సందేహంలేదు. కానీ అదే సమయంలో పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి సంప్రదాయాలకు మంగళం పాడుతుండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. జరిగిన, జరుగుతున్న పరిస్థితులను గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననిపిస్తున్నది. మొన్న వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కొందరు యువతీ యువకులు చేసిన అల్లరి అంతాఇంతా కాదు. వాహనాల పైనే దేవుడి ముందు వెర్రిగంతులు, వేసిన చిందులు, కేరింతలు వెకిలిచేష్టలతో వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతి పరాకాష్ఠకు చేరిందనే చెప్పవచ్చు. అసలు వారేంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. ఈ ఆనందకేళిలో అదుపు తప్పి స్పృహ తప్పినవారు కూడా ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా డిజె(డిస్కోజాకీ)లతో చెవులు బద్దలయ్యే శబ్దాలతో, కళ్లుచెదరే రంగురంగుల వెలుగులతో వారు చేసిన హడావిడి, హంగామా అంతా ఇంతాకాదు. కొన్నిప్రాంతాల్లో ఆస్పత్రుల్లోని రోగులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. భరించలేని శబ్దాలు గుండె రోగులకు, చెవుల సమస్యలున్న వారికి ప్రమాదమని డాక్టర్లే చెబుతున్నారు. ఎవరు ఎంత పెద్దగా శబ్దాలు చేస్తే కళ్లు మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులలో నాట్యం పేరుతో ఎంతగా కుప్పిగంతులు వేస్తే అంత గొప్ప అన్నట్లు తెగించిపోయారు. అందరూ ఇలానే చేశారని చెప్పడంలేదు. సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన వారెందరో ఉన్నారు. జంట నగరాలతోపాటు శివారు ప్రాంతాల్లో దాదాపు ఈ ఏడాది లక్షానలభైవేల వినాయక విగ్రహాలు కొలువుతీరాయి. అందులో ఈ డిజెలతో హంగామా చేస్తూ, లూజ్ పేపర్ షాట్స్ ఇష్టానుసారంగా వెదజల్లుతూ, కేరింతలు కొడుతూ అదే మన నాగరికత అని భావించి, అందులో మునిగి తేలుతున్నవారు పది, ఇరవై శాతం మంది కంటే ఎక్కవ ఉండరు. కానీ ఆ శోభాయాత్ర అంతా తమదైనట్లుగా ఈ విషసంస్కృతిని చొప్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్‌లోనే కాదు. తెలుగు రాష్ట్రాల్లో ఆమాట కొస్తే దేశవ్యాప్తంగా కూడా దాదాపు ఇదే తంతు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఇప్పుడు నగరాలను దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. జనజీవన ప్రవంతిలో

**దామెర్ల సాయిబాబ**

విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దంపట్టే కూచిపూడి భరత నాట్యం, జానపద కళలు పాశ్చాత్య నాగరికత వెల్లువలో ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. కళాసంస్కృతిని కాపాడుకోలేమోనని పిస్తున్నది. మనకు గతంలో వినాయక చవితేకాదు దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది లాంటి పండుగలన్నింటికీ కూడా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే జానపద కళలు పురాణాలతో హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు, నాటకాలు పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించుకునేవారు. ప్రతి కళారూపం మన సంస్కృతికి అద్దం పట్టడమే కాక ప్రజలకు ధర్మాధర్మ వివేచనం, ఆలోచ

## ఒక్క మాట

నలో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగాఉండేవి. తామువేసే ప్రతి అడుగులోను సంస్కృతి నాగరికతల విశిష్టతా పరిణామాలు గుబాళిస్తుండేవి. ప్రతిమాటలో సభ్యతా సంస్కారాలు తొణికిసలాడుతుండేవి. దసరా పండుగరోజున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి 'బాలురల దీవెనలు బ్రహ్మదీవెనలు ఏడాదికొకసారి చూడగా వచ్చితిని, చూసిపొమ్మనక రేపురా, మాపురా మళ్లీరమ్మనక... అల్లుండవలే కాదు అలిగి ఇమ్మడగా బంట్రోతువలే కాదు నిలచి మిమ్మడుగ, అయ్యవారికి చాలు ఐదువరహాలు, పిల్లవాండ్రకు చాలు పప్పుబెల్లాలు అంటూ రకరకాల విన్యాసాలతో అలరించేవారు. ఇక దసరా గురించి చెప్పక్కర్లేదు. ముఖ్యంగా తెలంగాణాలో అత్యంత ప్రధాన పండుగగా దాదాపు పదిరోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మ పాటలు జనజీవనాన్ని ముఖ్యంగా గ్రామీణాన్ని అద్దం పట్టేవిధంగా ఉంటాయి. ఒక్కొక్కరోజు ఒక్కోరకం పాటలు పాడుతూ ముఖ్యంగా మహిళలు ఆట పాటలతో అలరించేవారు. చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ ఎంతో ఆహ్లాదంగా గడిపేవారు. సంక్రాంతిని అతిపెద్ద పండుగగా ఆంధ్రప్రజలు నిర్వహిస్తారు. అక్కడ గొబ్బెమ్మ పాటలు, భోగిమంటలు, హరిదాసు కీర్తనలు గంగిరెద్దుల ఆటలు, పారువేటలతోపాటు ఎన్నోకళలు ప్రదర్శించేవారు. అలాంటి వాటిలో కొన్ని నేటికీ కొనసాగుతున్నా రానురాను కనుమరుగైపోతున్నాయి. ఇప్పుడు వాటి స్థానంలో డిస్కోరికార్డింగ్ డ్యాన్సులు ప్రత్యక్షం అవుతున్నాయి. ప్రజల ముందు అంగాంగ ప్రదర్శన చేస్తున్నారు. రికార్డుడాన్సుల్లో గౌరవమైన పదవుల్లో ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు కూడా తమ వయసు హోదా మరిచి స్టేజిలెక్కి తైతక్కలాడుతూ జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్నారు. పండుగలైనా, శుభ సందర్భాల్లోనే కాదు విషాద సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పుడు కూడాఇలాంటి కుప్పిగంతులు వేస్తున్నారు. పండుగల్లో మద్యం వినియోగం ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది. పాలకులు పండుగలను తమకు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు కొట్టివేయలేం. ఆ మత్తులో ఏంచేస్తున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రెండేళ్ల క్రితం చిత్తూరు జిల్లాలో జరిగిన సంఘటన ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తోంది. ఆగ్రామంలో జాతర సందర్భంగా అమ్మవారికి ఒక పొట్టేలును బలిచ్చేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఆమేరకు పొట్టేలును తీసుకొచ్చి అమ్మవారి ముందు నిలబెట్టారు. పొట్టేలు నరికే మనిషి పూర్తిమైకంలో తాను ఎవరిని నరు కుతున్నాడో తెలియని పరిస్థితిలో పొట్టేలుకు బదులు ఆ పొట్టేలును పట్టుకున్న యువకుడి తల నరికేసాడు. ప్రభుత్వపరంగా కూడా మన సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడేందుకు ఇందుకు అవసరమైన మేరకు కృషి జరగడం లేదని చెప్పవచ్చు. గతఏడాది ఆంధ్రప్రదేశ్‌లో మరో అడుగు ముందుకేసి క్యాసినో సంస్కృతికి శ్రీకారంచుట్టారు. కోట్లాది రూపాయల వ్యాపారం జరిగింది. ఈ సంస్కృతి గతంలో మగవారికే పరిమితం అయింది. క్రమేణా యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించేవిషయం. మధ్య తరగతికి చెందిన యువతీ యువకులు ఏదో ఒక విధంగా క్లబ్బుల్లో, పబ్బుల్లో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు. ఇందులో మాదక ద్రవ్యాలు చొప్పించడంతో యువత బలైపోతున్నది. ఇదొక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అసలు మన సంస్కృతి సాంప్రదాయాలను వివరించే కార్యక్రమాలు జరగడంలేదనే చెప్పవచ్చు. మమ్మీ డాడీ చదువులుంటే ఉండనీయండి. వాటితోపాటుమన సంస్కృతి సాంప్రదాయం తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచే పిల్లలు తెలుసుకునేలా విధానాల్లో మార్పు తేవాలి. దశాబ్దాల తరబడి శ్రమించి వడబోసి రచించి, జాతికి అందించిన వేమన, సుమతి, దాశరథిలాంటి నీతి శతకాలకు బోధనలో కాస్త చోటు కల్పించాలి. అలాగే సైబర్ కేఫ్, పబ్బులు, నీలిచిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి. ముందుగా చెవులు భరించలేని విధంగా శబ్దకాలుష్యాన్ని పరాకాష్ఠకు చేరుస్తూ ప్రజారోగ్యానికి చేటు తెస్తున్న డిజెలను నిషేధించాలి. పండుగలన్నీ శుభప్రదంగా, మంగళప్రదంగా జరిగేలా చూడాలి. ఈ విష సంస్కృతికి బీజాలు వేసేందుకు, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని విస్తరించుకొనేందుకు ఈ పండుగలను ఉపయోగించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు స్వచ్ఛందసంస్థలు పట్టించుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ విష వలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చివరిగా ఒక్కమాట. వృద్ధాప్యంలో తల్లిదండ్రులపట్ల గౌరవమర్యాదలతో వ్యవహరించేది పిల్లలకు వారిచ్చిన ఆస్తిపాస్తులుకాదు. వారు నేర్పిన సభ్యతా సంస్కారాలు. ప్రజల భాగస్వామ్యంతోనే సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ ఏకైక మార్గం.

# నూతన విద్యావిధానం ఒక ఆశాకిరణం

ఇటీవల ప్రకటించిన నూతన జాతీయ విద్యావిధానం మూడున్నర దశాబ్దాలుగా నిస్తేజంగా ఉన్న విద్యావ్యవస్థకు సరికొత్త జవసత్వాలు నింపడమే కాకుండా ఆ విద్యావ్యవస్థను ఒక చోదకశక్తిగా మార్చింది. అన్నిరాష్ట్రాల అభిప్రాయాలతోపాటు లక్షలమంది అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రకూర్పుతో సమూలమార్పుకు శ్రీకారం చుట్టింది. స్వాతంత్ర్యానంతరం 1968లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మొట్టమొదటి జాతీయ విద్యావిధానానికి శ్రీకారం చుట్టింది. ఆ తర్వాత రాజీవ్ గాంధీ హయాంలో 1986లో రెండవ విద్యావిధానం ప్రవేశపెట్టబడింది. తర్వాత వచ్చిన ప్రధాని పి.వి నరసింహారావు కొద్దిమార్పులతో అదే విద్యావిధానాన్ని కొనసాగించారు. 2014లో కేంద్రంలో ఏర్పడ్డ జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు 2017మే 27న టిఎస్ఆర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నూతన విద్యావిధానం రూపకల్పనకు ఓ కమిటీ ఏర్పరిచారు. కొనసాగింపుగా 2019 మే 31న ఇస్రో చైర్మన్‌గా పనిచేసిన కస్తూరిరంగన్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగారు. అందరి అభిప్రాయాలతో నూతన విద్యావిధానం 2020గా ఆవిష్కృతమైంది. నూతన జాతీయ విద్యా

**భాస్కర్ యలకంటి**


విధానం మారుతున్న కాలానుగుణంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఉదయిస్తున్న ఎన్నోప్రశ్నలకు విసురుతున్న ఎన్నో సవాళ్లకు సమాధానంగా మారింది. సంపూర్ణ మూర్తిమత్వవికాసానికి, చైనత్య పూరితవిజ్ఞాన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. పాఠ్యప్రణాళిక భారాన్నితగ్గిస్తూ నైతిక విలువల్ని పెంపొందిస్తూ శాస్త్రీయ విలువల పునాదులమీద మానవీయ కోణాన్నిస్పృశి స్తూ రాజ్యాంగబద్ధంగా సాగుతూ పర్యావరణం వైపు అడు గులువేస్తూ సమతూకంగా ఎన్‌పిఈ రూపొందించబడింది. కాలా నుగుణంగా వస్తున్నమార్పుల్ని ఆకళింపు చేసుకొనిఅవసరాలకు అనుగుణంగా పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుట్టింది. గతంలోఉన్న విధానానికి స్వస్తిపలికి నూతన విధానానికినాంది పలికింది. త్రిభాషా సూత్రాన్ని అమలు పరుస్తూనే ప్రాథమిక విద్యను మాతృభాషలోనే కొనసాగించాలని సూచించింది. దీన్ని విద్యావేత్తలు, మనోవిజ్ఞానవేత్తలు సైతం స్వాగతిస్తున్నారు. ఈ స్థాయిలో కొత్తవిషయాలను అట్టేపట్టేసే శక్తిసామర్థ్యాలు పిల్లల్లో ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండామాతృభాషలో బోధన సాగించడంవల్ల పిల్లల్లో దాగిన సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, భావోద్వేగాల ప్రకటన, వ్యూహాత్మక ఆలోచనలు, సమస్యా పూరణత మొదలైనవి మెరుగ్గా చురుగ్గా ఉంటాయి. తద్వారా మానసిక పురోగతి సాధ్యమై ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెంపొందించబడును. అంతేకాకప్రాంతీయసాహిత్యం, ప్రాంతీయ ఆచారాలు, సంప్రదాయాలపట్ల అభిమానం పెరుగుతుంది. ఆరవ తరగతి నుండే వృత్తివిద్యా కోర్సు ప్రవేశపెట్టడం శుభపరిణామం. కోడింగ్, ప్రాసెసింగ్, ఫాషన్ డిజైనింగ్ మొదలగునవి అమలుపరుస్తున్నందున సృజనాత్మక శక్తులు బయటపడి ఆత్మస్థైర్యం పెంపొందించబడి సమగ్ర వికాసానికి దారి తీస్తుంది. జాతీయస్థాయిలో ఏకీకృతసిలబస్‌తో కూడిన విద్యావిధానం రూపొందించడంవల్ల ఆర్థిక అసమానతలతోకూడిన సమాజంలో ఏర్పడ్డఅంతరాలను కొంతవరకు పూడ్చేప్రయత్నం జరిగింది. నూతన జాతీయ విద్యావిధానం ఆలోపాన్ని సవరించింది. ప్రపంచస్థాయి పోటీనితట్టుకొనే విధంగా ఉన్నత విద్యలో విద్యాప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిని అందుకునే ప్రయత్నం జరిగింది. నూతన జాతీయ విద్యావిధానం ఆశయాలు, ఉద్దేశ్యాలు, చాలా చకచకగా ఉన్ననూ వాటిని అమలు

# యుద్ధాలు శాంతి స్థాపనకు అవరోధాలు

ఎక్కడైతే శాంతి సుస్థిరతలకు భంగం వాటిల్లుతుందో అక్కడ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటివరకు జరిగిన యుద్ధాలు, వర్తమానంలో పలుదేశాల మధ్య జరుగుతున్న సంఘర్షణలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. విజ్ఞానం పెరిగినా అజ్ఞానం వెర్రితలలు వేస్తూ యుద్ధా లకు పురిగొల్పుతున్నది. ఇతర దేశాలకు చెందిన భూభాగా లను ఆక్రమించాలనే ఆశతో ఆధిపత్య జాఢ్యంతో జరుగు తున్న సంఘటనలు ప్రపంచ ప్రజలను అశాంతికి గురిచేసి, వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. అశాంతి, అల జడులతో, యుద్ధాలతో ప్రజల ఆర్థిక స్థితిగతులు తిరగబ డుతున్నాయి. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇప్పటికీ ప్రజలు జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అవినీతి వంటి అంశా లు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా సామ్రాజ్య విస్తరణ కోసం వివిధ దేశాల మధ్య జరిగే యుద్ధాల వలన ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకున్నామన్న అహంకారం తప్ప యుద్ధాల వలన సాధించేదేమీ ఉండదన్న సత్యం బోధపడేదెప్పుడు? స్వాతంత్ర్యానంతరం కూడా చైనా, పాకిస్థాన్ దేశాలతో భారతదేశం అనేక ఇబ్బందులకు గురికావడం చూస్తున్నాం. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా గల ప్రజాస్వామ్య దేశం. అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన అత్యంత బాధ్యతాయుతమైన దేశం. ప్రపంచ దేశాలతో విస్తృతమైన వాణిజ్య సంబంధాలు కలిగి, ఐదవ బలమైన ఆర్థికవ్యవస్థగా అవతరించిన భారత దేశానికి ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల నేర్పు, ఓర్పు ఉన్నాయి. అందుకే రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించడానికి భారత్ మధ్యవర్తిత్వం వహించాలని కొన్ని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా దేశాలతో ఈ విషయమై భారత్ సంప్రదింపులు జరిపింది. త్వరలోనే రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగతున్న యుద్ధానికి చరమ గీతం పలికే సూచనలు అగుపిస్తున్నాయి. ఇదే గనుక జరి గితే అంతర్జాతీయంగా భారత్‌కు ఘన విజయం దక్కినట్లుగానే భావించవచ్చు. భవిష్యత్తులో భారత్ ప్రపంచంలో శాంతి స్థాపన విషయంలో కీలక భూమిక పోషించే అవకాశముం ది. భారత్ ప్రాధాన్యత పెరుగుతున్నా, ప్రపంచంలోని శక్తి వంతమైన దేశాల్లో

**సుంకవల్లి సత్తిరాజు**

ఒకటిగా అవతరించినా, భారత్‌కు భద్రతా మండలిలో చోటు దక్కకపోవడం హాస్యాస్పదం. ఇది ఐక్యరాజ్యసమితి అస్థిత్వానికే ప్రశ్నార్థకం. ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ సమయంలో కేవలం 51దేశాలకే సభ్య త్వముండేది. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల సంఖ్య 193కు చేరింది. ఐక్యరాజ్య సమితికి చెందిన భద్రతా మండలిలో 15సభ్యదేశాలుండగా వీటిలో అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, యు.కెలు శాశ్వత సభ్యదేశాలుగా వీటో అధికారం చెలాయిస్తున్నాయి. భద్రతా మండలి నిర్ణయాలను తిరస్కరించే అధికారం వీటో దేశాల ప్రత్యేకత. బలమున్న వాడిదే రాజ్యమన్న సూత్రం ప్రపంచానికి చాటి చెబుతున్న వీటోదేశాల వైఖరి ఏనాటికీ సాధ్యపడదు. అగ్రరాజ్యాలు ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన నిర్ణయాల



తో ప్రపంచాన్ని శాసించడం వలన ఉత్పన్నమవుతున్న సమస్యలను చూ స్తున్నాం. భారత్‌కు ఒక నీతి, ఇతర దేశాలకు మరొక నీతిగా ఐక్యరాజ్య సమితి నిర్ణయాలుంటున్నాయి. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించినా పట్టించుకోని ఐక్యరాజ్యసమితి అగ్రరాజ్యాలు అహంకార మదంతో చేసే యుద్ధాలను ఆపగలదా? ఆ దేశాలపై ఆంక్షలు విధించే ధైర్యముందా? భారత్ లాంటి దేశాలపై పొరుగు దేశాలు పాల్పడుతున్న అరాచకాన్ని నిలువరించడం ఐక్యరాజ్యసమితికి సాధ్యంకానప్పుడు ఇక ఆసంస్థ మనుగడ అవసరమా? ప్రపంచం ప్రస్తుతం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది. ఆర్థిక మాంద్యంతో అల్లకల్లోలంగా మారింది. గత రెండున్నర సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం భీకరంగా కొనసాగుతున్నది. ఈయుద్ధం వలన ఇరు దేశాలు ఆర్థికం గా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ప్రపంచాన్ని తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయి. ఇదే ధోరణితో ప్రపంచంలో ని మరికొన్ని దేశాలు తమ అహంకార ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. చైనా కూడా తన సామ్రాజ్యవాద వైఖరిని కొనసాగిస్తున్నది. భారత భూభాగాలపై డ్రాగన్ కన్ను పడింది. ఇందుకు పాక్‌వత్తాసు పలుకుతూ భారత ఉపఖండంలో అశాంతికి పురిగొల్పుతున్నది. అన్నీతెలిసి ఐక్యరాజ్య సమితి చేష్టలుడిగి చోద్యం చూస్తున్నది. అహంకారంతో, యుద్ధకాంక్షతో, ఆయుధ బలంతో, సైనిక బలగంతో కళ్లు నెత్తికెక్కి అమాయక ప్రజలను మృత్యుతీరాలకు చేరుస్తూ, మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న ఈ దేశాలపై ఐరాస ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రపంచంలో శాంతి స్థాపనకు కృషి చేయడమే ధ్యేయంగా ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడిన అతిపెద్ద అంతర్జాతీయ సంస్థ ఇలా నిస్తేజంగా మారడం, అగ్రరాజ్యాల కనుసన్నల్లో పనిచేయడం, అన్ని దేశాలకు సమాన న్యాయం వర్తింపచేయడంలో ఘోరవైఫల్యం చెందడం చూస్తున్నాం. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగాఎన్నికైన హసీనా ప్రభుత్వాన్ని కూల్చినప్పుడు ప్రపంచ దేశాలనుశాసిస్తున్న పెద్దరికం ఎక్కడికిపోయింది? ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్నదాడుల్లో అమాయకుల రక్తంఏరులై ప్రవహిస్తున్నప్పుడు మానవత్వంనిదురబోతున్నదా? గాజాలో జరుగుతున్న ఘోరకలిని ఆపడానికి అంతర్జాతీయ సంస్థలు ప్రయత్నిస్తున్నాయా? అగ్రరాజ్యాలు చలిస్తున్నాయా? దురదృష్టవశాత్తూ నేటి ప్రపంచంలో హిత వచనాలు వినే ఓపికలేదు. విధ్వంసమే హీరోయిజంగా చెలామణి కావడం విడ్డూరం. 'వినాశకాలే విపరీత బుద్ధి' అంటే ఇదేనేమో. ప్రస్తుత ప్రపంచపోకడలు అత్యంత ప్రమాదకరంగా తయారైనాయి. ఇరాన్- ఇజ్రాయిల్ మధ్య సంఘర్షణలు, ఇజ్రాయిల్‌పై హమాస్ దాడులు, గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఎదురుదాడులు ప్రపంచాన్ని యుద్ధంవైపు సన్నద్ధం చేస్తున్నట్టు భావించవలసి వస్తున్నది. ప్రస్తుత ప్రపంచంలో యుద్ధోన్మాద ఘంటికలు మోగుతున్నాయి. అయినప్పటికీ అగ్రరాజ్యాలు, ఐక్యరాజ్య సమితి తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించడం అవసరం. శాంతియుత ప్రయోజనాల కోసమే అణుసాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలనేలక్ష్యాన్ని మరువని ఏకైక దేశం భారత్. అన్ని దేశాలు భారత దేశం మాదిరిగా శాంతిసహనంతో మెలగాలి. ప్రపంచ శాంతికోసం ఐక్యరాజ్యసమితి ప్రతియేటా సెప్టెంబరు 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా ప్రకటించిపాటిస్తున్న నేపథ్యంలో అన్ని దేశాలు యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచంలో

## ఎన్‌సిసిలో పివిపిసిద్దార్థ విద్యార్థినికి స్వర్ణపతకం

**పెనమలూరు సెప్టెంబరు20 ప్రభాతవార్త :** విజయానికి ఎనలేనికృషి అవసరమని పట్టుదల అకుంఠితదీక్షతో ప్రయత్నిస్తే విజయం వరిస్తుందని లెఫ్టినెంట్‌జనరల్ గరీబ్‌పాల్‌సింగ్ అన్నారు.ప్రసాద్ వి పొట్లూరి సిద్దార్థ ఇంజనీరింగు కళాశాలలో కంప్యూటర్‌సైన్స్ విభాగంలో ఆఖరిసంవత్సరం విద్యనభ్యసిస్తూ ఎన్‌సిసిపై ఆసక్తితో ఎన్‌సిసి సి సర్టిఫికెట్ శిక్షణ తీసుకుంటున్న ఐ.సాహితీ ఇండియా స్థాయిలో జరిగిన అఖిల భారత తలసైనిక్ క్యాంపులో హెల్త్ మరియు హైజీన్ విభాగంలో బంగారుపతకాన్ని సాధించింది. అన్నిరాష్ట్రాలనుండి ఎన్‌సిసి క్యాడెట్‌లు ఈ విభాగంలో పోటీపడగా విజయవాడకు చెందిన సాహితీ బంగారుపతకాన్ని గెలుచుకోవడంతో కళాశాల ప్రిన్సిపల్ శివాజీబాబు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వతేదీన న్యూఢిల్లీలో జరిగిన తలసైనిక్‌క్యాంపులో బంగారుపతకాన్ని బహూకరించారని తెలిపారు. ఎన్‌సిసి ఆఫీసర్ డా.లెఫ్టనెంట్ దాదుర్యనాయక్,కమాండింగ్ ఆఫీసర్ తన్వర్ మరియు అధ్యాపకబృందం అభినందించారు.



## ప్రజా సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం

### -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**కంచికచర్ల సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజల సంక్షేమ అభివృద్ధి ఎన్డీఏ కూటమి లక్ష్యమని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదెల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు నందిగామ నియోజకవర్గం కంచికచర్ల మండల పరిధిలోని బత్తినపాడు గ్రామం నందు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రభుత్వ అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భాగంగా తొలుత గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి ఇంటింటికి తిరిగి 100 రోజులలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిక ప్రజాసంక్షేమం కార్యక్రమాల గురించి ఆయా కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ప్రతి ఇంటి వద్దా, ఇది మంచి ప్రభుత్వం అనే స్టిక్కర్లను ఎమ్మెల్యే సౌమ్య అంటించడం జరిగినది అనంతరం జరిగిన సభ కార్యక్రమంలో శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఏర్పడి నేటికి వంద రోజులు పూర్తి అయినదని ఈ 100 రోజులలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదెల పవన్



కల్యాణ్ ఈ వంద రోజుల ప్రభుత్వ పాలనతో ఎన్నో ప్రజా సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలు చేపట్టడమే కాక నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ పోస్టుల కోసం మెగాడీఎస్సీ చేపట్టి వారికి అండగా నిలబడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరిపాలించిన జగన్మోహన్‌రెడ్డి సంవత్సరానికి 250/-రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాలు పెన్షన్లు పెంచి రాష్ట్ర ప్రజలను పచ్చిగా మోసం చేశారని ఆమె ఆరోపించారు. అదే మన నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టడంతోనే పలు రకాల పెన్షన్ దారులకు 1000/- రూపాయలు చొప్పున ఏకదాటిగాపెంచి ఫస్ట్ తారీకు రోజే ఉద్యోగస్తులతో పాటు పలు పెన్షన్లు ఇంటి వద్దకే అందించిన మహా నాయకుడు మన చంద్రబాబు నాయుడు ఒక్కరే అని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనున్న నిరుపేదలు కడుపునిండా పట్టెడను పెట్టేందుకు కేవలం ఐదు రూపాయలు తోనే అన్నా క్యాంటీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలను నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం జరిగిందన్నారు. రైతన్నలకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం నిలిచిందన్నారు. అలాగే గతంలో రాష్ట్రాన్ని ఉన్న పంచాయతీలను ప్రభుత్వ నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తే, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నేడు రాష్ట్రంలో ఉన్న పంచాయతీలను నిర్వీర్యం చేయకూడదనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పంచాయతకు 400 కోట్ల రూపాయలను తన సొంత నిధులు వెచ్చించి రాష్ట్రంలో ఉన్న 400 పంచాయతీలకు ఒక్కొక్క పంచాయతీకి ఒక లక్ష రూపాయల చొప్పున పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం అభినందనీయులు అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సర్పంచ్ సంతోష్ రావు తాహసీల్దార్ జాహ్నవి ఎంపీడీవో దీప్తి ఈవో పి ఆర్ డి శ్రీనివాస్ సి ఐ చవాన్ మాదాసు సురేష్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు చలంకూరి మోహన్రావు మాజీ ఎంపీటిసి సభ్యురాలు మాదాసు కాంతమ్మ కామా జయరాజు జనసేన నాయకులు నాయని సతీష్ దేవిరెడ్డి శ్రీనివాసరావు తోట ఓంకార్ గొర్రెముచ్చు రాజు కామా వీర్రాజు గొర్రెముచ్చు జోజి అన్ని ప్రభుత్వశాఖ అధికారులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి దేవినేని వెంకటరమణ జయంతి వేడుకలు

**కంచికచర్ల సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ద్వి రాష్ట్రాల మాజీ మంత్రి స్వర్గీయ దేవినేని వెంకటరమణ 68వ జయంతిని పురస్కరించుకొని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటిబాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి శుక్రవారం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి కార్యక్రమంలో భాగంగా కోగంటిబాబు మాట్లాడుతూ నందిగామ



నియోజకవర్గానికి త్రాగు సాగు నీరు అందించిన ఘనత స్వర్గీయ రమణా అన్నకే దక్కిందిని అందుకే స్వర్గీయ రమణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మిగిలిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గుత్త రత్నం టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు సభ్యులు గుత్త ఓంకార్ నంబూరు నాగేశ్వరరావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాయిని సతీష్ తోట ఓంకార్, నల్లనాగుల అరుణ రొంపిచర్ల శ్యాము షేక్ జానీ, బాణావత్ సైదులు కేబుల్ ప్రసాదు గుత్తరమేశ్ వేమ కిషోర్, దాసరి రాము గ్రంధి దుర్గారావు,, వాసు బర్రె కోగంటి నాని, నంబూరు దుర్గారావు, పటన్ బాజికాన్ ఓర్సు రాజేష్ నాదెండ్ల కృష్ణ కొండూరు శరత్ జల్ది వెల్సన్ ప్రతీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్-30 విస్తరణ పనులు వెంటనే పూర్తిచేయాలి

### -సిపిఎం పార్టీ ఆందోళనలు

**ఎ కొండూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం జగదత్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో జాతీయ రహదారి విస్తరణ పనులు గత 10 సంవత్సరాల నుండి ఎన్‌హెచ్ అధికారుల (విజయవాడ) పూర్తి చేయకుండా మీనమేషాలు లెక్కిస్తున్నారని అధికారుల చర్యలకు నిరసనగా శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు. ఈ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో గత 10ఏళ్లుగా తీవ్ర జాప్యంతో జాతీయ రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతూ నరక కూపంగా మారిందని ఇకనైనా ఈ జాతీయ రహదారి విస్తరణ బాధితులకు వెంటనే నష్టపరిహారం పూర్తి చేసి ప్రమాదాలు జరక్కుండా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, మండల నాయకుడు పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, పంబి వెంకటేశ్వరరావు, టి.లక్ష్మయ్య, పి.ముత్తయ్య, మరీదు నారాయణ పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# విజయవాడ వార్త

## ప్రజలు ఆహ్లాదంగా గడిపే ప్రదేశాల్లో శానిటేషన్ డ్రైవ్

### మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 2 వరకు జరుపుకుంటున్న స్వచ్ఛత హి సేవలో బాగంగా ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే ప్రదేశాల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామన్నారు. శుక్రవారం ఆయన స్వచ్ఛత హీ సేవలో భాగంగా ప్రజలను ఆహ్లాదపర్చే రాజీవ్ గాంధీ పార్క్,రివర్ ఫ్రంట్ ప్లాజాలో శానిటేషన్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ పార్క్,రివర్ ఫ్రంట్ ప్లాజా,స్క్రాప్ పార్కులలో నగర పౌరుల సహకారంతో పార్కులను పరిశుభ్రపరుస్తూ,ప్రజలకు మరింత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. అంతేకాక సింగ్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ అంశంపై ప్రజలకు అవగాహన కల్పించేలా పాఠశాల విద్యార్థులు,కళాశాల విద్యార్థులు,నగర పౌరులు ర్యాలీలో పాల్గొని ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించి,వారికి అవగాహన కల్పించే దిశగా ర్యాలీ నిర్వహించారన్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం గాంధీజీ మహిళా కళాశాల,బీసెంట్ రోడ్,కృష్ణవేణి రోడ్లలో విద్యార్థినీ,విద్యార్థులు,గనర పౌరులు ర్యాలీని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.బీసెంట్ రోడ్‌లో జరిగిన ర్యాలీని టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్)కెవి సత్యవతి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,శానిటరీ సూపర్‌వైజర్లు, ఇనస్పెక్టర్లు,సెక్రటరీలు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమీషనర్ ధ్యానచంద్ర

## అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి


### మునిసిపల్ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్: కంట్రోల్ రూంలో అన్న క్యాంటీన్ల నిర్వహణ పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 11 అన్న క్యాంటీన్లకు ప్రతి ఒక్క అన్న క్యాంటీన్‌కి ఒక స్పెషల్ ఆఫీసరుగా ఉన్న ఆఫీసర్లతో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి అన్న క్యాంటీన్లో ఆహారంలో నాణ్యత,పారిశుద్ధ్య నిర్వహణ,త్రాగునీటి సరఫరా,ఫుడ్ టోకెన్ల వివరాలు, మరుగుదొడ్ల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షా సమావేశంలో చర్చించారు. ప్రతి అన్న క్యాంటీన్లో స్పెషల్ ఆఫీసర్ గమనించిన సమస్యలపై వెంటనే తగు చర్యలు తీసుకునేటట్లు ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే ఆ సమస్యను పరిష్కరించేలా ఈ సమావేశంలో చర్చించారు. అన్న క్యాంటీన్లో ఏ సమస్య వచ్చినా వెంటనే 15 నిముషాలలో ఆ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## సభ్యత్వ నమోదును త్వరత్వరగా చేపట్టండి

నందిగామ సెప్టెంబరు 20 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, సభ్యత్వ నమోదు కో ఇన్చార్జి పోరుగింటి



నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు మాదల రమేష్ నియోజకవర్గ కన్వీనర్ సీతారామయ్య జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లఅబ్బాయి నందిగామ నియోజకవర్గ బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విచ్చేసి స్థానిక నియోజకవర్గ నాయకులను కలిసి పర్యవేక్షించి సభ్యత్వ నమోదు సంఖ్య పెరగటానికి పలు సూచనలు సలహాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం హర్షణీయం

**నందిగామ సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** బీసీలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రానికి సిఫార్సు చేస్తూ బుధవారం కేబినెట్‌లో తీర్మానం చేయడం పట్ల సీఎం చంద్రబాబుకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం నందిగామ పట్టణం కాకానీ నగర్ కార్యాలయంలో కూటమి నేతలతో కలసి సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ బిసిలకు టిడిపితోనే మేలు కలుగుతోందన్న విషయం మరోసారి రుజువైందన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పాటులో బిసి,ఎస్‌సి,ఎస్‌టి, మైనార్టీలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు మొదటి నుంచి అండగా వున్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు తేవడానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి వుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అమలైన ఎన్టీఆర్ విదేశీవిద్య, విద్యోన్నతి పథకాలను పునరుద్ధరించాలని కూడా సీఎం చంద్రబాబు అధికారుల్ని ఆదేశించారన్నారు. ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీలు లబ్దిదారులుగా ఉన్న పథకాల నిబంధనల్లో మార్పులు చేయాలని, ఎక్కువ మందికి లబ్ధి కలిగేలా నిబంధనలు సవరించాలని ఆయన చెప్పారని గుర్తు చేశారు. 26 జిల్లాలకు సంబంధించి ప్రతి జిల్లా కేంద్రంలో బీసీ పవన్ నిర్మాణాలు చేపట్టాలని దానికి సంబంధించిన చర్యలు తీసుకోవాలని కూడా సీఎం సూచించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులతో పాటు స్థానిక కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు వ్యర్థాలలో

**పెనమలూరు సెప్టెంబరు20 ప్రభాతవార్త :** విఘ్నాలను తొలగించి సంతోషంతో నింపే ఆదిపూజార్హుడు లంబోదరుడు వ్యర్థాలలో కనిపించడం చూపరులను కలచివేస్తుంది.పెనమలూరు మండలం పప్పులమిల్లు సెంటర్ జన్మభూమివంతెనవద్ద వినాయకవిగ్రహం వ్యర్థాలలో కూరుకుపోయి కనిపించింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలోత్రొక్కి, చట్టాలను ఉల్లంఘించి ఎక్కడపడితేఅక్కడ వినాయకుని విగ్రహాలను నిమజ్జనం పేరుతో పారవేస్తున్నారు. అప్పటివరకు మూషికవాహనునికి ప్రత్యేకపూజలు ఆచరించి సమస్త రుచిగల పదార్థాలను సమర్పించి పూలను,పండ్లను ఫలహారాలుగా ఇచ్చి అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువచ్చి క్రుళ్ళిపోయిన చెత్తలో విగ్రహాలను పారవేసి ఉత్సవాన్ని ఘనంగా చేసామని చేతులు దులుపేసు కుంటున్నారు.పోలీసువారి హెచ్చరికలను ఖాతరు చేయక డీజేలు,ఊరేగింపులలో ఏరులైపారుతున్న మద్యం,నిమజ్జనానికి విచ్చేసే జనసందోహం బట్టి పోలీసులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని అర్థమౌతుంది. ప్రభుత్వం వినాయక నిమజ్జన విషయంలో కఠినచర్యలు తీసుకునేలా చూడాలని పోలీసులను హెచ్చరించాలని నీరున్న ప్రదేశంలోనే నిమజ్జనం జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## శాంసంగ్‌నుండి బిగ్‌టివి ఫెస్టివల్

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** ఈ పండుగ సీజన్‌ను తమ బిగ్‌టివి ఫెస్టివల్ ప్రమోషన్తో ఆనందంగా మార్చడానికి తాము సిద్దంగా వున్నామని శాంసంగ్ ప్రతినిధులు ప్రకటించారు. నియోక్యూఎల్‌ఇడి 8కె, నియో క్యూఎల్‌ఇడి 4కె, ఓఎల్‌ఇడి, క్రిస్టల్ 4కె యుహెచ్‌డి టివిల వంటి ప్రీమియం ఏఐ ఆధారిత పెద్ద స్క్రీన్ టెలివిజన్‌లపై సాటిలేని డీల్స్‌తో, పరిమిత ఆఫర్లను ఈనెల 14 నుండి నవంబర్ 10 వరకు ఉత్తేజకరమైన ఉచితాలు, క్యాష్‌బ్యాక్, మూడు సంవత్సరాల వారంటి, ప్రత్యేక ఇఎంఐ ఆఫర్లు అందిస్తామన్నారు.

## జైపూర్ రగ్స్ రగ్ ఉత్సవ్ 2024 ప్రారంభం

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** చేతితో తయారుచేసిన రగ్గుల తయారీలో జైపూర్ రగ్స్ ప్రపంచంలోనే అతిపెద్దదని, రగ్‌ఉత్సవ్ 2024తో మళ్లీ మీ ముందుకు వస్తున్నట్లు జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌదరి ప్రకటించారు. ఢిల్లీ, ముంబై, పూనే, జైపూర్, బెంగుళూరు, చెన్నై, అహ్మదాబాద్, సూరత్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో వున్నాయని, చేతితో తయారు చేసిన తివాచీలు, రగ్గులు ఈ ఉత్సవంలో వుంటాయని, ఇది గ్రామీణ భారతీయ హస్తకళాకారుల కళాత్మకతకు ఒక వేదిక అన్నారు.

## పెరుగుతున్న ఎండోమెట్రియాల్ క్యాన్సర్ పట్ల అప్రమత్తం

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** అత్యంత సాధారణ స్త్రీ జననేంద్రియ క్యాన్సర్లలో ఒకటైన ఎండోమెట్రియల్ (గర్భాశయ) క్యాన్సర్ ఆంధ్రప్రదేశ్‌లో గణనీయంగా పెరుగుతోందని, విజయవాడలోని మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ప్రముఖ సర్జికల్ అంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డా ధరేంద్ర కుమార్ వి ప్రకటించారు. ప్రపంచ గైనకాలజిక్ అంకాలజి దినోత్సవం సందర్భంగా ఆయన ఈ విషయం వెల్లడించారు. తొలిదశలోనే రోగనిర్ధారణ చేస్తే మంచిదని, ఆలస్యమైతే తీవ్ర పరిణామాలకు దారితీస్తుందన్నారు. రోబోటిక్ సహాయక శస్త్రచికిత్స వంటి అధునాతన చికిత్సా పద్ధతులను మెరుగ్గాస్వీకరించాలన్నారు.

## బీసీలకు 33 శాతం రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేసిన అల్లాడి కోటేశ్వరరావు

**కంచికచర్ల సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** చట్టసభలలో వెనుకబడిన కులాలకు 33% రిజర్వేషన్ కల్పించాలని మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అల్లాడి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా చంద్రబాబు నాయుడ బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో బీసీలకు చట్టసభలలో 33% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి నివేదించినందుకు కృతజ్ఞతదలు తెలుపుతున్నానని కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి బీసీలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలను విజ్ఞప్తి చేశారు. అందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన తెదేపా నాయకులు

**నందిగామ సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ప్రపంచంలోనే తిరుమల తిరుపతి దేవస్థానానికిక ప్రత్యేక గుర్తింపు ఉంది అంతేకాకుండా తిరుపతి లడ్డు అంటేనే ఎంతో పవిత్రమైనది అలాంటి లడ్డూని అపవిత్రం చేసి హిందువుల మనోభావాలను దెబ్బతినుటకు కారణమైన ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



దిష్టిబొమ్మన తెలుగుదేశం పార్టీ నాయకులు రైతు పేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట శుక్రవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు చెప్పులతో కొట్టి తమ నిరసన లను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల శ్రీనివాసరావు సజ్జ అజయ్ కొండూరు వెంకటరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న ఆర్టీసీ బస్సు పాసులు అందజేత

**నందిగామ సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** నందిగామ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జగ్గయ్యపేట డిపో మేనేజర్ ఎం రఘురాం ఆధ్వర్యంలో నందిగామ నియోజకవర్గ లోని విభిన్న ప్రతిభావంతులు/దివ్యాంగులు/కు బస్సుపాసులు అందజేస్తున్నట్లు నందిగామ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ గాంధీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని గాంధీ తెలిపారు.

## ఎల్ఐసి ఎంఎఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్ విడుదల

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** భారతదేశంలో పురాతన ఫండ్ హౌస్‌ల్లో ఒకటైన ఎల్ఐసి మ్యూచ్‌వల్‌ఫండ్, తయారీ థీమ్‌ను అనుసరించి ఓపెన్ ఎండ్ ఈక్విటీ స్కీం అయిన ఎల్ఐసి ఎంఎఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫండ్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. స్కీం యొక్క ఎస్ఎఫ్ఓ ఈనెల 20 నుండి సబ్‌స్క్రిప్షన్ కోసం తెరుస్తామన్నారు. అక్టోబర్ 4 వరకు తెరిచివుంటుందన్నారు. స్కీంకింద అక్టోబర్ 11న కేటాయిస్తామనా న్నరు. ఈ పథకాన్ని యోగేష్‌పటేల్, మహేష్‌బింద్రే నిర్వహిస్తారన్నారు. ఈ పథకం నిఫ్టి ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ ఇండెక్స్ (టోటల్ రిటర్న్ ఇండెక్స్) కి బెంచ్‌మార్క్ చేయబడుతుంది.

## సోనీ నుండి డబ్ల్యుఎఫ్ సి510 వైర్‌లెస్ ఇయర్‌బడ్స్

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** కాంపాక్ట్ డిజైన్‌లోని సోనీయొక్క ప్రఖ్యాత నాణ్యమైన ధ్వనిని అందిస్తూ, డబ్ల్యుఎఫ్ సి510ట్రూలీ వైర్‌లెస్ ఇయర్‌బడ్లను విడుదల చేసినట్లు సోని ఇండియా ప్రతినిధులు ప్రకటించారు. సరసమైన ధరలతో మెరుగైన ఫీచర్లతో శక్తివంతమైన బ్యాటరీ జీవితాన్ని, సౌకర్యవంతమైన డిజైన్‌ను కలిగి, నీలం, పసుపు, నలుపు, తెలుపు రంగుల్లో లభిస్తాయని, ప్రత్యేక లాంచ్ ఆఫర్‌గా సోనీ రు.1000ల అదనపు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌నందిస్తున్నామని, అక్టోబర్ 31 వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఛానెల్స్‌లో ఎంపిక చేసిన క్రెడిట్‌కార్డుల ద్వారా డబ్ల్యుఎఫ్ సి510 ఇయర్‌బడ్లపై దీనిని పొందవచ్చన్నారు.

## అమెరికన్ అంకాలజి ఇన్‌స్టిట్యూట్‌లో విజయవంతంగా మెదుల్లో బ్లాస్టోమా చికిత్స

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** హైరిస్క్ మెదుల్లో బ్లాస్టోమాతో బాధపడుతున్న ఏడేళ్ల బాలుడికి మంగళగిరిలోని అమెరికన్ అంకాలజి ఇన్సిట్యూట్ (ఏఓఐ)లో విజయవంతంగా చికిత్స చేసినట్లు సిటిఎస్ఐ దక్షిణాసియా సిఇఓ హరీష్ త్రివేది, ఏవోఐ సిఓఓ ఆర్ మహేంద్రరెడ్డి ప్రకటించారు. ఇంటెన్సివ్ ట్రీట్‌మెంట్ ప్లాన్‌లో బాగంగా, క్రానియోస్పైనల్ రేడియేషన్ నిర్వహించామని, క్యాన్సర్ కణాలను తొలగించడానికి, వ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి మెదడు, వెన్నెముఖ రెండింటిని లక్ష్యంగా చేసుకుని అందించే రేడియేషన్ థెరపీ యొక్క ప్రత్యేక రూపమని, చికిత్స పూర్తయిన తరువాత బాలుడు గత ఐదేళ్లుగా రెగ్యులర్ ఫాలోఅప్‌లతో డాక్టర్ల పర్యవేక్షణలో వున్నాడన్నారు. ప్రస్తుతం అతను క్యాన్సర్‌ను జయించడం పట్ల తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జీ.వీ

**-పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జీ.వీ**

**-రూ.15కే మూడు పూటలా నాణ్యమైన ఆహారం**



**వినుకొండ,సెప్టెంబర్20,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జీ.వీ అన్నారు. పట్టణంలోని తల్లిపిల్లల వైద్యశాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ సెంటర్ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు కలల ప్రాజెక్టు అన్నక్యాంటీన్లు పేదల ఆకలి తీర్చుతూ మన్ననలు పొందుతున్నాయని చెప్పారు. గత వైకాపా పాలనలో అన్నక్యాంటీన్లు మూసేసి పేదల కడుపుకొట్టారని మండిపడ్డారు. పేదల ఆకలి తీర్చేందుకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన టిఫెన్, భోజనం అన్నక్యాంటీన్లలో అందుబాటులో ప్రభుత్వం అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమం త్రి పవన్‌కళ్యాణ్‌ను నిలబెట్టుక ుంటున్నారని అభినందించారు. కేవలం 15 రూపాయలతో నిరుపేదలు మూడు పూటలా కడుపు నింపుకొనే అన్నక్యాంటీన్లు శాశ్వితంగా కొనసాగాలని ఆకాంక్షించారు. తన వివాహ సందర్భంగా రూ. 1,10,116లు అన్నక్యాంటీన్ కు విరాళం అందిస్తున్నట్లు జీ.వీ ప్రకటించారు. అలాగే శివశక్తి ఫౌండేషన్, శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సహాయ, సహకారాలు కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ మీద అభిమానంతో అన్నక్యాంటీన్‌కు రూ. 11వేలు విరాళం అందించిన దాత సురేంద్రను ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్, జనసేనపార్టీ నాయకులు నాగశ్రీనురాయల్, బీజేపీ నాయకులు మేడం రమేష్, తెదేపా నాయకులు ఆయూబ్‌ఖాన్, పి.వి సురేష్‌బాబు, షమీం, గంధం కోటేశ్వరరావు, వాసిరెడ్డి లింగమూర్తి, గట్టుపల్లి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు**

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని 3, 11 వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. గత వంద రోజుల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. సీఎం నారా



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజలందరిచేత ఇది మంచి ప్రభుత్వమని అనిపించుకున్నారన్నారు. అవ్వ తాతల పెన్షన్‌ను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలు ఇస్తున్నారని తెలిపారు. లక్షలాది మంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. అదే విధంగా యువతకు భవిష్యత్తునిచ్చే మెగా డీఎస్సీని ఇప్పటికే ప్రకటించారన్నారు. ప్రజల ఆస్తుల భద్రతకు సంబంధించి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. భారీ వర్షాలు, వరదలతో సర్వం కోల్పోయిన విజయవాడ బాధితులను ఆదుకోవడంలో సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రతి ఇంటిలో కుటుంబసభ్యునిగా మెలిగి ప్రభుత్వ సహాయాన్ని అందించారన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజా ప్రభుత్వాలు ప్రజల కోసమే పని చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, కొట్టా కిరణ్, క్రాంతికుమార్, చల్లా సుబ్బారావు, శీలు బాబూరావు, వెంకటేశ్వరరెడ్డి, నేలటూరి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# రవ్వారం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**నూజెండ్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల తహశీలా ్ధర్ రమేష్, తెదేపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున సంక్షేమ కార్యక్రమాలు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు.

# నూజెండ్ల మండలంలో స్వచ్ఛతా హి సేవా





**నూజెండ్ల,సెప్టెంబర్20,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం శుక్రవారం అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ప్రజలకు మురుగు నీరు నిల్వ, బహిరంగ మూత్ర,మల విసర్జన, పాస్టిక్ వినియోగం వల్ల ఏర్పడే అనర్ధాలను వివరించి అవగాహన కల్పించినట్లు ఈవోపిఆర్డి రవికుమార్ తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా జీవించాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు.

# సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళాలి : కలెక్టర్

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళాలని ప్రభుత్వ పథకాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. శుక్రవారం ఇరుకుపాలెం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందన్నారు. స్వర్ణాంధ్ర- 2024 ను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి, సంక్షేమ పథకాలు పటిష్ఠంగా అమలు చేస్తున్నామన్నారు. మెగా డిఎస్సీని ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్ళి కనీసం ఐదు నిమిషాలు ఆ ఇంటి వారిని కలిసి మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాకెట్ వేగంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవు తున్నా యన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, రెవిన్యూ అధికారి భవానీశంకర్, వివిధశాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

# మోటార్ల రిపేర్‌కు సాయం అందించాలని ఎమ్మెల్యే ఆనందబాబుకు వినతిపత్రం అందజేత

**కొల్లూరు, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :** వరదల్లో నీటిలో మునిగిన మోటార్ల రిపేర్‌కు సాయం అందించాలని శుక్రవారం మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబును కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ లంక గ్రామాల్లోని రైతులు ఎక్కువ మంది వ్యవసాయం మొత్తం విద్యుత్ మోటార్ల మీద ఆధారపడి ఉన్నది విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నారు కానీ మోటార్‌లు నీటిలో మునిగి పాడైపోయినవి, రేవు ఒడ్డున ఉన్న మోటార్లు కొట్టుకుపోయినవి నది అంచనా ఉన్న భూముల్లో ఇసుక



మేటలు వేసినవి, వ్యవసాయ భూములు వరద నీటి కోతకు గురై నదిలో కలిసిపోయినవి కావున వరద నీటిలో మునిగిన మోటార్ల రిపేరుకు సాయం అందించాలని, వరద నీటిలో కొట్టుకుపోయిన మోటార్లకు నష్టపరిహారం ఇప్పించాలని, ఇసుక నేత తొలగించుటకు ఆర్థికంగా ప్రభుత్వం చేయూతనివ్వాలని, నది ప్రవాహంలో భూములు కోతకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని లంక గ్రామాల్లో శాశ్వతమైన డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కృష్ణా నదిపై ఓలేరు మరియు రాయి అనంతవరం దగ్గర చెక్ డ్యామ్ నిర్మించాలని, ఆర్‌సి భూముల్లో సాగు చేసిన పంటలకు నష్టపరిహారం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బాపట్ల జిల్లా నాయకులు బిఎల్‌కె ప్రసాద్, కె.రామస్వామి, బి.సుబ్బారావులు పాల్గొన్నారు.

# కోట్లాది మంది భక్తుల మనోభావాలతో తెదేపా రాజకీయ క్రీడ

**-మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి**

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ప్రపంచ వ్యాప్తంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామికి సంబంధించి కోట్లది మంది భక్తుల మనోభావాలతో టిడిపి రాజకీయ క్రీడ





ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. చివరకు నీచమైన రాజకీయ కుట్రలను తిరుమల తిరుపతిలోనూ చేయడం దారుణమని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 17న లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యికి సంబంధించి నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ ల్యాబ్‌కు శాంపిల్స్ పంపడం జరిగిందన్నారు. 21వతేదీన అక్కడి నుండి రిపోర్టు రావడం జరిగిందన్నారు. జూలై 17న అధికారం లో ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మన్నారు. కూటమి ప్రభుత్వం అపాయింట్ చేసిన ఈవో శ్యామలరావు నెయ్యి కల్తీపై స్పందిస్తూ తీవ్రంగా ఖండించారన్నారు. ప్రతి రోజూ టిటిడికి రెండు ట్యాంకర్ల నెయ్యి వస్తుందన్నారు. ట్యాంకర్‌కు మూడు శాంపిల్స్ చొప్పున తీసుకొని పూర్తిగా నాణ్యతా ప్రమాణాలలో సంతృప్తి చెందిన తర్వాతే ప్రసాదాల తయారీకి వినియోగించడం జరుగుతుందన్నారు. దీనిపై వైకాపా హయాంలో నెయ్యి కల్తీ జరిగిందంటూ కూటమి ప్రభుత్వం ఇప్పుడు గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. సమగ్ర విచారణ ఖచ్చితంగా దీనిపై జరపాలని, కోట్లాది మంది భక్తులకు నిజాలను తెలపాలని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు టిటిడి వంటి పవిత్రమైన ఆలయాలపై విమర్శలు, ఆరోపణలు చేసే సమయంలో పూర్తి సమాచారం తీసుకోకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని, రాజకీయాలు ఇటువంటి అంశాలలో చేయడం తగదన్నారు. ఖచ్చితంగా పూర్తి విచారణ జరిపి తప్పు ఎక్కడ జరిగిందో గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఇందుకు సంబంధించి బాధ్యత వహించాల్సి ఉంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు.

# కొల్లూరులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**కొల్లూరు, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కృష్ణ, పశ్చిమ డెల్టా కమిటీ మాజీ ఛైర్మన్, కొల్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, కొల్లూరు గ్రామంలోని గౌడపాలెంలోని ఇళ్ళను సందర్శించి గడిచిన 100రోజుల్లో ప్రజలకు జరిగిన మంచిని వివరించి ప్రజల ఆశీర్వాదం ఈ ప్రభుత్వానికి అందించాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఎంపీడీవో ఐ.సత్యనారాయణరావు, కొల్లూరు పంచాయితీ కార్యదర్శి బి.మల్లిఖార్జునరావు, ప్రభుత్వ సిబ్బందితో పాటు గ్రామస్తులు స్థానికులు ప్రజాప్రతినిధులు యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**దుర్గి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల సమన్వయంతో విజయవంతం చేద్దామని మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్ అన్నారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణపై అధికారులతో సమీక్షించికార్య క్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన ప్రగతి, చేపట్టబోతున్న సంక్షేమ పథకాల వివరాలను ఇంటింటికి



తెలియచేసే విధంగా స్థానిక నాయకులతో కలసి కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. శుక్రవారం నుంచి చేపట్టనున్న కార్యక్రమంలో ఈ నెల 26వ తేదీన ముటుకూరులో జరిగే కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారన్నారు. ప్రచారంలో అందించాల్సిన కరపత్రాలను సిబ్బందికి, అధికారులకు అందచేశారు. ముటుకూరులో జరిగే కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం దుర్గిలో జరిగిన అధిరులు, కూటమి నాయకులు కలసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీనారాయణగుప్తా, ఎవో శివ ప్రసాద్, రాజు, పంచాయితీ కార్యదర్శులు కృష్ణ, వెంకటేష్, శివ ప్రసాద్, శివశంకర్‌రావు, సైదులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నార.ు.

# ఉప్పలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులు మానవహారం, ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఐటిసి ప్రతినిధి కె.ఏసోబు, ఎంపిడిఓ ఎన్.వెంకటేశ్వర్లు, ఎంఈవో నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్



రమేష్, హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, మండల కోఆర్డినేటర్ అయ్యప్పరెడ్డి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐటిసి - బంగారు భవిష్యత్తు మరియు సెర్చ్ ఎన్జీవో సంస్థ, జిల్లా గ్రామీణ నీరు మరియు పారిశుధ్యం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఉండాలన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వం చేస్తున్న పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములై ఆరోగ్యవంతమైన సమాజం కొరకు సహకారం అందించాలని వారు కోరారు.

# పల్నాడుజిల్లాలో నేర సమీక్షా సమావేశం

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా నేర సమీక్షా సమావేశాన్ని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కంచి శ్రీనివాసరావులు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులకు రివార్డులను అందజేశారు. సి.ఐ.లు బి.బ్రహ్మయ్య, ఎం.శ్రీనివాసరావు, బి.సుబ్బానాయుడు, పి.రమేష్, జి.వెంకట్రావు, ప్రభాకర్, జి.వెంకట్రావు, టి.వి.శ్రీనివాసరావు, అబ్దుల్ రెహమాన్, ఎస్.ఐ.లు బాలకృష్ణ, నాగేంద్ర, ఎల్.సుధీర్,



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు

ఎం.సంధ్యారాణి, ఏఎస్ఐ సురేంద్రబాబులకు అవార్డులు లభించాయి. ఐజీ త్రిపాఠి మాట్లాడుతూ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలన్నారు. ఫిర్యాదుదారులతో సున్నితమైన భాషతో మాట్లాడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, ఫోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు వేగంగా పరిష్కరించాలన్నారు. దిశ కాల్స్, 112, 100, ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చే కాల్స్‌కు నిమిషాలలో స్పందించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, నాటుసారా తయారీ కేసులను వేగంగా పరిష్కరించాలని వారు ఆదేశాలిచ్చారు. సమావేశంలో అదనపు ఎస్పీ సంతోష్, డి.రామచంద్రరాజు, లక్ష్మీపతి, డిఎస్పీలు కె.నాగేశ్వరరావు, హనుమంతరావు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**అమృతలూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఈ నెల 21వ తేది ఉదయం 11గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ కారా ్యలయంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ షేక్ మహబూబ్ సుభానీ తెలిపారు. సమావేశంలో పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరుగుతుందని, సమావేశానికి సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపిడిఓ కోరారు.

# యడవూరు, పాంచాళవరంలో "ఇది మంచి ప్రభుత్వం" ప్రారంభం





**అమృతలూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని యడవూరు, పాంచాళవరం గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, కూటమి ప్రభుత్వం 100రోజుల్లో పూర్తి చేసుకున్న సందర్భంగా పాలనలో తీసుకున్న నిర్ణయాలు సచివాలయం సిబ్బంది ఇంటింటికి వెళ్లి బ్రోచర్‌లు అందజేసి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామాల నోడల్ అధకారులు కె.వాణి, డా. పి.మౌనిక, కార్యదర్శులు మల్లిపెద్ది కిషోర్, యడవల్లి సౌజన్య,సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన

**యడ్లపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడ్లపాడు, జాలాది గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమంలో మండల ప్రత్యేకాది .కారి ఎ బాలసు బ్రమణ్యం పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్య కార్యక్రమాలను తెల్సు కోవాలని, వాటికిసంబందించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యడ్లపాడు, జాలాది గ్రామాలలో సచివాలయ సిబ్బంది ప్రజలకు తెలియజేస్తున్న అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించారు. తదుపరి జాలాది గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్ధులకు అందుతున్న వసతులు, వారి హాజరు తదితర విషయాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై హనుమారెడ్డి, ఇవోపిఆర్‌డి వరూధిని, ఎంఇవో నాగరత్నం, ఐసిడిఎస్ అధికారులు, అయా పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా విద్యాశాఖాధికారి ఎం.వెంకటేశ్వర్లు సూచనల మేరకు ఈ పోటీలు జరిగాయి. మండలస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంపిక చేశారు. గురు, శుక్రవారాలు రెండు రోజుల పాటు ఉప్పలపాడు జెడ్పీ పాఠశాలలో పోటీలు జరుగుతున్నట్లు ఎంఈవో ఎస్.నాగేశ్వరరావు క్రీడలను ప్రారంభించి తెలియజేశారు. సైనికులు, డాక్టర్లు, క్రీడాకారులు రాష్ట్రానికి, దేశానికి అవసరమని తెలిపారు. జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఎన్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ మండలస్థాయిలో ప్రతిభ చూపిన వారిని జిల్లాస్థాయికి, రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. కార్య క్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు, సైన్స్ పూర్వ జిల్లా ఆఫీసర్ ఏఏ మధుకుమార్, మండల కన్వీనర్ వై.రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయం చేయడం దారుణం : ఎంఐఎం

**నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** తిరుమల లడ్డూ ప్రసాదంపై రాజకీయం చేయడం టిడిపి నీచ రాజకీయానికి నిదర్శనమని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడుతూ దేశంతో పాటు ప్రపంచంలోనూ వెంకటేశ్వరస్వామికి ఆలయ ప్రసాదానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. టిటిడి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగితే అందుకు పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు వహించాల్సి ఉంటుందన్నారు. తమిళనాడుకు చెందిన ఏఆర్ సంస్థ 16 వేల టన్నుల స్వచ్ఛమైన నెయ్యిని తిరుమల తిరుపతికి జూలై నెలలో సరఫరా చేశామని స్పష్టమైన వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో జంతువుల కొవ్వు నుండి చేసిన నెయ్యిని వాడారంటూ ఇప్పుడు గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. దీనిపై ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని, ప్రజల మనోభావాలను కించపరచవద్దని ఎంఐఎం నాయకులు మౌలాలి కోరారు.

# కోలాహలంగా యరపతినేని నిఖిల్ జన్మదిన వేడుకలు

**గురజాల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** గురజాల పట్టణంలో శుక్రవారం శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ జన్మదిన వేడుకలను కూటమి నేతలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. నిఖిల్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ బొల్లయ్య, కొట్టే శ్రీను, ఐనాల శ్రీను, శరమాళ్ల హనుమంతురావు, పిన్ని శ్రీనివాసరావు, చీతిరాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వానికి వంద రోజులు : కొమ్మాలపాటి



**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని మంచి ప్రభుత్వానికి వంద రోజులు పూర్తి కావడం సంతోషమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని ఇచ్చారన్నారు. పింఛన్ మొదటి నెలలోనే రూ.4 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొదటి రోజునే జీతాలు ఇస్తున్నారన్నారు. వరదలకు అతలాకుతలమైన రాష్ట్రంలో సిఎం నారా చంద్రబాబునాయుడు ప్రజలకు అన్ని విధాలా అందుబాటులో ఉండి ఆదుకున్నారన్నారు. దీపావళి పండుగకు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు ప్రతి నెల రూ.1500లు ఇస్తామన్నారు. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో గత ప్రభుత్వం జంతువుల కొవ్వుతో చేసిన నెయ్యిని వాడుతున్నారని తెలియడం బాధాకరంగా ఉందని జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.

# ఆంధ్రా హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఆంధ్రా హైస్కూల్ విద్యార్థులు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మంచి ప్రతిభ చూపారు. ఖోఖో పోటీలలో కె.రంగకిషోర్, సి.హెచ్.కీర్తి, కబడ్డీలో బి.రాజా వెంకటనరసింహా, జి.నవీన్, వాలీబాల్‌లో షేక్.షాహిద్, షేక్.తాకీర్, 600 మీటర్ల రన్నింగ్ పోటీలలో జి.రెజీనా, షాట్‌పుట్‌లో మారుతీ, సీతారామిరెడ్డి మంచి ప్రతిభను చూపారు. నియోజకవర్గ స్థాయికి వారు ఎంపికయ్యారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

MN 7 PAGE-GNT :MN 7 PAGE-GNT 01/01/01 8:40 AM Page 1



## సత్తెనపల్లిలో మెగా జాబ్ మేళా



**సత్తెనపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** సత్తెనపల్లిలో ఈ నెల 22వతేదీ ఆదివారం మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగ యువత తనను కలిసి ఉద్యోగాలు కావాలని అడిగారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వంద రోజుల్లోనే వివిధ కంపెనీలతో చర్చించి నియోజకవర్గానికి తీసుకువస్తున్నామన్నారు. ఈ నెల 22వతేదీ ఆదివారం ప్రజావేదికలో మెగా జాబ్మేళా జరుగుతుందని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు.

## ఇరుకుపాలెం గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**సత్తెనపల్లి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఎన్టీఆర్ సృజల స్రవంతి వాటర్ ప్లాంట్ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మలా ఆదరించి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సంక్షేమం అందిస్తూ అభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజావేదికను కూల్చారన్నారు. వంద రోజుల్లోనే ప్రజలందరికీ ఎంతో మేలు చేశామన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు దీపావళి నుండి ప్రారంభిస్తామన్నారు. ప్రజలందరి చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## పెదకూరపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

### -ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** పెదకూరపాడు నియోజకవర్గాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో మంచి ప్రభుత్వం అనిపించుకుందన్నారు. కాశిపాడు గ్రామంలో ప్రజావేదిక కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. మెగా డిఎస్సీని సిఎం చంద్రబాబునాయుడు ప్రకటించారని తెలిపారు. అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారన్నారు. పెన్షన్లను పెంచారన్నారు. ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను తెలియజేయాలన్నారు. ఆరు రోజుల పాటు మంచి ప్రభుత్వం కార్యక్రమాలు జరుగుతాయన్నారు. గ్రామ సభల ద్వారా వచ్చిన సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు.

## జమ్మలమడకలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**మాచర్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ఏన్డీఏ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని జమ్మలమడకలో శుక్రవారం కూటమి నేతలు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు ప్రతి ఇంటికి వెళ్లి 100 రోజుల్లో ప్రభుత్వం చేసిన పనులను



ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినిదేవి, కూటమి నేతలు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు

### -మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి

**రెంటచింతల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా టీడీపీ పాలన సాగిస్తోందని, నేడు కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నారని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్‌రెడ్డి అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రెంటచింతలలోని మండల పరిషత్ కార్యాయలంలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం పేరుతో సంబరాలు నిర్వహించారు. అనంతరం



ఏర్పాటు చేసిన సమావేశంలో సుమంత్‌రెడ్డి మాట్లాడుతూ 2024 జూన్ 12వ తేదీన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సెప్టెంబర్ 20వ తేదీకి వంద రోజులైందన్నారు. రాష్ట్ర ఖజానాను గత ప్రభుత్వం దివాళా తీయించినా 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేశారన్నారు. నేడు చంద్రన్న చల్లని పాలనలో ప్రజలు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారన్నారు. 100 రోజుల్లో సాధించిన విజనాలను ప్రజలకు వివరించారు. ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ఒకేసారి రూ. 1000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్దకు రూ. 4 వేలు అందిస్తున్నారన్నారు. బకాయిలు రూ. 3 వేలు కూడా కలిపి రూ. 7 వేలు పెన్షన్ను 64 లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి అని, నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నారని తెలిపారు. 9 డీఎస్సీల ద్వారా 1996 నుంచి నేటి వరకు చంద్రబాబు ప్రభుత్వాలు 2,32,179 మంది ఉపాద్యాయ నియామకాలు చేశాయని చెప్పారు. పేదవారి ఆకలి తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100కు పైగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదల పెన్నిధి అయ్యారన్నారు. హామీ మేరకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశారని వివరించారు. ప్రభుత్వ పథకాలకు స్ఫూర్తి ప్రధాతల పేర్లు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై మహాలక్ష్మి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాసరావు, మూలి రాజారెడ్డి, రాయపరెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్‌కుమార్, సిద్ధయ్య, ఓరుగంటి ఇన్నారెడ్డి, జ్ఞానయ్య, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి సరుకులు అందజేత

**గురజాల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** మండలంలోని చర్లగుడిపాడుకు చెందిన టీడీపీ అభిమాని కావూరి రామారావు పార్టీ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నాలుగు నెలలుగా పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమానికి తన సొంత ఖర్చులతో సరుకులను అందిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూడా సరుకుల తోపాటు నిత్యావసరాలైన కూరగాయలు, వంటనూనెను వృద్ధాశ్రమానికి అందించి ఆదర్శంగా నిలిచారు. అలాగే శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ జన్మదిన వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకున్నారు. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జానకిరామ్, ఆశ్రమ నిర్వాహకుడు చింతకాయల యేసయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వం : ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త: ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకొంటుందని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని డివిసి కాలనీలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే....అనే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి వంద రోజుల్లోనే ప్రజల చేత మంచి ప్రభుత్వం అనిపించుకుంటున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మోగా డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం, ఫించన్ ఒకేసారి రూ.వెయ్యి పెంచి రూ.4వేలు ఇవ్వడంతోపాటు ఒకేరోజు 65.18లక్షల మందికి పంపిణీ చేయడం ఈ ప్రభుత్వం యొక్క గొప్పతనమన్నారు. గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీనే ఉదోయగులకు జీతాలు ఇస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి అని చెప్పారు. రూ.1674.47కోట్ల ధాన్యం బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకోవడం కూటమి ప్రభుత్వం యొక్క పాలనకు నిదర్శనమన్నారు. పంచాయితీలకు రూ1452కోట్లు ఇచ్చి పంచాయితీలకు జీవం పోసిన ఘనత కూటమిదేనన్నారు. డివిసి కాలనీలోని పలువురు సమస్యలను ఎమ్మెల్యే నరేంద్రకుమార్కు విన్నవించారు. ఓ మహిళ తనకు విద్యుత్ మీటరు అమర్చేందుకు అధికారులు ఒప్పుకోవడం లేదని,



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, తదితరులు

అదేమంటే ఎమ్మెల్యే చెప్తే ఇస్తామని చెప్తున్నారని, మీరు కొంచెం విద్యుత్‌శాఖాధికారులకు చెప్పి మీటరు ఏర్పాటు చేయాలని కోరింది. అందుకు స్పందించిన నరేంద్రకుమార్ విద్యుత్‌శాఖాధికారులతో మాట్లాడి అమర్చేవిధంగా చూస్తామన్నారు. మరో మహిళ తనకు ఫించన్ రావడం లేదని, సదరన్ సర్టిఫికెట్ కోసం ప్రభుత్వ వైద్యశాలకు వెళితే ఇవ్వకుండా తిప్పించుకొంటున్నారని చెప్పారు. అయితే అక్కడ ఉన్నటువంటి వారు నీవు ఎన్నిసార్లు తిరిగినా సంబంధిత డాక్టర్కు డబ్బులివ్వనిది సదరన్ సర్టిఫకెట్ రాదని చెప్తున్నారని, అయితే తాను డబ్బులు ఇచ్చికోలేనని అయ్యా ఎమ్మెల్యే సారూ మీరు నాకు సదరన్ సర్టిఫికెట్ ఇప్పించి పించన్ ఇచ్చేవిధంగా చూడాలని ప్రాధేయపడింది. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర తప్పని సరిగా ఈసారి ఫించన్ వచ్చేవిధంగా చూస్తామని హామి ఇచ్చారు. పట్టణంలో నుంచి డివిసి కాలనీకీ వచ్చే దారిలో వీధి దీపాలు లేవని, దీంతో రాత్రివేళల్లో తమ పిల్లలు చదువులకు వెళ్ళి రావడం కష్టంగా ఉందని, వీధి దీపాలు వేయించాలని కోరారు. అందుకు స్పందించి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ ఆ విషయం పరిశీలించి పరిష్కరించాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబును ఆదేశించారు. ఈ విధంగా అనేకమంది తమ సమస్యలను ఏకరవు పెట్టారు అందుకు స్పందించిన నరేంద్రకుమార్ గత ప్రభుత్వం ఐదేళ్ళు మొద్దనిద్రపోయిందని, ప్రజల సమస్యలను పట్టించుకోలేదన్నారు. దాని ఫలితమే ప్రస్తుతం కుప్పలు తెప్పలుగా వస్తున్న సమస్యలని చెప్పారు. గత ప్రభుత్వంలో నాయకులు సంపాదనే ధ్యేయంగా పనిచేశారే తప్పా ప్రజల సమస్యలను గాలికొదిలేశారన్నారు. అందుకు కేవలం 11సీట్లకు మాత్రమే పరిమితం చేశారన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి వందరోజుల్లో సాధించిన విజయాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, జనసేన పార్టీ నాయకుడు వడ్రాణం మార్కండేయబాబు, టిడిపి నాయకులు ఆకుల సాంబశివరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, పఠాన్ అహ్మద్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, టి.లక్ష్మీనారాయణచౌదరి, చెన్నుపాటి భాస్కర్, ఆరె ప్రసాద్, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పిన్నమనేని కోటేశ్వరరావు తదితరులున్నారు.

## గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి

**నిజాంపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే అభివృద్ధి పనులు ప్రభుత్వం చేస్తున్నదని మత్స్యశాఖ జెడి, మండల ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని బావాజీపాలెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను తెలియజేశారు. జడ్పిటిసి నర్రాసుబ్బయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని పటి ంచుకోలేదన్నారు. ఈ



ఇది మంచి ప్రభుత్వం సభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి, మత్స్యశాఖ జెడి సురేష్

కార్యక్రమంలో సర్పంచ్ నజీర్‌బేగ్, టిడిపి నాయకుడు జిలాని, మాజీ సర్పంచ్ లుక్కా మాణిక్యారావు, చందనం వీరయ్య, రాజు, వాసు, కూటమి కార్యకర్తలు , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**రేపల్లెలో:** ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని రేపల్లె మండలంలోని బేతపూడిలో నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి,ఎంపిడిఓ తదితరులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని వివరించారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

### -దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి

**కొల్లివర,సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు.శుక్రవారం కూటమి ప్రభుత్వం వందరోజులు పాలనలో భాగంగా



అధికారులు,నాయకులు మండలంలోని గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం అని ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ వరదల సమయంలో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందని,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించినట్లు చెప్పారు.కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి ,పరిపాలనాధికారి చంద్రమోహన్,ఈవోఆర్‌డి పూర్ణశంకరరావు,ఎఎస్ఓ మనోహర్‌రెడ్డి,ఏపిఎం ప్రియదర్శిని,టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు కమల,షేక్ రఫీ,వల్లభాపురపు బసవయ్య,సచివాలయ సిబ్బంది,వివిధ గ్రామాల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి,పట్టుదల ఉంటే విజయం తథ్యం

### -ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రవి

**కొల్లివర,సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** కృషి..పట్టుదల ఉంటే విజయం తథ్యమని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రవి అన్నారు.శుక్రవారం మండలంలోని తూములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు జయరత్నరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవి మాట్లాడుతూ క్రీడల వలన శారీరకంగా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా పొందవచ్చన్నారు. విద్యార్థినీ,విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుంటే గెలుపు దిశలో పయనించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి సూర్య ప్రకాశరావు,గ్రామ పెద్దలు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,కొండా కిషోర్‌రెడ్డి,వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అనుపాలెం గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు

**రాజుపాలెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని అనుపాలెం గ్రామంలో శుక్రవారం పోషణ, పౌష్టికాహార మాసోత్సవాలు, స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారితో పాటు పి.డి. ఉమారాణి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వైద్యుల సూచనలను పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. మిషన్ శక్తి వంద రోజుల కార్యక్రమాన్ని వివరించారు. సిడిపిఓ శ్రీలత, ఏసిడిపిఓ టి.సంతోష్‌కుమారి, సూపర్‌వైజర్లు స్వర్ణలత, రమాదేవి, ప్రసన్నకుమారి, హెచ్ఎం శ్రీనివాసరావు, పి.ఎస్.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మైలవరం ఎమ్మెల్యే

**చిలకలూరిపేట, సెప్టెంబర్20, ప్రభాతవార్త:** మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, చిలకలూరిపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తల్లి నారాయణమ్మ ఇటీవల స్వర్గస్తులైన సంగతి విదితమే. కాగా శుక్రవారం మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్, తదితర



ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్


నాయకులు ప్రత్తిపాటి నివాసానికి వచ్చి ప్రత్తిపాటి తల్లి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతర ం ప్రత్తిపాటిని పరామరి ్శంచి తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పలువురు ప్రత్తిపాటి నివాసానికి వచ్చి నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య నాయకులు చేవూరి కృష్ణమూర్తి, రాచుమల్లు సూర్యారావు, డాక్టర్ అర్వపల్లి సురేష్‌కుమార్, మద్దిఅప్పారావు, కొత్త కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, టిడిపి కౌన్సిలర్ కూనల రమాదేవి, టిడిపి మహిళా నాయకురాలు అమరా రమాదేవి, ఎన్‌విఎస్ ప్రసాద్, చిలకల రామలింగేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాల మహానాడు విస్తృత స్థాయి సమావేశం

**పెదకూరపాడు, (క్రోసూరు) సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ల వర్గీకరణ, క్రిమిలేయర్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున: పరిశీలించాలని మాలమహానాడు పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి సుధాకర్‌రావు కోరారు. ఈ నెల 22వతేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు క్రోసూరులోని పోలీస్‌స్టేషన్ ప్రక్కన గల ముస్లిం షాదీఖానా నందు మాల మహానాడు పెదకూరపాడు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గ స్థాయి మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## రాజుపాలెం ఇది మంచి ప్రభుత్వం

**రాజుపాలెం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ జిల్లా అధికారి ఉషారాణి, కూటమి నాయకులు ఈ సందర్భంగా మాట్లాడారు. వంద రోజుల్లో చేసిన మంచి కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి తెలియజేయాలన్నారు. మెగా డిఎస్సీపై సిఎం చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారన్నారు. పెన్షన్ను రూ.4 వేలు, రూ.6 వేలు చేసినట్లు తెలిపారు. ప్రతి నెల 1వతేదీనే ఉద్యోగులకు ఇచ్చారన్నారు.



ధాన్యం బకాయిలకు రూ.1674.47కోట్లు ఇస్తున్నారని తెలిపారు. 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించారన్నారు. టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారన్నారు. వరదల్లో చిక్కుకున్న విజయవాడను చంద్రబాబు కాపాడారన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ దుర్గేశ్వరరావు, ఎంపిడిఓ రామకృష్ణప్రసాద్, ఎంఈవో మల్లికార్జున శర్మ, ఏఈ జోషి, ఈవోపిఆర్‌డి ముక్కంటి, జనసేన, టిడిపి నాయకులు తోట నరసయ్య, పాలపాటి పెద్దిరాజు, రాఘవ యాదవ్, బత్తుల హనుమంతరావు, పగడాల శ్రీనివాసరావు, పి.సాంబశివరావు, లంకా వీరయ్య, కేదారి రమేష్, వి.వెంకటేశ్వర్లు, చౌక్కా వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోండి : మాజీ ఎమ్మెల్యే శంకరరావు



**పెదకూరపాడు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ప్రభుత్వాన్ని కోరారు. సుమారు రూ.15 వేల నుంచి 20 వేల వరకు ఎకరానికి పెట్టుబడి పెట్టిన రైతులు పంట మునిగి తీవ్రంగా నష్టపోయారని వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల భీమా అమలు చేసి వారికి అండగా ఉండాలన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో 1,22,900 ఎకరాలు సాగు భూమి ఉండగా అందులో 61,300 ఎకరాల్లో పత్తి, సుమారు 25 వేల ఎకరాల్లో వరి, కంది, మినుము, పెసర, పసుపు తదితర పంటలు వేశారని, ఈ నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల ముంపుకు గురై సుమారు 25 వేల నుంచి 40 వేల ఎకరాల వరకు పంటలు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఎన్యుమరేషన్ లో పలు ఆంక్షలు విధించి కేవలం 5 ఎకరాలకే పంట నష్టం వాటిల్లినట్లుగా అంచనాలు వేశారని, దీని వల్ల వేలాది మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు.

## లడ్డూ ప్రసాదంలో జంతుల కొవ్వు వినియోగంపై ఖండన



**అమరావతి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు అన్నారు. ప్రపంచంలోని హిందువుల మనోభావాలను ఈ విషయం తీవ్రంగా కలచి వేస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును వినియోగించారని చేసిన ఆరోపణలు తీవ్రమైనవని అన్నారు. కల్తీ నిజమే అయితే హిందూ ధర్మంపై భారీ కుట్ర జరిగిందన్నారు. కోట్లాది మంది భక్తులకు ఉన్న విశ్వాసాన్ని సడలించేందుకు ఈ కుట్ర చేశారని బయ్యవరపు నరసింహారావు తెలిపారు.

MN 8 PAGE-vjafff:MN 8 PAGE-vjafff 01/01/01 10:37 AM Page 1



# ఆటోనగర్ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నాం

## -ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటుకు తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శుక్రవారం ఆటోనగర్ ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని ఎమ్మెల్యే అరవింద్‌బాబు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆటోనగర్‌కు సంబంధించి స్థల సేకరణ అంశాలపై మాట్లాడారు. గత ఎన్నికల్లో ఆటోరంగంలోని మెకానిక్‌లు, షాపుల నిర్వాహకులు, మోటార్ ఫీల్డ్‌లో ఉన్న వివిధ విభాగాల వారితో తాము మాట్లాడటం జరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామన్నారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ ఆటోనగర్‌కు సంబంధించి తీసుకోవాల్సిన అన్ని చర్యలను, మార్గాలను ఆలోచిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంగా మారిన నరసరావుపేటకు ఖచ్చితంగా ఆటోనగర్ అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్‌తో సహా అధికారులు కూడా స్థానిక పట్టణంలోనే ఉన్నారని, వారి సూచనలు, సలహాలు కూడా తీసుకొని ఆటోనగర్ ఏర్పాటుకు ముందడుగు వేస్తామన్నారు. ఖచ్చితంగా హామీని నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.


స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

# వచ్చే నెల 21న అష్టావధాన కార్యక్రమం

**పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో వచ్చే నెల 21వ తేదీన శంకరమఠంలో అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బ్రాహ్మణ మహాసభ పూర్వ అధ్యక్షుడు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్(ఆడిటర్ ప్రసాద్) తెలిపారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. బ్రాహ్మణ మహాసభ ఆధ్వర్యంలో 40సంవత్సరాల క్రితం ఈ అష్టావధాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పెద్దల ద్వారా తెలిసిందన్నారు. తెలుగుభాషపై మమకారంతో, అష్టావధానం అనే ప్రక్రియ ఒక్క తెలుగు భాషకు మాత్రమే సొంతమన్నారు. ఈ ప్రాంతంలోని విద్యావంతులకు, విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని పరిచేయం చేయాలనే ఉద్దేశంతోనే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అద్దంకి పట్టణానికి చెందిన అవధాని నారాయణం బాల సుబ్రహ్మణ్యం చేత ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భాషాభిమానులు, స్వర్ణపురి పట్టణ ప్రముఖులు, సాహిత్యాభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో విశ్రాంత తెలుగు పండితులు నాగలింగం హరిహరపంత్, ఎం.కృష్ణకిషోర్ తదితరులున్నారు.



# వరల్డ్ టాప్ సైంటిస్ట్‌లలో విజ్ఞాన్స్ అధ్యాపకులకు చోటు

**పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఆరుగురు అధ్యాపకులు వరల్డ్ టాప్ రెండుశాతం సైంటిస్ట్‌లలో చోట సాధించారని విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికాలోని కాలిఫోర్నియా ప్రాంతంలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నిర్వహించిన సర్వేలో విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ బయో టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, డాక్టర్ కే.చంద్రశేఖర్, మెకానికల్ డిపార్టుమెంట్‌కు చెందిన ప్రొఫెసర్ కె.వెంకటరావు, ఫార్మసీ డిపార్టుమెంట్‌కు చెందిన డాక్టర్ రుద్రపాల్ మిథున్, అడ్వాన్స్డ్ సీఎస్ఈ విభాగానికి చెందిన డాక్టర్ జోత్స్నాదేవి బోడపాటి, కెమికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ టి.సుబ్బయ్య వరల్డ్ టాప్ 2శాతం సైంటిస్ట్‌లలో నిలిచారన్నారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ వారు 2023సంవత్సరం వరకు ఉన్న ఉత్తమ సైంటిస్ట్‌ల డేటాను తీసుకోవడంతోపాటు స్టాండర్డ్ సైన్స్ మేట్రిక్స్ క్లాసిఫికేషన్‌లో గల 44సైంటిఫిక్ ఫీల్డ్స్, 174సబ్ ఫీల్డ్స్‌ను పరిగణలోనికి తీసుకొని ఈ ఫలితాలను వెల్లడించారన్నారు. అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఈ ఆరుగురు ప్రొఫెసర్లకు నగదు బహుమతులను అందించి విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.




# రావులపల్లి ఉషారాణికి ఘన నివాళి

**పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** పట్టణంలోని ఐడియల్ విద్యాసంస్థల ఛైర్మన్ రావులపల్లి ఉషారాణి మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు, పూర్వ విద్యార్థులు ఉషారాణి మృతదేహం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వరకారం రంగబాబు, లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ సి.బాలస్వామి, జి.కృష్ణకుమార్, బి.శబలాదేవి, బి.నాగమంజరి, ఎన్వి పద్మావతి, బొద్దులూరి లక్ష్మి, తదితరులున్నారు.



# బాధితులను ఆదుకోవడంలో కూటమిదే అగ్రస్థానం

## -ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు

**పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వానిదే అగ్రస్థానమని ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో ఇటీవల అల్పపీడన ప్రభావంతో భారీగా కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధితులకు శుక్రవారం నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాస రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుం [illegible] గ్రామంలోని 10కుటుంబాలకు 25కిలోల బియ్యం, పంచదార కిలో, కందిపప్పు కిలో, పామాయిల్ లీటర్, ఉల్లిపాయలు రెండు కిలోలు, బంగాళాదుంపలు రెండు కిలోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గరిగంటి సాయిబాబు, అద్దేపల్లి సురేష్, దుర్గంపూడి శ్రీనివాసరావు, రామయ్య, శ్రీమన్నారాయణ, సైదులు, పాముల బాబు, గుర్రాల సాంబశివరావు, పొన్నూరు రావు, తదితరులున్నారు.



# పట్టణంలో చోరీ

**పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గుర్తించి ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన సంఘటన. పొన్నూరు అర్బన్ సిఐ కేశన రవికిరణ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని విద్యానగర్‌కు చెంది న అత్తులూరి శేషారత్నం ఇంట్లో చోరీ జరిగింది. శేషారత్నం తన కుమార్తె మంగళగిరిలో ఉంటున్నారు. కుమార్తెను చూసి వద్దామని శేషారత్నం మంగళగిరి వెళ్ళింది. అక్కడి నుండి శుక్రవారం పొన్నూరు వచ్చింది. ఇంటి కిటికీలు పగులకొట్టి ఇంట్లో ఎవరో చొరబడి దొంగతనం చేసినట్లు గుర్తించింది. తక్షణమే అర్బన్ పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న అర్బన్ సిఐ రవికిరణ్ సంఘటనా స్థలానికి హుటాహుటిన వచ్చి వివరాలను సేకరించారు. రూ.10వేలు నగదు, నాలుగు సవర్ల బంగారు ఆభరణాలు చోరీ గురైనట్లు శేషారత్నం గుర్తించింది. ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేసింది. అర్బన్ సిఐ రవికిరణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# పంటకాలవకు పడిన గండి

**నిజాంపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** తమ గ్రామ శివారులోని పంట కాలవకు భారీ గండి పడిందని దానిని పూడ్చివేయాలని మండలంలోని బావాజీపాలెం శివారు అడవుల గ్రామ రైతులు కోరారు. శుక్రవారం బావాజీపాలెం వచ్చిన జడ్పిటిసి నర్రా సుబ్బయ్యకు గండిపడిన ప్రాంతాన్ని చూపించారు. గండి పూడ్చటం తక్షణ అవసరమని తెలిపారు. ఎగువ నుండి పంట కాలవకు వచ్చే నీరంతా వృథా అవుతుందని రైతులు తెలిపారు. పంట పొలాలకు నీరు వెళ్లకుండా మురుగుకాలువలోకి వెళుతుందని తెలిపారు. పరిశీలించిన జడ్పిటిసి గండి పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సజీర్, మాజీ సర్పంచ్ లుక్కా మాణిక్యాలరావు, టిడిపి నాయకులు జిలాని, రాజా, వాసు, వందనం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి మంచి జరిగేలా ప్రభుత్వం కృషి : జెసి ప్రకాష్‌జైన్

**చెరుకుపల్లి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మంచి జరిగే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకాష్ జైన్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుళ్ళపల్లి గ్రామపంచాయితీ వద్ద నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోపు మెగా డిఎస్సీతో 16437 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.5లకు భోజనం అందించేలా అన్నా క్యాంటిన్లను ఏర్పాటుచేశారన్నారు. లాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. రూ.3వేల పింఛన్‌ను రూ.4వేలకు పెంచటంతోపాటు, ప్రతి నెలా 1న సంక్షేమ కార్యక్రమాలకు నగదు పంపిణీ చేయటంతోపాటు ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలందిస్తున్నారన్నారు. స్థానిక సంస్థలకు ఇప్పటికే రూ.1452కోట్లు అందించారనా న్నరు. రానున్న కాలంలో ప్రజల నుంచి మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అంగన్‌వాడీల పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఆర్‌డిఓ హెలాషారోన్, తహశీల్ధార్ సిహెచ్ పద్మావతి, ఎంపిడిఓ నాగలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి ఈవూరివిజయబాబు, విఆర్‌ఓలు, ఎపిఎంఓ వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు మల్లాది రామకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, చక్రవర్తి, పలువురు పాల్గొన్నారు.




# డస్ట్‌బిన్‌ల పంపిణీ

**నిజాంపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ శొంఠి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని అడవులదీవిలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా డస్ట్‌బిన్‌ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆలి,వీరంకినాగబాబు, నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులున్నా ప్రజా సంక్షేమం కోసం కృషి

**నిజాంపట్నం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆముదాలపల్లిలో నిర్వహించి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య , సర్పంచ్ నర్రా వెంకమ్మ, కార్యదర్శి స్రవంతి, తెదెపా, జనసేన కార్యకర్తలు, నాయకులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వాహనాలు నడిపేవారు సంబంధిత ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలి

**చెరుకుపల్లి, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** వాహనాలు నడిపేవారు వాహన సంబంధిత ధృవీకరణ పత్రాలను కలిగి ఉండాలని ఎస్ఐ అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. త్రిబుల్‌రైడింగ్, అధికలోడ్‌తో వెళుతున్నవాహనాలను ఆపి అపరాధరుసుం విధించారు. మైనర్లకు ఎట్టిపరిస్థితిలో వాహనాలు ఇవ్వరాదని స్థానికులకు, వాహనదారులకలు అవగాహనకల్పించారు. అదేవిధంగా చెరుకుపల్లి గుళ్ళపలి గ్రామాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చిరువ్యాపారులు దూరంగా వ్యాపారాలు చేసుకోవాలని ట్రాఫిక్ సమస్యకు కారణమైతే ఎవరిని ఉపేక్షించేపనిలేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేలు చేసే ప్రభుత్వాలకు ప్రజలు అండగా ఉండాలి

**పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాలకు ప్రజలు అండగా ఉండాలని ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ఆరెమండ గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమంలో భాగంగా ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలను, నెరవేర్చిన హామీలను ప్రజలకు తెలియజేశారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదల ఆకలి తీర్చేందుక కేవలం రూ.5కే కడుపు నిండా అన్నం పెడుతున్న అన్నా క్యాంటీన్ల ఏర్పాటు శుభసూచికమన్నారు. ప్రజలకు నిద్రలేకుండా చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు ఈ ప్రభుత్వం యొక్క ఘనత అని చెప్పారు. వంద రోజుల్లో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ ఎక్కడా సంక్షేమ పథకాలకు ఆటంకం లేకుండా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను, అభివృద్ధి ఫలాలను అందించేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గరిగంటి సాయిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపిని రాష్ట్రంలో అగ్రగామిగ నిలపాలి

## -బిజెపి నాయకులు పిలుపు

**నందిగామ సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటైన కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఏ విధంగా సహాయ సహకారాలు అందిస్తుందో వివరించి సభ్యత్వం ప్రజల వద్ద నుంచి కోరాలని బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీ అడ్డూరి శ్రీరామ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు ఆయుష్మాన్ భారత జల్ జివన్ మిషన్ ఉజ్వల గ్యాస్ లాంటి సామాన్య మధ్యతరగతి ప్రజల సంక్షేమం అలాగే యూరియాకి వేప పూత సబ్సిడీ ఎరువులు లాంటి రైతుల సంక్షేమం ముద్రా రుణాలు ఎంఎస్ఎంఇ ద్వారాయువతకు డ్వాక్రా రుణాల ద్వారా మహిళలకు 60 ఏళ్లుక దాటిన వారికి ఆయుష్మాన్ భారత్ అనుసంధానం ఆరోగ్య హెల్త్ కార్డు లాంటి సంక్షేమ పథకాలతో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా బిజెపి చేయూతనిస్తోందని ఇవన్నీటిని తెలిపి ప్రజలకు బిజెపి సభ్యత్వం చేయించి ఆంధ్ర రాష్ట్రంలో బిజెపిని అగ్రగామిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గక ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదల రమేష్ అవారు బుల్లబ్బాయి నందిగామ జగ్గయ్యపేట సభ్యత్వం ఇంచార్జి పోరుగంటి నరసింహారావు జిల్లా అదికార ప్రతినిధి కేదార్నథ్ శర్మ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు నందిగామ నియోజకరవ్గ అసెంబ్లీ కన్వీనర్ తొర్లింకొండ సీతారామయ్య కో కన్వీనర్ శ్రీనివాసరావు మూడు మండల అధ్యక్షులు గుత్తా బాలకృష్ణ మనోజ్ సుబ్బారావు నందిగామ ప్రముఖ కామేశ్వరరావు సీనియర్ నాయకులు గోనెల సత్యనారాయణ ముక్కపాటి నరసింహారావు శివ రమాదేవి లక్ష్మణ్ కృష్ణ మేకల రోజా పాల్గొన్నారు.



# ఎన్ఇసిలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** ఎన్ఇసి కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు హాజరయ్యారు. వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు సాంకేతిక విద్యను నాణ్యతగా బోధిస్తున్నామన్నారు. పాఠ్యాంశాలతో పాటు ఇతర అంశాలలోనూ వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. విజయాన్ని సాధించేందుకు ఆత్మవిశ్వాసం ముఖ్యమన్నారు. నైతిక విలువలను పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సునీల్, డాక్టర్ హరికృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

**ఎ కొండూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం ఎన్‌డిఎ ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకుని విజయవంతంగా ముందుకు సాగుతున్న సందర్భంగా రాష్ట్ర విజనరీ సిఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ శ్రేణులు నాయకులు ప్రచార పత్రాలతో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరిస్తూ ముందడుగు వేశారు. కూటమి ప్రభుత్వంపై వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కృష్ణారెడ్డి ఒక సైకో కుట్రగా అభివర్ణించారు. సైకో కుట్రను ఏ మాత్రం నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఈ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని చంద్రబాబు ఎన్నికల్లో ప్రకటించిన సూపర్-6 పథకాలను సూపర్ హిట్‌గా అమలుచేస్తారని కృష్ణారెడ్డి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసరావు, ఒంటేరు రామారావు జనసేన నాయకులు గ్రామ పంచాయతీ సెక్రటరీ మరీదు నాగబాబు, సచివాలయ సిబ్బంది, ఆరోగ్యసిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు కాకర్ల సుజాత, లక్ష్మి, పి.పద్మ, సిబ్బంది, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**తిరువూరు, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించినట్లు తిరువూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రేష్మా బేగం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే బాలికలకు ప్రతి గురువారం ఐరన్ మాత్రలు పంపిణీ (డబ్ల్యుఐఎఫ్ఎస్) కార్యక్రమంలో భాగంగా 10 నుంచి 19 సంవత్సరాలలోపు బాలికల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేయడానికి రక్త నమూనాలు సేకరించినట్లు వైద్యాధికారి తెలిపారు. దీనిలో బాగంగా బాలికల ఎత్తు, బరువులను కూడా నమోదు చేసినట్లు తెలిపారు. బాలికల పేగుల్లో నులిపురుగులు చేరడం, పోషకాహార లోపం, ఋతుక్రమం వల్ల ఆడపిల్లల్లో రక్తహీనత ఏర్పడడానికి కారణమని బాలికల్లో రక్తహీనత నివారణ చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమం చేపట్టిందని రేష్మాబేగం తెలిపారు. శుక్రవారం తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, యుపిహెచ్ ఆరోగ్య పర్యవేక్షకురాలు ఎస్‌కె ఆషాభి, ఎఎన్ఎంలు, వార్డు హెల్త్ సెక్రటరీలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.




# ఉపాధి అవకాశాలకు బహుళ నైపుణ్యాలే కొలమానం : కోడ్ నెక్స్ సిఇఓ పవన్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** విద్యార్థుల ఉపాధి అవకాశాలకు బహుళ నైపుణ్యాలే కొలమానమని కోడ్ నెక్స్ సిఇఓ పవన్ అన్నారు. పట్టణంలోని జెఆర్‌సి, విశ్వభారతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి ఉపాధి మార్గాలుచూపే శిక్షణా కార్యక్రమాలను జెఆర్‌సి విద్యాసంస్థల ఛైర్మన్ నరసింహారావు ప్రారంభించారు. యాజమాన్య ప్రతినిధులతో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో కోడ్ నెక్స్ సిఇఓ పవన్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు విరివిగా ఉపాధి అవకాశాలను పొందడానికి పాఠ్యాంశాలే కాకుండా బహుముఖ సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని ఆయన అన్నారు. జగ్గయ్యపేటలో మొట్టమొదటిసారి విశ్వభారతి డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు నేటి కంప్యూటర్ యుగంలోని నూతన నైపుణ్యాలపట్ల, ఉపాధి మార్గాలను చూపే శిక్షణను ప్రారంభించటం అభినందనీయమని విద్యార్థులకు ఈశిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్ అన్నారు. అలాగే డిగ్రీ విద్యార్థులు కూడా ఆత్మస్థైర్యంతో డిగ్రీకోర్సులపట్ల ఆకర్షితులు అయ్యేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు చాలా అవసరమని కళాశాల ప్రిన్సిపాల్, వైస్-ప్రిన్సిపాల్స్ కెవన్ రమేష్, జెల్లా తిరుపతిరావు, వివిఎల్ నారాయణరావు సంతోషం వ్యక్తంచేశారు.



# భారతీయ జనతాపార్టీ సభ్యత్వాల నమోదుకు అపూర్వ స్పందన

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడి పరిపాలనపట్ల ప్రజల్లో చైతన్యం విస్తృతమైందని, భారతీయ జనతాపార్టీ సభ్యత్వాల నమోదుకు అపూర వ్ స్పందన లభిస్తోందని ఆ జిల్లాపార్టీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ కూడలిలో శుక్రవారం ఏర్పాటుచేసిన శిబిరంలో పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈకార్య క్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సీనియర్ న్యాయవాది అన్నెపాగ ప్రపుల్లశ్రీకాంత్, మాదాల రమేష్, ఎన్‌టిఆర్ జిల్లా సభ్యత్వనమోదు కో-ఇన్‌ఛార్జి పారుగింటి నరసింహారావు, సీనియర్ నేత, జిల్లా కోర్ కమిటి సభ్యులు కీసర రాంబాబు, జిల్లా కోశాధికారి అవ్వారు బుల్లఅబ్బాయి, రాష్ట్ర యువమోర్చా సభ్యత్వాల కో-ఇన్‌ఛార్జి గుటిక శివకృష్ణారెడ్డి, పట్టణ సభ్యత్వనమోదు ఇన్‌ఛార్జి యాంపొంగు రాజా, మండల నేత దండు సుబ్బరాజు, పాపినేని వీరబాబు, చేపూరి వెంకటాచారి,పళ్ళ శాంతారావు, మేడూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీకృష్ణ, గొల్లపూడి మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.




# అందరికీ ఆదర్శనీయం ఎలమంచిలి కనక రత్నమ్మ

## -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** తనకు ఉన్న దానిలో పలువురికి దానం చేయాలని ఆలోచన రావడం నిజంగా అభినందనీయమైనదని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయం నందు శుక్రవారం నాడు నందిగామ పట్టణ 14 వ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు యలమంచిలి కనకరత్నమ్మ ను 13 మరియు 14 వార్డులకు చెందిని ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి శాలువాతో సత్కరించిన శాసనసభ్యుతు తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 90 ఏళ్ల వయసులో మానవసేవయే మాధవసేవ అంటూ ఇటీవల అకాల వర్షాల వరదల వలన ముంపుకు గురైన వరద బాధితుల సహాయార్థం నిత్యవసర సరుకులు మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు కనకరత్నమ్మ వారికి వచ్చే నెలవారి పెన్షన్ 50 వేల రూపాయలలో 30 వేల రూపాయల విరాళంగా ఇచ్చి అందరికీ ఆదర్శప్రాయాన్నీ మయ్యారు. కనకరత్నమ్మ ని ఆదర్శప్రాయంగా తీసుకుని ఇటీవల సంభవించిన ముంపునకు చాలామంది ఎన్డీఏ కూటమి నేతలు ముందుకు వచ్చి బాధితులను ఆదుకున్నారు. ఇంత పెద్ద వయసులో కూడా పరులకు సహాయ పడాలని ఆమెకు ఉన్న తపన నిజంగా అభినందనీయం కనకరత్నమ్మకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అవినీతి, టుక్డే టుక్డే పార్టీ కాంగ్రెస్

## మహారాష్ట్ర వార్ధాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ

**వార్ధా, సెప్టెంబరు 20:** దేశంలో అత్యంత అవినీతికరమైనపార్టీ కాంగ్రెస్ పార్టీ అని టుక్‌డే టుక్‌డే గ్యాంగ్, అర్బన్ నక్సల్‌లా పార్టీ నేతలు ఉన్నారని, వారితోనే ఆపార్టీ కొనసాగుతోందని ప్రధాని నరేంద్రమోడీ ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ వంటి మహనీయుల భాగస్వామ్యం ఉన్న ఆనాటి కాంగ్రెస్‌పార్టీ నేడు మచ్చుకైనా కనిపించదని ఆయన గుర్తు చేసారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. పిఎం విశ్వకర్మస్కీం ప్రారంభించి ఏడాది అయిన సందర్భంగాజరిగన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్వేష భూతం ఇపుడు కాంగ్రెస్ పార్టీని ఆవహించిందని నేటి కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి అనేది అంతరించి పోయిందని మోడీ అన్నారు. భారత్ వ్యతిరేక అజెండాతో కాంగ్రెస్ నాయకులున్నారని, వారు విదేశాల్లో చేస్తున్న ప్రసంగాలే ఇందుకు కారణమని చెప్పారు. రాహుల్‌గాంధీ పేరును ప్రస్తావించకుండా పరోక్షంగా ఆయనపై విమర్శలు చేసారు. రిజర్వేషన్ల రద్దు చేస్తున్నారంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోడీ తిప్పికొట్టారు. దేశంలో ఏదైనా అవినీతిపార్టీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆకుటుంబ పార్టీ మాత్రమేనని చురకలు వేసారు. కాంగ్రెస్ పార్టీ గణపతి పూజను కూడా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. గణేశ పూజకు తాను వెళితే కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలంటూ విమర్శించిందని, గణపతి బప్పా ను కర్ణాటకలో పోలీస్ వ్యాన్‌లో ఉంచారని, ఆయన గుర్తుచేసారు. కాంగ్రెస్ అనుబంధ పార్టీలు కూడా మహారాష్ట్రలో మౌనంగా ఉన్నాయని, గణపతికి జరిగిన అవమానంపై నోరు మెదపడంలేదని ఆరోపించారు. మహారాష్ట్రలో వారి ద్వంద్వవైఖరిని గమనిస్తున్నామని అవాస్తవాలు, నమ్మకద్రోహాలు వంటివి కాంగ్రెస్ పార్టీకి హాల్‌మార్క్ లాంటివని అన్నారు. అందువల్లప్రజలు కాంగ్రెస్ పార్టీపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీరైతులను కేవలం రాజకీయాలు, అవినీతికోసం వాడుకుంటున్నాయని మరోసారి ధ్వజమెత్తారు. అలాంటి పార్టీలకు మరోసారి



అవకాశం ఇవ్వకూడదని రైతులను దెబ్బతీసిందని, ఎన్నికల హామీలను కూడా నెరవేర్చలేకపోయిందని అన్నారు. ఎస్సీఎస్టీ ఒబిసి కేటగిరీలు ప్రధాని విశ్వకర్మ పథకంనుంచి భారీగా లబ్ధిని పొందాయన్నారు. గతప్రభుత్వాలు విశ్వకర్మ సామాజిక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీఎస్టీ, ఒబిసిల అభివృద్ధిని ఎప్పుడూ ఆకాంక్షించిన దాఖలాలు లేవన్నారు. వీరు కేవలం చేతివృత్తులకు మాత్రమే పరిమితం కాకుండా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కూడా భారత్‌లోని సాంప్రదాయ నైపుణ్యాలను తొక్కిపెట్టారని, మహాత్మాగాంధీ గ్రామీణ సాంప్రదాయ నైపుణ్యాలకు ఎక్కువ ప్రోత్సాహం ఇచ్చారని విశ్వకర్మ సామాజిక వర్గానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎప్పుడూ న్యాయం జరగలేదని, తమ ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇచ్చిందన్నారు. గత ఏడాదికాలంగా సుమారు 20 లక్షలమంది 18 వృత్తులకు చెందిన వారిని విశ్వకర్మ పథకానికి అనుసంధానం చేసామని, ఎనిమిది లక్షల చేతివృత్తుల కళాకారులు వృత్తినైపుణ్యంలో తర్ఫీదు పొందారన్నారు. అంతేకాకుండా ఇక్కడే ప్రధానిమోడీ ఆచార్య చాణక్య స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ప్రారంభించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంతోపాటు మహిళలకోసం స్టార్టప్ పథకంగా పుణ్యశ్లోక్ అహల్యాదేవి హోల్కార్ పథకాన్ని కూడా ప్రారంభించారు. పిఎం మిత్రా పార్కు అంటే పిఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్స్, అండ్ అపరెల్ పార్క్‌ను మహారాష్ట్రలోని అమ్రావతిలో ప్రారంభించారు. విశ్వకర్మ పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా స్మారక తపాలా బిళ్లను విడుదల చేసారు.



# కొలీజియం అంటే సెర్చికమిటీ కాదు

## కేంద్రానికి సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సుప్రీంకోర్టులో కొనసాగుతున్న కొల్లిజియం అంటే సెర్చికమిటీ లాంటిది కాదని తాము చేసిన సిఫారసులను మరోసారి పునఃసమీక్షించుకోవడం అనేది ఉండదని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. కొల్లీజియంకు ఒక ప్రత్యేక హోదా ఉందని, రాజ్యాంగపరంగానే రక్షణ ఉందని ఒకసారి సిఫారసుచేసిన తర్వాత వాటిని ఆమోదించడం లేదా వద్దనడం అనేది కొల్లిజియంకు మాత్రమే ఉంటుందని చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అటార్నిజనరల్ వెంకటరమణికి తెలిపారు. అటార్నిజనరల్ అంటే కేంద్రం తరపున వాదించే అత్యున్నత న్యాయాధికారి కావడంతో ఆయనకే చీఫ్‌జస్టిస్ చురకలు వేసారు. చీఫ్‌జస్టిస్‌తోపాటు బెంచ్‌పై జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలు వెంకటరమనిని తాము చేసిన సిఫారసులను నోటిఫై చేయడంలో వస్తున్న ఇబ్బందులు, తమ సిఫారసుల స్థాయి ప్రగతిని కూడా ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కేంద్రం వద్ద ఇప్పటికే సిఫారసుచేసిన న్యాయమూర్తుల జాబితా ఎంతో పెద్దది ఉందని వాటిని కేంద్రం సత్వరమే నోటిఫై చేయాలని న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ అన్నారు. కేవలం ఈ కొల్లిజియం సిఫారసులపైనే ఏళ్లతరబడి సుప్రీంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మేం పదేపదే సిఫారసుచేసిన పేర్లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నది తెలియజేయాలని, ఒక చార్టురూపంలో ఇవ్వాలని టాప్‌కోర్టు అటార్నిజనరల్‌ను ఆదేశించింది. వచ్చేవారానికి విచారణను వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు మరికొంత సమయం వేచి చూద్దామని, ఈ నియామకాల్లో కొన్ని పరిశీలనలో ఉన్నాయని, దేశంలోని హైకోర్టుల చీఫ్‌జస్టిస్‌ల నియామకాలు సత్వరమే వస్తున్నట్లు చెపుతున్నారని అందువల్ల వేచి చూద్దామని సుప్రీం వెల్లడించింది. ఉన్నతస్థాయి న్యాయవ్యవస్థలో నియామకాలు, బదలీలకు సంబంధించి వస్తున్న విచారణలను ఒక వారం రోజులపాటు వాయిదా వేయాలని కేంద్రం సుప్రీం కోర్టుకు విజ్ఞప్తిచేసింది. దీనివల్ల ఒక సమగ్ర నివేదికతో తాను మళ్లీ హాజరుకాగలనని ఎజి వెంకటరమణి చెప్పారు. 2015లోనే ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కేంద్రం ప్రతిపాదించిన జాతీయ న్యాయనియామకాల కమిషన్ ఏర్పాటును నిలిపివేస్తూ తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టులోని ప్రతి న్యాయమూర్తి కూడా రాష్ట్రపతి నియమిసానతరని రాష్ట్రపతి ముద్ర,సంతకంతోనే వస్తాయని కేవలం రాష్ట్రపతికి మాత్రమే ఆ వెసులుబాటు ఉందని చెపుతూ ఎన్‌జెఎసిని కొట్టివేసింది.

# శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు: నేడే పోలింగ్





**కొలంబో, సెప్టెంబరు 20:** రెండేళ్ల క్రితం తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంతో అతలాకుతలమైన శ్రీలంక ఇప్పుడిప్పుడే సవాళ్ల నుంచి బయట పడుతోంది. ఈ క్రమంలో కొత్త సారథిని ఎన్నుకునేందుకు సిద్ధమైంది. శనివారం జరిగే అధ్యక్ష ఎన్నికల్లో 1.7 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారు. దివాలా అంచున ఉన్న శ్రీలంకను గట్టెక్కించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న రణిల్ విక్రమసింఘే మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుండగా.. పలువురు విపక్ష నేతలు కూడా తీవ్ర పోటీ ఇస్తున్నారు.

**తొలిసారి త్రిముఖ పోటీ:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల బరిలో 38 మంది అభ్యర్థులు ఉన్నారు. వారిలో ముగ్గురి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘేకు నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) నేత అనుర కుమార దిస్సనాయకే (56), ప్రతిపక్ష నేత, సామగి జన బలవేగాయ పార్టీ నేత సాజిత్ ప్రేమదాస (57) గట్టి పోటీ ఇస్తున్నారు. 1982 నుంచి శ్రీలంక అధ్యక్ష ఎన్నికల చరిత్రలో త్రిముఖ పోటీ నెలకొనడం ఇదే తొలిసారి అని విశ్లేషకులు చెబుతున్నారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగిపోవడానికి కారణంగా భావించే రాజపక్స కుటుంబ నుంచి నమల్ రాజపక్స బరిలో ఉన్నారు. మహింద కుమార్ నమల్.. మాజీ ఆర్థిక మంత్రి బాసిల్ రాజపక్స స్థాపించిన ఎస్‌ఎల్‌పిపి పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నప్పటికీ ఆయనకు అంతగా ఆదరణ లేదనే చెప్పవచ్చు.

**రణిల్ ధీమా**

ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్లాడిన సమయంలో దేశ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన రణిల్ విక్రమసింఘే (75) అనేక సంస్కరణలు చేపట్టారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నిబంధనలకు లోబడి ఉండటంతో అవి ప్రజాదరణ పొందలేదని చెబుతారు. అయినప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పతనం కాకుండా చూడటంలో ఆయన చర్యలు దోహపడినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇటీవల ఎన్నికల ప్రచార సభలో రణిల్ విక్ర మసింఘే మాట్లాడుతూ తాము ప్రవేశపెట్టిన సంస్కరణలతో దేశాన్ని దివాలా అంచున నుంచి కాపాడామని, మున్ముందు మరింత సమర్థంగా పనిచేస్తామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు.

**ఆయనవైపే మొగ్గు..?:** అనధికార ఒపీనియన్ పోల్స్ ప్రకారం ఈ పోటీలో అనురకుమార దిస్సనాయకే ముందంజలో ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. అవినీతి వ్యతిరేక నినాదాన్ని ప్రధానంగా ప్రస్తావించడం, దీంతో యువత నుంచి భారీ మద్దతు లభిస్తున్నట్లు తెలుస్తోంది. 2020 పార్లమెంటరీ ఎన్నికల్లో ఆయనకు కేవలం మూడు శాతం ఓట్లు వచ్చాయి. విక్రమ సింఘేకు రెండుశాతం, అత్యధికంగా ప్రేమదాసకు 25 శాతం ఓట్లు లభించాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో తాను 20 లక్షల మెజారిటీతో విజయం సాధిస్తానని ప్రేమదాస ధీమా వ్యక్తం చేస్తున్నారు.

2020 పార్లమెంటరీ ఎన్నికల్లో ఈ ముగ్గురు ముఖ్యనేతలు ఎదురుదెబ్బలు తిన్నవారేనని.. అందుకే మునుపటి అధ్యక్ష ఎన్నికల అన్నింటికంటే ఇవి భిన్నమైనవని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈసారి మైనారిటీ తమిళుల సమస్య ఏ ఒక్కరి ఎన్నికల అజెండాలో లేదన్నారు. ఐఎంఎఫ్ ఉద్దీపన సంస్కరణలకు లోబడి పనిచేస్తామని ఈ ముగ్గురు అభ్యర్థులు చెప్పిన విషయాలను గుర్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, శ్రీలంకలో దాదాపు 1.7 కోట్ల మంది ఓటర్లు నమోదు చేసుకోగా.. 13,421 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. విక్రమ సింఘే సహా మొత్తం 38 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. ప్రాధాన్యత క్రమంలో ముగ్గురు అభ్యర్థులకు ఓటు వేయవచ్చు.

# మహిళా న్యాయవాదిపై జడ్జి వివాదాస్పద వ్యాఖ్యలు: సుప్రీంకోర్టు సీరియస్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** ఓ కేసు విచారణ సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటక హైకోర్టు జడ్జిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై కర్ణాటక హైకోర్టు నుంచి సర్వోన్నత న్యాయస్థానం నివేదిక కోరింది. ఇటీవల ఓ భూ వ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమేకాక, ఈ కేసును వాదించిన మహిళా న్యాయవాది పైనా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. కోర్టుల్లో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వ్యక్తం చేసింది. కోర్టు కార్యకలాపాలను పర్యవేక్షించడంలో సోషల్ మీడియా చురుకైన పాత్ర పోషిస్తున్నప్పుడు న్యాయస్థానాల వ్యాఖ్యానాలు చట్టాలకనుగుణంగా మర్యాదపూర్వకంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది.

కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలపై దృష్టిసారించాం. దీనిపై కర్ణాటక హైకోర్టు నుంచి నివేదిక అడిగాం అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తాము కొన్ని ప్రాథమిక మార్గదర్శకాలను నిర్దేశించవచ్చని చెప్పారు. ఓ భూవ్యవహారంలో యజమాని, అద్దెదారు మధ్య వివాదానికి సంబంధించిన కేసులో కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇక ఈ కేసులో మహిళా న్యాయవాదికి ప్రత్యర్థి వర్గం గురించి చాలా తెలుసని అనిపిస్తోందంటూ ఆమెపై జడ్జి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.

# కేజ్రీవాల్‌కు ప్రభుత్వ నివాసం కేటాయించాలి

## ఆప్ ఎంపి రాఘవ్ ఛద్దా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అయిన అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రభుత్వ వసతిగృహాన్ని కల్పించాలని ఆప్ డిమాండ్ చేసింది. ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్‌ఛద్దా మాట్లాడుతూ కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖకు తమ పార్టీ తరపున లేఖ రాస్తున్నామని తెలిపారు. ఒకటిరెండురోజుల్లోనే కేజ్రీవాల్‌కు అధికారిక నివాసాన్ని కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ వారంలోనే కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసారు. తన అధికారనివాసం నుంచి 15రోజుల్లోపు ఖాళీచేసి వెళతామని కూడా ప్రకటించారు. అయితే రాఘవ్‌ఛద్దా మాట్లాడుతూ ప్రతి జాతీయ పార్టీకి రెండు వనరులు పొందే హక్కు ఉందని, ఒకటి పార్టీ కార్యాలయానికి రెండోది ఆ పార్టీ అధిపతికి కూడా నివాసం పొందే హక్కు ఉందని అన్నారు. ఆపార్టీ ఢిల్లీకేంద్రంగా పని చేస్తున్నందున తమ అధినేతకు అధికారనివాసం పొందే వెసులుబాటు ఉందన్నారు. ఆప్ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత 2022లో జాతీయ పార్టీ హోదాను పొందింది. ఓట్లశాతం పెరగడంతో పార్టీకి జాతీయ హోదా వచ్చింది. కేంద్రం ఆప్‌కు రెండేళ్ల తర్వాత కోర్టు జోక్యంతో పార్టీ ఆఫీసును కేటాయించింది. రవిశంకర్ శుక్లాలేన్‌లోని కొత్త ఆఫీసులోనఇ పార్టీ మారింది. అంతకుముందువరకూ డిడియు మార్గ్ కార్యాలయంలో ఉండేది. ఎలాంటి జాప్యం లేకుండా నిబంధనలు పాటించాలని రాజకీయ వివక్షకు తావులేకుండా వ్యవహరించాలని రాఘవ్‌చద్దా కేంద్రాన్ని కోరారు. దేశంలో మొత్తం ఆరు జాతీయ పార్టీలున్నాయి. బిజెపినుంచి జెపినడ్డా, కాంగ్రెస్‌నుంచి మల్లిఖార్జున్, బిఎస్‌పి నుంచి మాయావతిలకు ఢిల్లీలో ప్రభుత్వం వారికి వసతిని కల్పించింది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం సత్వరమే స్పందించి నివాసం కల్పిస్తే ఆప్ న్యాయపరమైన పోరాటానికి వెళ్లబోదని రాఘవ్‌ఛద్దా తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామా ఆమోదం పొందిన వెంటనే అధికారికంగా లభించిన అన్ని సౌకర్యాలను వదులుకుంటారని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయన అన్నింటిని త్యజించి వేరే నివాసానికి వెళతారని రాఘవ్‌ఛద్దా తెలిపారు. ఆయనకు ఎలాంటి స్థిరాస్థి, సొంత ఇల్లు కూడా లేదని, జాతీయ పార్టీ కన్వీనర్‌గా ఉన్న కేజ్రీ వాల్‌కు ప్రభుత్వ వసతి పొందే హక్కు ఉందని, కేంద్రం వెంటనే స్పందించాల్సి ఉందని ఛద్దా అన్నారు.

# హెజ్బుల్లా స్థావరాలపై యుద్ధ విమానాలతో దాడి

## 1000 రాకెట్లు ధ్వంసం చేశాం: ఇజ్రాయెల్

**బీరూట్, సెప్టెంబరు 20:** లెబనాన్‌లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల నేపథ్యంలో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. హెజ్‌బొల్లాను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఐడిఎఫ్ వైమానిక దాడులకు దిగింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఇప్పటివరకు దాదాపు వంద రాకెట్ లాంఛర్లలో ఉన్న వెయ్యి రాకెట్లను ఇజ్రాయెల్ భూభాగంపై దాడి చేసేందుకు సిద్ధం చేయగా.. వాటిని నిర్వీర్యం చేసినట్లు తెలిపింది. హెజ్‌బొల్లా సభ్యులకు చెందిన పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల ఘటన నేపథ్యంలో ఈ సంస్థ అధిపతి హసన్ నస్రల్లా గురువారం ప్రసంగించారు. ఆ సమయంలోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం గమనార్హం.

**యుద్ధ విమానాలతో అమెరికా సిద్ధం:** ఇజ్రాయెల్–



హమాస్ ఘర్షణలతో దాదాపు యేడాదికాలంగా పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఇప్పుడు ఈ యుద్ధం లెబనాన్‌కూ విస్తరించనుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అమెరికా అప్రమత్తమైంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో యేడాది నుంచి తమ సైన్యాన్ని మోహరించిన అగ్రరాజ్యం తాజా పరిణామాలతో అలర్ట్ అయ్యింది. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని హెజ్‌బొల్లా శపథంచేయడంతో యుద్ధ విమానాలు, నౌకలు, బలగాలతో సిద్ధమవుతోంది. **పేజర్లపై ఖతార్ ఎయిర్‌లైన్స్ నిషేధం:** పేజర్లు, వాకీటాకీల పేలుళ్లతో అప్రమత్తమైన లెబనాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తమ దేశం నుంచి వెళ్లే విమానాల్లో పేజర్లు, వాకీటాకీలు తీసుకుపోవడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. అటు ఖతార్ ఎయిర్‌లైన్స్ కూడా దీనిపై ప్రకటన చేసింది. లెబనాన్ ఆదేశాలకు అనుగుణంగా బీరుట్ నుంచి రాకపోకలు సాగించే తమ విమా నాల్లో పేజర్లు, వాకీటాకీలను నిషేధిస్తున్నట్లు వెల్లడించింది. తదుపరి నోటీసులు ఇచ్చేంతవరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపింది.

# ఆప్ మద్దతులేకుండా ఏపార్టీ ప్రభుత్వంలోకి రానేరాదు

## హర్యానా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్

**చండీఘర్, సెప్టెంబరు 20:** ఆమ్ ఆద్మీపార్టీ మద్దతు లేకుండా హర్యానాలో ఏపార్టీకూడా ప్రభుత్వం ఏర్పాటుచేయలేదని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టం చేసారు. వచ్చేనెల ఐదో తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలకోసం ఆయన హర్యానాలో ఎన్నికల ప్రచారం షురూ చేసారు. హర్యానా ప్రజలు మార్పుకోరతున్నారని ఆప్ మద్దతులేకుండా హర్యానాలో ఏ ప్రభుత్వం వచ్చే అవకాశం లేదని జోస్యం చెప్పారు. ఆప్‌కు ఎన్నికల్లో ఎన్ని స్థానాలు వస్తాయో కూడా తాను లెక్కించానని, ఆప్ మద్దతు లేకుండా ప్రభుత్వంరావడం కష్టం అని చెప్పారు. అప్ అభ్యర్థి ఆదర్శపాల్ గుజ్జర్‌కు మద్దతుగా హర్యానాలోని జగధారిలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు.ప్రజలు కేజ్రీవాల్ నిజాయితీపరుడు కాదని భావిస్తే మాకు ఓటు వేయరని, తాను నిజాయితీపరుడని నమ్మితే తనకే ఓటు వేయాలని ఆయన కోరారు. ఢిల్లీప్రజలు




మళ్లీ తనను ఎన్నుకుంటేనే తాను మళ్లీ సీఎం కుర్చీలోకి వస్తానని అన్నారు. సీఎం కుర్చీలో కావాలనుకుంటే కొనసాగగలనని కానీ అది సుతరాము ఇష్టంలేదని, ప్రజలు నిర్ణయించాలని అందుకే రాజీనామా చేసానని అన్నారు. ఏ నాయకుడికి అయినా ఈస్థాయి ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు.ఇదిలా ఉంటే అంబాలా కంటోన్మెంట్‌ప్రాంతం నుంచి పోటీలో ఉన్న మాజీ హోంమంత్రి అనిల్‌విజ్ కేజ్రీవాల్‌పై విమ ర్శల దాడిచేసారు. ఆపార్టీయే పంజాబ్‌లో అధి.కారంలో ఉందని,హర్యానా వాటా జలాలను విడుదల చేయించాలని డిమాండ్‌చేసారు. ఇక్కడి ప్రజలకు మంచినీరు కూడా ఇవ్వలేని కేజ్రీ వాల్ ఇంకేమి తెస్తారని ఆయన మండిపడ్డారు.

# వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ వాయుసేన దళాల డ్రోన్ బాంబింగ్

## కీలక ఉగ్రకమాండర్ హతం

**రమల్లా, సెప్టెంబరు 20:** ఇజ్రాయెల్‌కు చెందిన వాయుసేన జరిపిన దాడిలో వెస్ట్‌బ్యాంక్‌లోని క్వాబాటియా నగరంలోని కీలక ఉగ్ర కమాండర్ హతమయ్యాడు. ఈ విషయాన్ని ఐడిఎఫ్ ప్రకటించింది. జెనిన్ సమీపం లోని క్వాబాటియా వద్ద జరిగిన కాల్పుల్లో నలుగురు గన్‌మెన్‌లను మట్టు బెట్టారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికి మరికొంత మంది ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు మొదలుపెట్టారు. దీంతో ఐడిఎఫ్ దళాలు డ్రోన్ల సాయంతో ఇక్కడ బాంబింగ్ చేశాయి. ఈ ఘటనలో ఓ కారును కూడా పేల్చివేశారు. దానిలో భారీగా ఆయుధాలు, మందు గుండు ఉండటంతో అవి కూడా ధ్వంసమ య్యాయి. ఈ ఘటనలో మరణించిన వారిలో క్వాబాటియాలో ఉగ్ర నెట్



వర్క్ కమాండర్ షాదీ జక్రానేహ్ ఉన్నట్లు తేలింది. అతడు ఉత్తర వెస్ట్ బ్యాంక్‌లో చాలా దాడులకు కారణమని తేలింది. మరో ఏడుగురు మోస్ట్ వాంటెడ్ వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపింది. మరోవైపు లెబ నాన్‌పై ఇజ్రాయెల్ విమానాలు ఎడతెరిపి లేకుండా దాడులు నిర్వహిస్తున్నాయి. గురువారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో ఏకంగా 100 రాకెట్ లాంఛర్లను ధ్వంసం చేశాయి. శుక్రవారం మధ్యాహ్నం మరో సారి ఈ దాడులు మొదలైనట్లు వార్తలొస్తున్నాయి. దక్షిణ లెబనాన్‌లో అల్ జబాల్, ఐత్రోన్, ఖఫ్ర కిలాలో ఇవి చోటు చేసుకొన్నట్లు సమాచారం. హెజ్‌బొల్లా సభ్యులకు చెందిన పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల ఘటన నేపథ్యంలో ఈ సంస్థ అధిపతి హసన్ నస్రల్లా గురువారం ప్రసంగించారు. ఆ సమయంలోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం గమనార్హం. తాజాగా పేజర్లు, వాకీటా కీలను బీరూట్ విమానాశ్రయంలో నిషేధించారు.


వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

21-9Pg6exHMNWJQE.qxd:21-9Pg6exHMNWJQE.qxd 01/01/01 10:28 AM Page 1



## 2029వరకు ఎటువంటి అభివృద్ధి చేయబోతోందో నివేదికనివ్వాలి : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాత వార్త** 2024 నుండి 2029 వరకు ఎటువంటి అభివృద్ధిని విజయవాడ నగరపాలక సంస్థ చేయబోతోంది అన్న అంశాల గురించి ప్రణాళికను సిద్ధం చేసి వాటి కార్యాచరణను చూపిస్తూ అన్ని శాఖాధిపతులు వారి వారి శాఖల నుండి ఒక నివేదికను సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. శుక్రవారం ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో విజన్-2047పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడి ఆశయాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే నగరపాలక సంస్థ అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన సంపూర్ణ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 2047సంవత్సరం నాటికి విజయవాడ నగరపాలక సంస్థ ఎలా ఉండబోతోంది ఎలా ఉండాలనే దానికి ప్రణాళిక కార్యాచరణ గురించి అధికారులతో చర్చించారు.

# ఇచ్చిన ప్రతి హామీ అమలు

**- బంగారుపాళ్యం నుండి దండయాత్రగా మారిన యువగళం పాదయాత్ర - పూతలపట్టు నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టి చూసుకుంటా - తిరుమల-తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడుతాం - ఎన్.కోటూరు ప్రజా వేదిక సమావేశంలో మంత్రి నారా లోకేష్**



బంగారుపాళ్యం ఎన్.కోటూరులో ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజలకు ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**చిత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రజలు గత ఎన్నికల్లో తమపై నమ్మకం పెట్టి 164 అసెంబ్లీ స్థానాలు గెలిపించారని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం ఎన్.కోటూరు గ్రామంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఎస్పీ మణికంఠ చందోలు, పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథరెడ్డి, నగిరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ప్రజాప్రతినిధులు ప్రజలను దూరంగా పెట్టారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నుండి సర్పంచ్ వరకు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించి ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనే భావన ప్రజల్లో వచ్చేలా పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు కుప్పం నుండి తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర బంగారుపాళ్యం నుండి దండయాత్రగా మారి తనను విశాఖపట్నం వరకు నడిపించిందన్నారు. తాను పాదయాత్ర చేస్తుంటే అప్పటి సిఎం వైఎస్ జగన్ జిఓనెం.1 తీసుకువచ్చి అడుగడుగునా అడ్డుకున్నారని, రోడ్లపై సమావేశాలు పెట్టవద్దంటూ జిఓలు జారీ చేశారని, మాట్లాడటానికి సిద్దమైతే స్టూల్, మైక్ లాక్కొని కోర్టులో పెట్టారన్నారు. యువగళం పాదయాత్రలో ప్రజా సమస్య లను తెలుసుకుని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో చర్చించి సూపర్ సిక్స్ మేనిఫెస్టోను సిద్ధం చేయడం జరిగిందన్నారు. పూతల పట్టు నియోజకవర్గం బంగారు పాళ్యంను తన గుండెల్లో పెట్టుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. యువగళం పాదయాత్రలో ప్రతి వంద కిమీలకు ప్రజల సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రజల కోరిక మేరకు బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 3 కోట్ల రూపాయల ఖర్చుతో 5 పడకలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంను ఐదేళ్ళ పాటు పాలించిన ఫేక్ జగన్ వ్యవస్థలను నాశనం చేశారని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజీలో పడవలు వదలి లంక గ్రామాలను ముంచాలని ప్రయత్నించారని, సొంత బాబాయిని హత్య చేసి నిందను చంద్రబాబునాయుడుపై వేశారని, పింక్ డైమండ్ పేరుతో తమపై దుష్ప్రచారం చేశారన్నారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి దేవస్థానంలో పవిత్రమైన ప్రసాదం లడ్డూలో నాణ్యత లేకుండా చేశారని ఆరోపించారు. అలాగే నిత్యన్నదానం నాసిరకం చేశారన్నారు.

# తిరుమల సమాచారం

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి





**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలు దేవదేవుడి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్ష, తెలంగాణా ఎమ్మెల్యే యాదయ్య శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల ఆలయంలో లడ్డూల తయారీలో ఇలా కల్తీ వాడటం మహాపాపమన్నారు.

## 27న దేవర చిత్రం విడుదల విజయవంతం కావాలని వేడుకున్నా

**- సినీదర్శకుడు కొరటాల శివ**



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** అద్భుతంగా తెలుగుప్రేక్షకులు మెచ్చేలా, ఆకట్టుకునేలా నిర్మితమైన దేవర చిత్రం ఈనెల 27న విడుదల కానుందని చిత్రదర్శకుడు కొరటాల శివ తెలిపారు. 27న చిత్రం విడుదల కానున్న సందర్భంగా ముందుగానే ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నానన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని నిర్మించడం జరిగిందన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.




## పచ్చదనం, పరిశుభ్రత పాటించాలి

**- డిఆర్ఎం విజయకుమార్..**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ప్రతి ఒక్కరు ఉండాలంటే నివసించే పరిసరాల్లో పచ్చదనం పరిశుభ్రతలను సమతుల్యంగా ఉంచుకోవలసిన బాధ్యతా ప్రతిఒక్కరిపై ఉందని డిఆర్ఎం ఎం.విజయకుమార్ అన్నారు. స్వచ్ఛత పక్షోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక డీజిల్ షెడ్ రోడ్డులోని అంబేద్కర్ పార్కు వద్ద జరిగిన కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పర్యావరణం, గృహ సంరక్ష అధికారి మణికుమార్, రామకృష్ణ, మంగాచార్యులు తదితరులతో కలిసి శ్రమదానం, మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిషత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించడంతోపాటు, మొక్కలను సుర‌క్షించేందుకునేందుకు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పుడే ప్రశాంత జీవనం సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మురళీకృష్ణ, శ్రీనివాస్, మనోజ్, శ్రావణ్‌కుమార్, వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, జయశంకర్‌చౌహాన్, రామిరెడ్డి, డాక్టర్ మధుసూధన్‌కుమార్, కాప్రీల్ అరోరా, నందగోపాల్, సీనియర్ సబార్డినేట్లు నీలకంఠారెడ్డి, ప్రవీణ్, హరిక్రిష్ణ, ప్రకాష్, గీతాంజలి అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాకు సొమ్ము

**- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**- అక్టోబరు 1 నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు - ధాన్యం అమ్మకం,మిల్లుల ఎంపికలో రైతుకు స్వేచ్ఛ**



నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు వారి ఖాతాలకు సొమ్ము జమ చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అందు కోసం పూర్తి స్థాయిలో సాంకేతిక సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాలను సిద్ధం చేసిందని, ధాన్యం అమ్మకం నుండి మిల్లు ఎంపిక చేసుకునే వరకు రైతుకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చే విధంగా ఈ ప్రణాళికలు ఉండబోతున్నాయని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో రైతుకి భరోసీ ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని తెలిపారు. ఐదేళ్ళ పాలన గురించి ఒక్క రోజు కూడ గర్వంగా చెప్పుకోలేని జగన్మోహనరెడ్డి ఇప్పుడు అద్భుతం చేశామని మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. నిజాయితీ ఉంటే రైతులకు రబీ ధాన్యం బకాయిలు ఎందుకు చెల్లించకుంటా వెళ్ళిపోయారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం అభినుసరించాల్సి న విధివిధానాలపై వర్క్‌షాపును నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతును ఆదుకునే విధంగా రైతు కష్టపడి పండించిన ప్రతి గింజకు భరోసా ఇచ్చే విధంగా అక్టోబర్ 1వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించబోతున్నాం. అందుకు సన్నద్ధంగా పది జిల్లాలకు చెందిన జాయింట్ కలెక్టర్లు,పౌరసరఫరాల శాఖ,మార్కెటింగ్,కో ఆపరేటివ్,వ్యవసాయ శాఖల అధికారులతో వర్క్‌షాపు ఏర్పాటు చేశాం.రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో ఈ వర్క్‌షాపులు నిర్వహిస్తాం.సుమారు 37 లళక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకీ గౌరవం ఇచ్చే విధంగా కనుగోళ్ళ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకండా సాంకేతికను ఉపయోగించి ముందుకు వెళ్ళే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కొనుగోళ్ళు పారదర్శకంగా,ఎలాంటి పొరపాట్లు లేకండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశాం. రైతు సహాయక కేంద్రాల సిబ్బంది,ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందితో పాటు క్షేత్రస్థాయిలో రవాణాకి ఇబ్బందులు లేకుండా పెద్ద సంఖ్యలో లారీలు సిద్దం చేస్తున్నాం. జీపీఎస్‌కి అనుసంధానం చేసి ప్రతి బస్తా ట్రాన్స్‌పోర్టు డేటా తెకలుసుకొనే విధంగా ఏర్పాటు చేశాం.పూర్తి స్థాయిలో సంచులు సిద్దం చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఇచ్చిన మాట మేరకు రైతు ధాన్యం మిల్లరుకు అప్పగించిన 48 గంటల్లోపు వారి బ్యాంకు ఖాతాలకు డబ్బు చెల్లించేందుకు సిద్దమవుతున్నాం.

# బకాసురుని సాగనంపి రాష్ట్రాన్ని కాపాడారు

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భూ బకాసురుని భారీ నుండి కాపాడిన ఘనత మీకే దక్కిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాగులుప్పలపాడు మండలంలో గల మద్దిరాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత చదలవాడ గ్రామంలోని సాయి విష్ణు విలాస్‌లో హెలిప్యాడ్ వచ్చి అక్కడి నుండి రోడ్డు మార్గంలో మద్దిరాలపాడు గ్రామంలోని ఒక బీసీ కుటుంబాలతో పాటు ఓసీ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రసన్నాంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ కార్యక్రమం ప్రారంభించిన సంతనూతలపాడు నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తవుతుందని తెలుగుదేశం పార్టీకి అఖండ మెజార్టీ సాధించిపెడుతుందని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తెలిపారు. అనంతరం గ్రామంలోని యువకులతో తెలుగుదేశం పార్టీ వంద రోజులు పరిపాలన తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఒక పెన్షనర్ తోటి ప్రస్తుత విధానం ఎలా ఉందని తెలుసుకున్నారు. అలానే మద్దిరాలపాడు గ్రామంలో వసతులు గురించి గ్రామస్తులను అడిగి వివరాలు రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూదానికి పాల్పడ్డారని ఆ విధానం అమల్లో ఉంటే తాతలు తండ్రులు ఆస్తులు కూడా వైసీపీ నేతలు స్వాహ అయ్యాయని అందుకే టైటిల్ మ్యాటర్ ఒక సంతకంతో తొలగించామని అందరికి పట్టాదారు పాస్ బుక్కులు త్వరలో రాజముద్రలతో అందిస్తామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇసుక ఉచితంగా అందిస్తున్నామని ప్రధానంగా గుండ్లకమ్మ తదితర ప్రధాన కాలువల నుండి చెరువుల నుండి తీర ప్రాంతాల నుండి ఇసుకను తరలించుకోవచ్చని ఇసుకను పోలీసులు కానీ, ఇతర అధికారులు ఎవరు ఆపడానికి లేదని కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుకతోనే ఉపాధి కలుగుతుందని మిస్ కాల్ అడ్డుకోవడం ఏ అధికారి అయిన చేస్తే తమకు ఫిర్యాదు అందించాలన్నారు. వివిధ దేశాల్లో సంతతి తగ్గిపోతుంది అని మన రాష్ట్రంలో మన దేశంలో సంతాన ఉత్పత్తి పెంచేందుకు అక్కమ్మ చెల్లెలు సోదరులు తోడ్పాటు అందించి రాష్ట్ర అభివృద్ధిలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పురుషులు, మహిళలతో పనులు చేయించకుండా వారి బాధ్యత చేపట్టినప్పుడు అధిక సంతాన ఉత్పత్తికి మహిళలు తోడ్పాటు అందిస్తారని సభలో నవ్వులు కురిపించారు.

## విజయవాడలో బిఐఎస్ సర్టిఫైడ్ ఉత్పత్తుల ఎక్స్‌పో



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న సీనియర్ డైరెక్టర్ ఎంఎజె వినోద్

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** విజయవాడ బ్రాంచ్ కార్యాలయంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగాశుక్రవారం బిఐఎస్ స్టాండర్డ్ క్లబ్ పాఠశాల విద్యార్థుల కోసం సర్టిఫైడ్‌ఉత్పత్తుల ఎక్స్‌పోను బిఐఎస్ సీనియర్ డైరెక్టర్ మరియు హెడ్ ఎంఎజె వినోద్ ప్రారంభించారు. ఎక్స్‌పో స్టాల్లో 50 పైగా ఐఎస్‌ఐ మార్క్, బిఐఎస్ సిఆర్‌ఎస్ మార్క్ వున్న ఉత్పత్తులను విద్యార్థులకు ప్రదర్శించారు. స్టాండర్డ్ క్లబ్ పాఠశాలలనుండి సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బిఐఎస్ సీనియర్ డిప్యూటి డైరెక్టర్ వివేక్ వర్ధన్‌రెడ్డి పూర్తి వివరాలను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో బిఐఎస్‌కు చెందిన భావన్నారాయణ, కృష్ణవీర్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డైవర్షన్ రాజకీయాల్లో చంద్రబాబు దిట్ట

**- సూపర్ సిక్స్ హామీల ఊసే ఎత్తని చంద్రబాబు - తల్లికి వందనం లేదు.. కానీ నాన్నకు ఇంధనం రెడీ - అవినీతిపై సాక్షాత్తు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే రోడ్డెక్కుతున్నారు**

**- వైఎస్సార్సీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**



**అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైవర్షన్ రాజకీయాల్లో దిట్ట అని, టిటిడి లడ్డు, వరదలు ఏదో ఒకటి చెప్పి గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితిలో ఉన్నారని, ఇది మోసకారి కూటమి ప్రభుత్వం అంటూ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. తల్లికి వందనం లేదు గానీ నాన్నకు ఇందనం రెడీ అనే రీతిలో చంద్రబాబు ప్రభుత్వం ముందుకెళ్తోందని, 99 రూపాయలకే క్వార్టర్ మద్యాన్ని ఇస్తా ఉంటున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర కూటమి ప్రజా ప్రతినిధులు మహిళల వద్దకు వెళ్లి ధైర్యంగా చెబుతారా అని ఆయన సవాల్ విసిరారు. వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కు వెళితే.. అవినీతి మూడు అడుగులు ముందు కొచ్చిందని విమర్శించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ 100 రోజులపాలనా వైఫల్యాలను ఎండగట్టారు. ఆయన ఏమన్నారంటే కొత్త ప్రభుత్వానికి ఐదారు నెలలు సమయం ఇవ్వాలని అనుకున్నాం.. కానీ 100 రోజులుగా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలనే బయటకు వచ్చి మాట్లాడుతున్నామన్నారు. జర్మనీ నియంత హిట్లర్ వద్ద గ్లోబెల్స్ అని మంత్రి ఉండేవాడు. అపద్దాలను నిజాలుగా, నిజాలను అపద్దాలుగా ప్రచారం చేసేవాడు. ఈ రోజు గ్లోబెల్స్‌కు మించి పోయేలా కూటమి ప్రభుత్వం తీరు ఉందన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఖజానాలో కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఉంది. అయినా ఆ రోజు మేం రూ.2.27 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశామన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఖజానాలో రూ.7వేల కోట్లుఉంది. అయినా ఈ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేకపోయింది. బహుశా దేశచరిత్రలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టకుండా ఉన్న ప్రభుత్వం ఇది మాత్రమే అని ఆయన విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన హామీకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి వస్తుందన్న కారణం తోనే పూర్తి బడ్జెట్ పెట్టలేదు. ఈ రోజు ఇది మంచి ప్రభుత్వం పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు. అసలు ఏం చేశారని ఈ ప్రభుత్వం మంచిది..? ఖరీఫ్ సీజన్ 10 రోజుల్లో ముగుస్తుంది. ఈ ఏడాది రైతులు అప్పు చేసి పంట సాగు చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే రైతులకు పెట్టుబడి సాయం అందించాం.. కానీ ఈ రోజు రూ.20వేలు ఇస్తా మని చెప్పిన చంద్రబాబు అసలు పట్టించుకోలేదు. ఏరుదాటే వరకు ఓడ మల్లప్ప.. ఏడు దాటాక బోడి మల్లప్ప అనే నైజాం చంద్రబాబుది.

# ఆత్మాభిమానాన్ని కాపాడుకోడానికే రాజీనామ చేస్తున్నా

## మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**ఉదయభానుతోపాటు 13 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు పార్టీకి రాజీనామా**




వైఎస్సార్సీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** విలువలు, విశ్వసనీయతలేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేను, ఆత్మాభిమానాన్ని కాపాడుకోడానికే పార్టీకి రాజీనామ చేస్తున్నానని మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రకటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన కుండ బద్దలు కొట్టినట్లు తన వైఖరిని, ఇంతకాలంగా తన మనసులో గూడుకట్టుకున్న విచారాలు, భరించిన సహనం, అవమానాల నుండి విముక్తి చెందారు. తాను ఎందుకు రాజీనామా చేస్తున్నానో తెలియజేస్తూ వైఎస్ జగన్మోహనరెడ్డికి రాజీనామా పత్రంలో లేఖ రాశారు. సభలో ఉదయభానుతోపాటు ఇరువురు మున్సిపల్ వైస్‌చైర్మన్లతోపాటు 13 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు కూడా వైఎస్ఆర్‌సిపికి రాజీనామా చేస్తూ ఉదయభాన ుతోనే తమ ప్రయాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో విలువలు, విశ్వసనీయత అడుగంటి పోయిందని, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఇంకా ఆపార్టీలో కొనసాగటం ఇష్టంలేక పార్టీకి రాజీనామా చేస్తున్నానని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ ఉదయభాను ప్రకటించారు. రాజీనామ లేఖ సారాంశాన్ని సభలో ఆయనే స్వయంగా చదివి వినిపించారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన గురుతుల్యులు డాక్టర్ వైఎస్ఆర్ అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించానని అన్నారు. వైఎస్ఆర్ మరణం తనను తీవ్రంగా కలచివేసిందని, తర్వాత ఆయన కుమారుడు జగన్మోహనరెడ్డి స్థాపించిన వైఎస్ఆర్‌సిపిలో చేరానన్నారు. పార్టీలో అత్యంత సీనియర్ అయిన తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విచారం వ్యక్తంచేశారు. సిఎంను కలవాలంటే గతంలో నేరుగా వెళ్ళేవాడినని జగన్ సిఎం అయిన తర్వాత రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. జగన్మోహనరెడ్డి చుట్టూ కోటరి ఏర్పడిందని, పార్టీ పెట్టినప్పుడు, ఓదార్పు యాత్రలప్పుడు, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లేని కోటరీ ఇప్పుడు ఏర్పడిందన్నారు. 22వ తేదీన జనసేన అధినేత, ట పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్నట్లు చెప్పారు.

### తిరుపతి లడ్డు తయారీలో వినియోగించే నెయ్యి కల్తీపై సుప్రీం కోర్టు సుమోటుగా కేసు నమోదు చేయాలి

**- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**



**విజయవాడ,సెప్టెంబరు20, ప్రభాత వార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయంలో టీటీడీలో పలు అక్రమాలు చోటు చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ ఆరోపించారు.ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ టీటీడీలో శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీ విషయంపై సుప్రీం కోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు.టీటీడీ ప్రసాదం కల్తీ అంశం అంతర్జాతీయంగా భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.నెయ్యిలో కల్తీ వ్యవహారం దుర్మార్గమైందన్నారు.టీటీడీ ఈవోగా పనిచేసిన ధర్మారెడ్డి పరమ దుర్మార్గుడన్నారు.ఎన్నో అక్రమాలు చేసాడన్నారు.అతను ఐఏఎస్ అధికారిగా కాకుండా గత ప్రభుత్వంలో బంటు లాగా వ్యవహరించాడన్నారు.పార్టీ నేతగా మారి పనిచేసాడన్నారు.తిరుమల వ్యవహారంలో రాజకీయాలు మంచిది కాదన్నారు.

నెయ్యి కల్తీతో టీటీడీలో అక్రమాలపై చర్య అవసరమన్నారు .నెయ్యి ఎక్కడ పడితే అక్కడ కొంటే పలు సమస్యలు తలెత్తుతాయన్నారు.

# ఇన్కమ్ టాక్స్ రిటన్స్‌లో ఉద్దేశపూర్వకంగా చేసే పొరపాట్లకు మూల్యం తప్పదు : ప్రిన్సిపల్ కమీషనర్ సునీత


తెనాలి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : పరిపాలనా పరంగా ప్రతి విభాగంలోనూ మార్పులు సహజమని అదే తరహాలో ఆదాయపన్ను శాఖలో కూడా మార్పులు చోటు చేసుకున్నాయని 2024బడ్జెట్ తరువాత ఆదాయపన్ను శాఖలో వచ్చిన మార్పులు, చేర్పులు పట్ల ఉద్దేశ పూర్వకంగానే చేసే పొరపాట్లకు మూల్యం చెల్లించుకోక తప్పదని విజయవాడ ఆదాయపన్ను శాఖ ప్రిన్సిపల్ కమీషనర్ సునీత బిళ్ళ పేర్కొన్నారు. శుక్రవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ తెనాలి వారి ఆధ్వర్యంలో స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో ఆదాయ పన్ను శాఖ మార్పులు చేర్పులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్యామ్‌రావు కామర్స్ ఉపాధ్యక్షులు ఉప్పల వరదరాజులు అధ్యక్షత వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ కమీషనర్ సునీత బిళ్ళ ముఖ్య అతిధిగా పాల్గొని ఆదాయపైన శాఖలో చోటు చేసుకున్న పలు మార్పులు, చేర్పులను విశ్లేషించారు. ఆదాయపన్ను విధానంలో తరచూ వచ్చే మార్పుల వల్ల చిన్న తరహా వ్యాపారులు చేసుకునే వారు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాట వాస్తవమే అన్నారు. సకాలంలో ఇన్కమ్‌టాక్స్ రిటర్న్సు దాఖలు చేసుకునే విషయంలో




ఆన్లైన్ విధానాన్ని అనుసరిస్తున్న నేటి ఆధునిక యుగంలో బోగస్ రిటర్న్సు దాఖలు చేస్తే వెంటనే అధికారులకు తెలిసిపోతుందని, తద్వారా తగు మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. అడిషనల్ కమీషనర్ ఓఎస్ సుప్రియరావు తెనాలి శాఖాధికారి జి.జి.ఎస్.కిషోర్‌కుమార్ 2024సంవత్సరంలో ఆదాయపన్ను శాఖలో వచ్చిన స్లాబ్ వివరాలను వెల్లడించారు. ఆడిట్ పరిధిలో లేని వ్యాపారులు జులై 31లోగా రిటర్న్సు దాఖలు చేయాలన్నారు. ఆడిట్ పరిధిలో ఉన్న వారు అక్టోబరు 31వరకు రిటర్న్సు దాఖలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. నిజాయితీగా సకాలంలో రిటర్న్సు నమోదు చేసి ఇన్కమ్ టాక్స్ ఇబ్బందులను అధిగమించా లన్నారు. ఆన్లైన్ రిటర్న్సు సబ్మిట్ చేసే విషయం తమ దృష్టికి వస్తున్నాయని వారు తగు మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ప్రస్తుత సమయంలో నోటీసులు నేరుగా ఇచ్చే విధానం కాకుండా ఆన్లైన్ ద్వారా పంపించడం జరుగుతుందని సకాలంలో స్పందించకుంటే ఇబ్బందులు ఉంటాయన్నారు. వ్యాపారులందరూ టెక్నాలజీ పరంగా ముందుకు వెళ్ళాలని, మెయిల్స్ ద్వారా వచ్చే నోటీసులను తెలుసుకుని తగు విధంగా స్పందించాలన్నారు. ఈ విషయంపై ఆడిటర్ రావూరి సుబ్బారావు వ్యాపారులు తరపున వన్‌బై ఎయిట్ నోటీస్ ఆన్లైన్ ద్వారా సకాలంలో తెలుసుకోకపోవడం వల్ల ఎదురైన ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అధికారులను సముచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ విభాగాల వ్యాపార సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయార్థం సిఎం చంద్రబాబుకు చెక్కు అందజేత

నరసరావుపేట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పమిడిపాడు గ్రామ ప్రజలు శుక్రవారం రూ.5 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. విజయవాడ ప్రజల బాధలను చూసి చలించిన గ్రామస్తులు కుల,మతాలకు అతీతంగా ప్రతి



ఇంటి నుండి విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. డాక్టర్ నెల్లూరి రమేష్‌బాబు, డాక్టర్ రొంపిచర్ల ఆంజనేయులు, పూనాటి శ్రీను, ఎస్.పూర్ణచంద్రరావు, బాజీ, టి.శ్రీను, సాంబయ్య తదితరుల సహకారంతో రూ.5 లక్షల చెక్కును అందించారన్నారు. పమిడిపాడు యువతకు, గ్రామ పెద్దలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందనలు తెలిపారు.

# ఎఎన్ఆర్ రూపంతో పోస్టల్ స్టాంపు విడుదల చేయడం హర్షణీయం

## - మా ఎపి అధ్యక్షులు దిలీప్‌రాజా

తెనాలి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి సందర్భంగా ఆయన రూపంతో పోస్టల్ స్టాంపును భారత ప్రభుత్వం విడుదల చేయడం పట్ల మా ఎపి వ్యవస్థాపక సినీ దర్శకులు దిలీప్‌రాజా హర్షం ప్రకటించారు. శుక్రవారం రత్నాకర్ కళ్యాణ మండపంలో శుక్రవారం స్వర్గీయ అక్కినేని శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశానికి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24విభాగాల యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీ దర్శకులు దిలీప్‌రాజా అధ్యక్షత వహించారు. కుమార్ పాంట్స్ అనే కొత్త సుబ్రహ్మణ్యం ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అక్కినేని నాగేశ్వరరావు నటించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసిన మహా నటుడని దిలీప్‌రాజా కొనియాడారు. నటనలో అక్కినేని ఒక విశ్వ విద్యాలయమని అభివర్ణించారు. తాగుబోతులను, ప్రేమలో ఓడిపోయిన వ్యక్తులను దేవదాసుగా కొందరు నేటికీ సంబోధిస్తున్నారంటే ఆ పాత్రలో అక్కినేని నటన ఎవరెస్ట్ అంత ఎత్తులోను మహాసముద్రమంత వైశాల్యంలో ఉండటం జరిగేనని నత్యమని ఆయన పేర్కొన్నారు. దేవదాసు, ప్రేమాభిషేకం, మాయాబజార, మేఘ సందేశం, సినిమాలు తెలుగు చలనచిత్ర సీమలో చెరగని ఖ్యాతి అన్నారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన ఆహార్యానికి తన పాత్రలనే ఎంపిక చేసుకొని ఆయా పాత్రలకు నూరు శాతం న్యాయం చేసినటువంటి పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్, ఫాల్కే, పద్మవిభూషణ్, అవార్డులు అక్కినేనికి వరించాయని, తాజా కేంద్ర ప్రభుత్వం అక్కినేని రూపంతో పోస్టల్ స్టాంపు రూపొందించడం ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు రత్నాకర్ మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు అప్పటి పరిస్థితులు కనుగొనమైనా విధానాలే కాకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా స్వాగతించే వారిని, పార్టీ యానిమేషన్ శిక్షణ తరగతుల ద్వారా అక్కినేనితో కళాత్మకంగా తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెలగా సుభాష్‌చంద్రబోస్, మిలటరీ ప్రసాద్, రావూరి సురేష్‌బాబు, బెల్లంకొండ వెంకట్, కొండముడి జయకర్, డాక్టర్ భూషణం, రమణయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత అక్కినేని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

తెనాలి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల పరిపాలన మీద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలన గురించి టిడిపి నాయకులు ఈదర వెంకట పూర్ణచంద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పట్టణంలోని ఒకటి, రెండు వార్డులలో ఇంటింటికి తిరగి వారి అభిప్రాయాలు సేకరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పనితీరు మీద ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర వెంకట పూర్ణచంద్ ఈ సందర్భంగా తెలిపారు. బుడమేరు పొంగడం వల్ల విజయవాడ వరదకు గురి కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వయస్సును కూడా లెక్క చేయకుండా రాత్రిపగలకనకా వారి బాగోగులు ఇంటికి పెద్ద కొడుకు వలె చూశాడని ప్రతి ఒక్కరూ కొనియాడటం తెలుగుదేశం అభిమానులలో ఎనలేని ఆనందం చోటు చేసుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కన్నెగంటి మురళి, ఈదర పూర్ణచంద్, కాకుమాను సత్యనారాయణ, రామ్మోహన్‌రావు, వేమూరి గౌతమ్, ఈదర రాజమల్లు, ఒకటో వార్డు, రెండోవార్డుల సచివాలయం అడ్మిన్స్ ఆలపాటి నాగార్జున, చొప్పర మాధవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# తిరుమల లడ్డు వివాదంపై సమగ్ర విచారణ జరిపించాలి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి టి.అనంతాచార్యులు

తెనాలి, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త) : ప్రపంచ వ్యాప్తంగా ప్రాధాన్యతను సంతరించు కున్న పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డు తయారీలో జంతువుల కొవ్వు నుండి తీసిన నూనె వాడుతున్నట్లుగా వచ్చిన అభియోగంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి టి.అనంతాచార్యులు పేర్కొన్నారు. శుక్రవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అనంతాచార్యులు మాట్లాడుతూ నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డుకు సంబంధించిన ల్యాబ్ రిపోర్ట్‌లో స్వామివారి ప్రసాదాలకు సరఫరా చేయి నెయ్యి కల్తీ అయినట్లుగా రిపోర్టులు వచ్చాయని భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. నెయ్యి కల్తీలు సోయాబీన్, ఆయిల్, గొడ్డు కొవ్వు నుంచి తీసిన నూనె, చేపల నూనెలు వంటివి కల్తీ జరిగినట్లుగా చెప్తున్నారు అని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు సంపత్‌రాయుడు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానమే నెయ్యి నాణ్యతను తెలుసుకునే ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రసాదాల తయారీలో పవిత్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జాతీయస్థాయిలో ధార్మిక మండలి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో టి.రఘు, కుశల్‌రాజ్‌జైన్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# యడ్లపాడులో ఇది మంచి ప్రభుత్వం

యడ్లపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో శుక్రవారం స్థానిక శాసన సభ్యుల అదేశాలను సారంగా ఇంటింటికి తిరుగుతూ మన మంచి ప్రభుత్వం స్టిక్కర్లను మండల టిడీపి అధ్యక్షుడు కామినేని సాయిబాబు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు పూర్తిఅయిన సందర్భంగా ప్రజలకు పధకాలపై అవగాహన కలుగజే యటం జరిగిందన్నారు. అయనతోపాటు పంచాయితీ అధికారులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# కళాశాలలో నులిపురుగుల మందులు పంపిణీ

యడ్లపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ పర్యవేక్షణలో కళాశాల జాతీయ సేవా సమితి మరియు రాష్ట్ర మెడికల్ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో నులి పురుగుల మందు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి 19 ఏళ్ల విద్యార్థులకు నులి పురుగుల నుంచి రక్షించేందుకు అల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి ఎమ్ సుజన్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



# తిరుమల వివాదంపై సమగ్ర విచారణ జరపాలి

కారంపూడి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: తిరుమల వివాదంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా అనేక దుర్మార్గాలు చేశారన్నారు. భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో జంతువుల నూనె, చేప నూనెలు వాడటం ద్వారా జగన్ ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యహరించిందని ఆయన తెలిపారు. ఈ కేసులో సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన మాజీ ముఖ్యమంత్రి జగన్, అప్పటి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో షాపు దగ్ధం

విజయపురిసౌత్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బేకరీ షాపు దగ్ధమైన సంఘటన మాచర్ల మండలం విజయపురి సౌత్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్‌లోని సి టైప్‌లో నివాసముంటున్న పెద్దారపు సైదులు స్థానిక అంబేద్కర్ సెంటర్లో స్వీట్‌షాపు నిర్వహిస్తున్నాడు. ఉదయం 4 గంటలకు బేకరీ షాపులకు మంటలు వ్యాపించగా స్థానికులు షాపు యజమాని సైదులుకు సమాచారం అందించారు. అనంతరం మాచర్ల ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందజేశారు. ఫైరింజన్ సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా అప్పటికే షాపు మొత్తం దగ్ధమైంది. షాపులోని ఫ్రిజ్, ఫర్నీచర్‌తోపాటు సరకులు మొత్తం కాలిపోవడంతో సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని యజమాని సైదులు చెప్పారు. బేకరీ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సైదులు ఆవేదనతో తెలిపారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం

విజయపురిసౌత్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: స్థానిక ప్రభుత్వవ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం ఎస్ఎంసీ ఛైర్మన్ రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు యు.లక్ష్మి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ప్రతి ఒక్క విద్యార్థి కూడా మొక్కలు నాటాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మండాదిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

వెల్దుర్తి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని మండాది గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వరరెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు గడిచిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. సంక్షోభ సమయంలో అధికార పగ్గాలు చేపట్టి విజయవంతంగా అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తూ ముందుకెళ్లడం హర్షనీయమని అన్నారు. మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పెంచిన పింఛన్లు, ఉద్యోగుల జీతాలు, ముఖ్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడానికి తీసుకున్న చర్యలు ప్రధానమైనవని ఎంపీడీఓ శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం బ్రోచర్లను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శ్రీనివాసరెడ్డి, ఏఓ ప్రసాద్, ఈఓపీఆర్డీ మకట్‌లాల్, గుజ్జల పాపిరెడ్డి, అంకిరెడ్డి పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.



# మంత్రి లోకేష్ సహకారంతో 50మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

మంగళగిరి,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త : మానవవనరులు,ఐటీ,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజి శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న 50మంది మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీచేశారు.టిడిపి కార్యాలయం ఎమ్మెస్సెఎస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు,సర్టిఫికేట్లు పంపిణీచేశారు.63వ బ్యాచ్‌లో 60రోజులపాటు శిక్షణ పొందిన



50మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీచేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ లబ్దిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నారా లోకేష్‌కు ఎంతో రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ కుటుంబంలో మహిళా పాత్ర చాల కీలకమని అలాంటి మహిళ ఏదో ఒక స్వయం ఉపాధి సాధించడం ద్వారా ఆ కుటుంబాలు ఆర్థికంగా నిలబడతాయన్న ఉద్దేశ్యంతో మంత్రి లోకేష్ స్త్రీశక్తి నెలకొల్పి ఉచితంగా మహిళలకు కుట్టుమిషన్లు అందజేసినట్లుగా చెప్పారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత,దుగ్గిరాల ఇన్‌చార్జీ ఎంపిపి షేక్ జబీన్,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,గుంటూరు పార్లమెంట్ తెలుగు మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి ఉన్నం ఝాన్సీరాణి,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# రంధ్రాన్ని పూడ్చండి సారూ..!

పొన్నూరు, సెప్టెంబరు 20,ప్రభాతవార్త: పట్టణంలోని ఇటికంపాడు రోడ్డు తుకారం రైస్ మిల్లు, ఉర్దూ స్కూల్ సమీపంలో సిమ్మెంట్ రోడ్డుపై పెద్ద రంధ్రం పడి ప్రమాదభరితంగా మారింది. దీంతో ఈ రోడ్డు మీద నుంచి నడిచేవారు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిస్తే....ఇంతే సంగతులు....అన్న రీతిగా ఈ రంధ్రం దర్శనమిస్తుంది. పురపాలక సంఘం అధికారులు మాత్రం ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపడంలేదని ప్రజలు చెప్తున్నారు. రాత్రి వేళల్లో ఈ రంధ్రం సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకొల్లలు అనే చెప్పాలి. పాఠశాలకు వచ్చే విద్యార్థులు, ఈ రోడ్డు గుండా ప్రయాణించే పాదచారులు అనేకసార్లు కిందపడిన సందర్భాలున్నాయంటున్నారు. ఇప్పటికైనా పురపాలక సంఘ అధికారులు రంధ్రాన్ని పూడ్చి ఇబ్బందికరంగా ఉన్న సమస్యను పరిష్కరించాలని ఇటికంపాడు రోడ్డు ప్రజలు కోరుతున్నారు.



# పొన్నపాటి పేరిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

నరసరావుపేట టౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి ఆయన తనయుడు పొన్నపాటి విజయ్ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నపాటి లక్ష్మి సామ్రాజ్యం వర్ధంతి సందర్భంగా వారికి



నివాళులర్పించడం జరిగిందన్నారు. అదే విధంగా అనాథ ఆశ్రమాలు, పేద విద్యార్థులకు సహాయక కార్యక్రమాలు చేశామన్నారు. నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమాలకు సహకారం అందించినవారికి పొన్నపాటి ఈశ్వరరెడ్డి, పొన్నపాటి విజయ్, ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలకు విద్యార్థులు ఎంపిక

నరసరావుపేట, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త : మండలంలోని ఉప్పలపాడు జెడ్పీహైస్కూల్లో జరుగుతున్న మండలస్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేశారు. కబడ్డీలో విజేతలుగా అండర్-14లో బాల బాలికల విభాగంలో ఉప్పలపాడు జట్టు, అండర్-17లో గరల్స్ కబడ్డీలో ఎస్‌బిఆర్ మున్సిపల్ హైస్కూల్, బాయ్స్‌లో సింధూ హైస్కూల్ ఎంపికైంది. ఖోఖోలో అండర్-17లో బాయ్స్‌లో సింధూ హై స్కూల్, గరల్స్‌లో ఎస్‌బిపురం విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-14లో బాలుర, బాలికల విభాగంలో సింధూ స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వాలీబాల్‌లో అండర్-14 బాయ్స్‌లో ఉప్పలపాడు జట్టు, గరల్స్ విభాగంలో జొన్నలగడ్డ పాఠశాల జట్టు, అండర్-17 విభాగంలో బాల బాలికల విభాగాలలో జొన్నలగడ్డ జట్లు విజయం సాధించాయి. యోగాలో అండర్-17లో బాల బాలికల విభాగాలలో ఎస్‌బిపురం జట్లు, అండర్-14 బాయ్స్ విభాగంలో ఎస్‌బిపురం, గరల్స్ విభాగంలో ములకలూరు జట్టు విజయం సాధించాయి. జావలిన్‌త్రోలో ఉప్పలపాడు జట్టు, లాంగ్‌జంప్‌లో ఎస్‌బిపురం, సింధూ స్కూల్ విద్యార్థులు విజేతలయ్యారు. హైజంప్‌లో జొన్నలగడ్డ, షాట్‌పుట్‌లో సెయింట్‌ఆన్స్ పాఠశాల, షాట్‌పుట్ అండర్-17లో ఆంధ్రా హైస్కూల్ విద్యార్థులు, హై జంప్‌లో కాకాని జట్టు విజయం సాధించాయి.


# ప్రజాపాలనలో కొండంత మేలు

కారంపూడి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: ప్రజాపాలనలో ప్రజలకు మరింత సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మండల ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పేటసన్నెగండ్ల, చింతపల్లి గ్రామాల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్టు రద్దు చేసి ప్రజలకు ఆస్తులకు రక్షణ కల్పించారని అన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. పేటసన్నెగండ్ల చింతపల్లి గ్రామాల్లో తెదేపా నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, చప్పిడి రాము, చావా వీరాంజనేయులు, దొడ్డ వెంకటనారాయణ, గాడిపర్తి పూర్ణయ్య, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, ఏపీఓ కోటిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ వెంకటేష్, స్వచ్ఛభారత్ మండల కన్వీనరు సుబ్బారావు, కార్యదర్శులు కసిన్యానాయక్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# భవిత పాఠశాల పనితీరు భేష్

కారంపూడి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని భవిత పాఠశాల పనితీరు బాగుందని జిల్లా ఐఈడీ వింగ్ సహాయ సమన్వయకర్త ఆర్.సెల్వరాజ్ అన్నారు. శుక్రవారం కారంపూడిలోని భవిత పాఠశాలలో రికార్డులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సహాయ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థి సిద్ధిక్ పుట్టినరోజు వేడుకలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, బీజేపీ నాయకులు శెట్టి హనుమంతరావు, బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం అనంతశివ పాల్గొన్నారు. విద్యార్థులకు ఫిజియోథెరపీ క్యాంపులను నిర్వహించాలని తగు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు శ్రీనివాసరావు, భవిత పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.మాధవి, జి.మల్లికార్జునరావు, శ్రీనివాస్, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

పిడుగురాళ్ల, సెప్టెంబరు 20 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 100 రోజులు పూర్తయిన సందర్భంగా శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కూటమి



నేతలు శుక్రవారం పట్టణంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలో గల 21, 22 వార్డుల్లో ఇంటింటికి తిరిగి వంద రోజుల ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

20-9pg10fB.qxd:20-9pg10fB.qxd 01/01/01 10:58 AM Page 1



# తొలి టెస్ట్‌లో 149కే కుప్పకూలిన బంగ్లా

## బౌలర్ల విజృంభణతో 227 ఆధిక్యంతో భారత్



**న్యూఢిల్లీ:** టీమిండియాతో జరుగుతున్న తొలి టెస్టులో బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే ఆలౌట్ అయింది. చెన్నై వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్ రెండో రోజు శుక్రవారం టీమిండియా బౌలర్లు ముఖ్యంగా పేసర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను పేకమేడలా కుప్ప కూల్చారు. బుమ్రా 4 వికెట్లు, ఆకాశ్‌దీప్ 2 వికెట్లు, జడేజా 2 వికెట్లు తీశారు బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో నజ్ముల్ హుస్సేన్ షాంటో 30 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు చేయగా, షకీబ్ అల్ హసన్ 64 బంతుల్లో 32 పరుగులు,5 ఫోర్లు, లిట్టన్ దాస్ 42 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు, తస్కిన్ అహ్మద్ 21 బంతుల్లో 11 పరుగులు, 1 ఫోర్లు, నహిద్ రాణా 11 బంతుల్లో 11 పరుగులు, 2 ఫోర్లు, హస్సాన్ మిరాజ్ 52 బంతుల్లో 27 పరుగులు, 2ఫోర్లు, 1సిక్స్‌తో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శుక్రవారం నాడు బంగ్లాతో తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసింది. టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 10 పరుగులు, రోహిత్ శర్మ 5 పరుగులు, విరాట్ కోహ్లీ 17 పరుగులతో ఔట్ కాగా, శుభమన్ గిల్ 33 పరుగులు, రిషబ్ పంత్ 12 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ 17 పరుగుల రూపంలో టీమిండియా 3 వికెట్ కోల్పోయింది. మెహదీ హసన్ మిరాజ్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. పంత్ క్రీజులోకి వచ్చాడు. గిల్ 31 పరుగులతో ఆడుతుండగా, 6.4వ ఓవర్‌లో 28 పరుగలకే భారత్ ఇద్దరు ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. రోహిత్ 5 పరుగులతో, యశస్వి జైస్వాల్ 10 పరుగులు చేసి ఔటయ్యారు. రోహిత్‌ను తస్కిన్, జైస్వాల్‌ను నహీద్ రాణా పెవిలియన్‌కు పంపారు. బంగ్లా బౌలర్లలో తస్కిన్, నహిద్ ఉరాణా, మెహిది హసన్ మీరజ్ తలో వికెట్ పడగొట్టారు. కాగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌట్ అయింది. అశ్విన్ సూపర్ సెంచరీతో 113 పరుగులు చేసి భారత్‌కు గౌరవ ప్రదమైన స్కోరు అందించాడు. అతనికి జడేజా 86 పరుగులు చేసి సహకరించాడు. వీరిద్దరూ 7వ వికెట్‌కు 199 పరుగులు జోడించి భారత్ ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. కఠినమైన ఎర్రమట్టి పిచ్‌పై వీరిద్దరి బ్యాటింగ్ ఆసక్తికరమైంది. భారత్ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 56 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించాడు. పంత్ 38పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. రోమిత్ 6 పరుగులు, గిల్ ఒక్క పరుగు కూడా చేయకుండా, కోహ్లీ 6 పరుగులు, రాహులు 16 పరుగులు చేసి విఫలమయ్యారు. ఇక బంగ్లా తొలి ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం టీమిండియా 277 పరుగుల ఆధిక్యంలో ఉంది.



# సన్ రైజర్స్ నుండి వీరు ఔట్

## జట్టును పటిష్ఠ పరిచేందుకు కీలక మార్పులు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ రన్నరప్‌గా నిలిచింది. ప్యాట్ కమిన్స్ కెప్టేన్సీలో సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ఈ ఏడాది దూకుడైన ఆటతీరు కనపరిచింది. అయితే ఫైనల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఘోరంగా ఓడిపోయి ట్రోఫీని చేజార్చుకున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జరగనున్న ఐపిఎల్-2025లో టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఈ ఫ్రాంచైజీ నిర్వహకులు కావ్య మారన్ జట్టును పటిష్ఠ పరిచే పనిలో పడింది. ఇందుకు జట్టులో కీలక మార్పులు, చేర్పులు చేస్తోంది. ఇందులో భాగంగా ఐపిఎల్-2025కు సంబంధించి డిసెంబరులో జరిగే మెగా వేలానికి జట్టులోని పలువురికి ఉద్వాసన పలకాలని నిర్ణయించింది. వీరిలో జట్టు కెప్టెన్ మార్క్‌రమ్, వికెట్ కీపర్ గ్లెస్ ఫిలిప్స్, ఆల్ రౌండర్ నితీశ్ కుమార్‌రెడ్డిని విడుదల చేయాలని ఫ్రాంచైజీ భావిస్తోంది. గత ఏడాది సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టేన్‌గా వ్యవరించిన ఐడెన్ మార్క్‌రమ్ ఐపీఎల్-2024లో పూర్తిగా విఫలమయ్యాడు. మిడిలార్డర్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఇక సన్ రైజర్స్ ఈ రైట్ హ్యాండ్ ప్లేయర్‌ను విడిపెడితే మిగిలిన ఫ్రాంచైజీలు మార్క్‌రమ్ కోసం పోటీపడే అవకాశాల ఉన్నాయి. అలాగే ఈ సీజనులో సన్ రైజర్స్ తరపున గ్లెన్ ఫిలిప్స్ ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడలేదు. క్లాసెన్ రూపంలో వికెట్ కీపర్ జట్టులో ఉండటంతో ఫిలిప్స్ బెంచ్‌కే పరిమితం అయ్యాడు. ఈసారి ఈ ప్లేయర్‌ను వదిలించుకోవాలని సన్ రైజర్స్ నిర్ణయించింది. దీంతో ఫిలిప్స్ వేలంలోకి వస్తే ఈ ఆల్ రౌండర్ కోసం పలు ఫ్రాంచైజీలు ఆసక్తి కనపరచే వీలుంది. ఇక గత ఐపీఎల్‌లో ఆల్ రౌండర్‌గా సత్తా చాటిన నితీష్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో వైఫల్యం చెందాడు. ఇదేసమయంలో బంతితో పాటు, ఫీల్డింగ్‌లోనూ మెరుపులు మెరిపించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఇతనిని కూడా సన్ రైజర్స్ వదులుకోనుంది. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్‌కు సంబంధించి అభిషేక్‌శర్మ, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, హెన్రిక్ క్లాసెన్‌లను కొనసాగించే వీలుంది.



# చైనా వరల్డ్ టూర్‌లో క్వార్టర్ ఫైనల్లో మాళవిక

**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ యువ షట్లర్ మాళవిక బన్సోద్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. ప్రిక్వార్టర్స్‌లో తనకన్నా ఎక్కువ ర్యాంక్‌లో ఉన్న ప్లేయర్‌ను ఓడించి సత్తా చాటింది. చైనాలోని చాంగ్జౌ వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 43వ ర్యాంకర్ మాళవిక 21-17, 19-21, 21-16తో రెండు సార్లు కామన్వెల్త్ క్రీడలఛాంపియన్ స్కాట్లాండ్‌కు చెందిన క్రిస్టీ గిల్మోర్‌ను కంగు తినిపించింది. ప్రపంచ 25వ ర్యాంకర్‌తో జరిగిన ఈ పోరులో ప్రతీ గేమ్‌లోనూ ఒక్కో పాయింట్ గెలిచేందుకు 22 ఏళ్ల మాళవిక చెమటోడాల్సి వచ్చింది. రెండో గేమ్‌లో ఆఖరి వరకూ పోరాడినా గేమ్‌ను 2 పాయింట్ల తేడాతో కోల్పోయిన భారత్ షట్లర్ నిర్ణాయాక మూడో గేమ్‌లో పుంజుకుని ఆడింది. ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని పెంచుకుంటూ 21-16తో గేమ్‌ను, మ్యాచ్‌ను గెలిచింది. క్వార్టర్ ఫైనలోలన భారత్ ప్లేయర్‌కు మరింత క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురవుతోంది.

# క్రికెట్ చరిత్రలో అఫ్ఘాన్ సరికొత్త రికార్డు

## 46 దేశాలపై జయకేతనం



**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలోనే ఆఫ్ఘనిస్థాన్ సరికొత్త రికార్డు సృషించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఘన విజయం సాధించింది. షార్జా వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 33.3 ఓవర్లలో 106 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన అఫ్ఘాన్ జట్టు 26 ఓవర్లలో 107 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో అఫ్ఘాన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర క్రియేట్ చేశాడు. అంతేకాకుండా 46 దేశాలపై విజయం సాధించడం అన్నింటికంటే ప్రత్యేకత. దీంతో క్రికెట్ చరిత్రలో అత్యధిక దేశాలపై గెలిచిన వ్యక్తిగా మహ్మద్ నబీ ప్రత్యేక రికార్డు కొట్టాడు. 2009 నుండి ఆఫ్ఘనిస్థాన్ తరపున ఆడుతున్న నబీ ఇప్పటి వరకూ 46 దేశాలపై విజయం సాధించాడు. మహ్మద్ నబీ స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అమెరికా, చైనా, ఇటలీ, అర్జెంటీనా, పావువా న్యూ గినియా, ఒమన్, సింగపూర్, ఉగాండా, ఐర్లాండ్, నమీబియా, నెదర్లాండ్స్, స్కాట్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెనడా తదితర జట్లతో ఆడిన మ్యాచ్‌ల్లో నబీ విజయం సాధించాడు.

# మహిళల టి20 వరల్డ్ కప్‌కు శ్రీలంక జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024 కోసం శ్రీలంక తన జట్టును ఖరారు చేసింది. ఈ జట్టులో 15 మంది సభ్యులను శుక్రవారం శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టుకు చమారీ ఆటపట్టును కెప్టెన్‌గా ఎంపిక చేసింది. 38 ఏళ్ల వెటరన్‌స్పిన్నర్ ఇనోకా రణవీర వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంది. యువ ఓపెనర్ విష్మి గుణరత్నే, మిడిలార్డర్ బ్యాటర్లు కవిషా దిల్హారి, హర్షిత సమరవిక్రమ జట్టులో చోటు నిలబెట్టుకున్నారు. శ్రీలంక జట్టులో చమారీ ఆటపట్టు (కెప్టెన్), హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, కవిషా దిల్హారి, నీలాక్షి డి సిల్వా, హాసిని పెరీరా, అనుష్క సంజీవని, సచినీ నిసంసాలా, ఉదేశిక ప్రబోధనీ, ఇనోషి ఫెర్నాండో, అచిని కులసూర్య, ఇనోకా రణవీర, శశని గింహని, అమా కాంచన సుగందిక కుమారి (ట్రావెలింగ్ రిజర్వ్: కౌశిని నుత్యాంగన) ఉన్నారు. కాగా టి20 వరల్డ్‌కప్-2024 కోసం ఇప్పటి వరకూ భారత్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక 9 దేశాలు తమ తమ జట్లను ప్రకటించాయి. స్కాంట్లాండ్ ఒక్కటి జట్టును ప్రకటించాల్సి ఉంది. ఇక ఈ ప్రపంచ కప్ గ్రూప్-ఏ లో భారత్, శ్రీలంక, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పోటీ పడనున్నాయి. గ్రూప్-బి లో స్కాట్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ ఉన్నాయి. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లు అక్టోబరు 3 నుండి ప్రారంభమవుతాయి. తొలి మ్యాచ్ బాంగ్లాదేశ్, స్కాట్లాండ్ తలపడనున్నాయి. భారత్ తమ తొలి మ్యాచ్‌ను అక్టోబరు 4న న్యూజిలాండ్‌తో ఆడనుంది. భారత్, పాకిస్థాన్ హై ఓల్టేజ్ మ్యాచ్ అక్టోబరు 6న జరుగనుంది. షార్జా, దుబాయ్ వేదికలుగా టీ20 వరల్డ్ కప్ జరుగనున్నాయి.

**వాణిజ్యం**

# ఫెడ్ జోష్‌తో స్టాక్ సూచీల ర్యాలీ

## ఒక్క రోజులో రూ.లక్షల కోట్లు జంప్

**ముంబై, సెప్టెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఫెడ్ వడ్డీరేట్ల కోత, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో దూసుకెళ్లాయి. సరికొత్త జీవన కాల గరిష్టాలను అందుకున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 84వేల మార్కు దాటడమే కాకుండా 84,500 ఎగువన ముగిసింది. ఇంట్రాడేలో నిఫ్టీ కూడా 24,800 దాటి చివరికి కాస్త దిగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజులోనే రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.472 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,603.04 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. తొలిసారి 84వేల మార్కును దాటిన సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 84,694 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 1359 పాయింట్ల లాభంతో 84,544.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 375 పాయింట్ల లాభంతో 25,790.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.54గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 74 డాలర్లు, బంగారం ఔన్సు 2633 డాలర్ల వద్ద కొనసాగాయి.



## 5 రోజులుగా అనిల్ అంబానీ స్టాక్ అప్పర్ సర్క్యూట్..

**ముంబై, సెప్టెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ కొనసాగుతోంది. దివాలాతో కాలగర్భంలో కలిసిపోయిన అనిల్ అంబానీ షేరు ప్రస్తుతం ఆయన కమ్ బ్యాక్ స్టోరీతో మళ్లీ మీడియా ఫోకస్ సంపాదించుకుంటోంది. ఈ క్రమంలో అనిల్‌అంబానీ ముందుగా తన పాత రుణాల చెల్లింపులను చేపడుతూ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ చర్యలు లిస్టెడ్ అనిల్ అంబానీ కంపెనీ షేర్లకు స్వర్ణ యుగాన్ని తిరిగి తీసుకొస్తున్నాయని చెప్పుకోవచ్చు. దీంతో నమ్మకంగా పెట్టుబడులను దీర్ఘకాలం నుంచి కొన సాగిస్తున్న చాలా మందికి ప్రస్తుతం కనకవర్షం కురుస్తోంది. దీనికి తోడు అనిల్ అంబానీ భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలు బయటకు పొక్కడం కూడా ఆయన ప్రయాణంపై పెట్టుబడిదారుల్లో కొత్త ఆశలను చిగురింపచేస్తోంది. శుక్రవారం రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 9శాతం పెరుగుదలతో దూసుకుపోతున్నాయి. దీంతో స్టాక్ సరికొత్త యేడాది గరిష్ట ధర రూ.312.98ని చేరుకున్నాయి. ఈ వారం ప్రారంభం నుంచి కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే, రాకెట్ వేగంతో నిరంతరాయంగా అప్పర్ సర్క్యూట్ కొడుతున్న షేర్లు 46శాతం పెరుగుదలను చూశాయి. ఇప్పటికే వారం ప్రారంభంలో రిలయన్స్ పవర్ కంపెనీ పూర్తిగా రుణ విముక్తులైందనే వార్త పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించగా, దీనికి తోడు ప్రస్తుతం ఇన్‌ఫ్రా కంపెనీ నుంచి మరో శుభ వార్త కూడా అందించింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన విస్త రణ ప్రణాళికలకు నిధులు సమ కూర్చేందుకు రూ.6,014 కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. తొలిదశలో ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా రూ.3,014 కోట్లు, రెండవ దశలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ డీల్ ద్వారా మరో రూ.3వేల కోట్లు సమీకరించనున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బ్లాక్‌స్టోన్ మాజీ చీఫ్ మాథ్యూ సిరియాక్, ఈక్విటీ ఇన్వెస్టర్ నిమిష్ షా మైనారిటీ వాటా కోసం రిలయన్స్ ఇన్‌ఫ్రా ప్రిఫరెన్షియల్ ఇష్యూలో రూ.1,814 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు.కంపెనీ ఈసొమ్మును వర్కింగ్ కేపిటల్, విస్తరణ ప్రణాళికల కోసం వినియోగించాలని చూస్తోంది.



## చమురు దిగుమతులపై బ్రెజిల్‌తో భారత్ చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** భారత్ తన అవసరాల కోసం చమురు దిగుమతులను పెంచడానికి ఎక్కువ దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో బ్రెజిల్‌తో భారత్ చర్చలు జరుపుతోంది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి శుక్రవారం తెలిపారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి జరుగుతున్న చర్చల్లో ప్రముఖంగా చమురు అంశం గురించి మాట్లాడుకున్నారు. ఈ మేరకు పూరీబ్రెసిలియాలోని పెట్రోబ్రాస్ ప్రెసిడెంట్, మగ్దా చాంబ్రియార్డ్‌తో హర్దీప్ సింగ్ పూరి సమావేశమయ్యారు. రెండుదేశాల మధ్య ముడి చమురు కొనుగోళ్లను మరింత మెరుగుపరచడానికి, ఆఫ్‌షోర్ డీప్ ఎక్స్‌ప్లోరేషన్, ప్రొడక్షన్ ప్రాజెక్ట్‌లలో సహకరించే అవకాశాల గురించి చర్చించారు. అలాగే బ్రెజిల్‌లో భారత పెట్టుబడుల గురించి కూడా మాట్లాడుకున్నారు. బ్రెజిల్ ప్రపంచంలోని అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులలో ఒకటి. ఇది ఇథనాల్, కూరగాయల నూనె-బయోడీజిల్ వంటి జీవ ఇంధనాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. ద్వైపాక్షిక చర్యల్లో భాగంగా విమానయాన ఇంధనాల అభివృద్ధిలో కూడా ఈ రెండు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో పెట్రోబ్రాస్ ప్రెసిడెంట్‌ను ఫిబ్రవరి 11 నుంచి 14, 2025 వరకు ఢిల్లీలో నిర్వహించనున్న ఇండియా ఎనర్జీ వీక్‌లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు.




LiFE Lifestyle For Environment

మీ కల్పనాత్మకతను ఆవిష్కరించండి
రేపటి హరిత ఉషోదయాన్ని చిత్రీకరించండి



అందరికీ న్యాయ, సుస్థిర, సమ్మిళిత, సౌభాగ్య ఇంధన శక్తిని అందించటమే మన లక్ష్యం

పోటీలో పాల్గొని మీ కుంచెతో ప్రపంచ ఇంధన శక్తిని దర్శింపచేయండి

2024 ఇంధన పొదుపు పరిరక్షణపై జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీ

25వ అక్టోబరు 2024కు ముందే నమోదు చేసుకోండి

విషయం - పర్యావరణ పరిరక్షణకు ఇంధన పొదుపు సంరక్షణ

గ్రూప్ A (5వ, 6వ, 7వ తరగతులు)

రాష్ట్ర/UT మరియు జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీ

గ్రూప్ B (8వ, 9వ, & 10వ తరగతులు)

| బహుమతి (ఒక్కొక్క కేటగిరీలో) | రాష్ట్ర /UT స్థాయి బహుమతులు | | | |
|---|---|---|---|---|
| | గ్రూప్ A | గ్రూప్ B | గ్రూప్ A | గ్రూప్ B |
| ప్రథమ బహుమతి/స్వర్ణ పతకం (01 నం.) | రూ 50,000/- | రూ 50,000/- | రూ1,00,000/- | రూ1,00,000/- |
| ద్వితీయ బహుమతి/రజిత పతకం (01నం.) | రూ 30,000/- | రూ 30,000/- | రూ 50,000/- | రూ 50,000/- |
| తృతీయ బహుమతి/కాంస్య పతకం (01నం.) | రూ 20,000/- | రూ 20,000/- | రూ 30,000/- | రూ 30,000/- |
| ప్రశంసాయుత బహుమతులు (10నం.లు) | రూ 7,500/- | రూ 7,500/- | రూ 15,000/- | రూ 15,000/- |

*జాతీయ స్థాయి విజేతలకు లాప్‌టాప్‌లు/టాబ్లెట్స్ కూడా బహుమతులుగా ఇవ్వబడతాయి మరియు భారత దేశంలో అధ్యయన పర్యటనకు కూడా వారికి అవకాశం - ఇవ్వబడుతుంది.

ఎంట్రీల దాఖలుకు స్కూల్ ప్రిన్సిపాల్స్ రిజిస్టర్ చేసుకోవచ్చు

www.paintings.beeindia.gov.in

బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిసియన్సీ (BEE)
భారత ప్రభుత్వ ఇంధన మంత్రిత్వ శాఖ అధీనంలోని చట్టబద్ధమైన సంస్థ
beeindiadigital / bureauofenergyefficiency

మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి QR కోడ్ స్కాన్ చేయండి

cbc 34106/15/0016/2425


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14